UNIVERSAL LIBRARY
OU_204247
UNIVERSAL LIBRARY

OUP—552—7-7-66—10,000

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T83/SP71A Accession No. T.1703

Author సూర్యప్రకాశరావు

Title అరక్షణము

This book should be returned on or before the date last marked below.

# అరక్షణీయ

శ్రీశరచ్చంద్రుని బాంగలా
నవల కనువాదము

శ్రీ సహదేవ సూర్యప్రకాశరావు

సరస్వతీ గ్రంథమండలి
రాజమహేంద్రవరము

సర్వస్వామ్యములు
ప్రకాశకునివి

Saraswathi Power Press: Rajahmur
Printed & Published by
A. Lakshmanaswamy Naidu
1929

నా

అక్క చెల్లెళ్ళకు

తమ్ముళ్ళకు

అంకితము

# భూ మి క

దైనికజీవితమునకు ప్రతిబింబములైన సాంఘికనవలలు, రూపకములు, సారస్వతలోకములో నవరూపముగానున్నవి. రుగ్ణతాపీడితమై, శీర్ణమై దీనదరిద్రతావస్థలో నల్లాడుచుండిన సంఘజీవనము నుద్ధరింపవలయునన్న నిత్యజీవితమందడుగడుగునకు రేకెత్తుసంఘటనలను క్రోడీకరించి ప్రదర్శింపవలయును. మానవసమాజహృదయమును గ్రహించి, చిత్రించుట దుస్సాధ్యము. అది శ్రీశరచ్చంద్రునివంటి నిపుణతూలికాకారులకే సాధ్యము. శ్రీశరచ్చంద్రుఁడు చిత్రకారుఁడేకాదు, తీక్ష్ణదర్శి; అనుభవశాలి. ఈతఁడు భావనావిశిష్టసూత్రములతో స్వర్గమర్త్యలోకములను బంధించి ఏకీకృతమొనర్చును. అతఁడు చిత్రించిన ప్రతిపాత్రము నవజీవకళలతో వెలుఁగొందుచు నొకానొక సందేహమును, సందేశమును లోకమునకు ఘోషించును. సంఘములో నెక్కడ దోషములున్నవో, ఎక్కడ కళంకములున్నవో తనవిశాలదృష్టితో గ్రహించి నిష్కామభావముతో లోకలోచనసమక్షమున ప్రదర్శించును. ఆతని యుద్దేశము సంఘోద్ధరణము. ఆతఁడు మానవసంఘకళ్యాణకామి.

శ్రీశరచ్చంద్రుఁడు రచించిన కథలు, ఆఖ్యాయికలు విరివిగా: హిందూదేశమున వ్యాప్తమందున్నవి. కొన్నిగ్రంథములాంగ్లములోనికిఁ గూడ ననువదింపఁబడినవి. నేనాంధ్రీకరించుచున్న "శ్రీకాంత" యనుగ్రంథమును, ఫ్రెంచిగ్రంథ

కారుఁడు, ప్రతిభాశాలియయిన "రోమేన్ రోలెండు" విశేషముగ ప్రశంసించెను.

అరక్షణీయ—హిందూసమాజసంస్కార మహాశయమును మనస్సునం దిడుకొని కర్త ఈ గ్రంథమును కల్పించినాఁడు. స్వచ్ఛ, స్నిగ్ధసౌందర్యహృదయము కావలయునుగాని తీరుతీయములతో నిమిత్తములేదని నిరూపించినాఁడు. అట్టి హృదయముచెంత, సౌందర్యము, కాంచనము, కులము, మతము, ఉచ్చత్వము, నీచత్వము తృణప్రాయములని ప్రస్ఫుటీకరించినాఁడు.

నిత్యజీవితములో మనము నిర్లక్ష్యముగాఁ జూచు సాధారణసంఘటనములలోనే సత్యము సౌందర్యము కానలువారును. వాటిని మనము గుర్తించి సింహావలోకన మొనరించుకొన్న మనదోషములను మనజీవితచ్యుతుల కొంతల సహాయ సాను భూతిలేకుండగనే చక్కఁగ్గా దిద్దుకొనఁగలము. అదియే యదార్థసంస్కరణము. ఉద్రేకమువలన ప్రోత్సాహములవలన గలిగిన సంస్కారము క్షణికము.

నెమ్మదినెమ్మదిగా మన నికృష్టదోషములను మననేత్రముల యెదుట సాక్షాత్కరింపఁజేయు గ్రంథములే ఈనాఁడు కావలయును. అవి భాషాంతరీకరణములయినను, స్వకపోలకల్పితములయినను సరియే!

రాజమహేంద్రవరము
౧౨—౧౧—౨౯

స. సూర్యప్రకాశరావు

"అగ్గా! అమ్మ ప్రసాదము పంపినది తీసికొనుడు."

"... ... వారు. [illegible]తులు బాబు! వచ్చినావు నాయనా వచ్చినావు" అనుచు దుర్గామణి వంటఇంటిలోనుండి వచ్చినది. [illegible]తులు ఆమెకు ప్రణామమాచరించి పాదధూళిని గైకొని కన్నులకు నద్దుకొనినాడు.

"సుఖప్రదముగా చాలాకాలము జీవించు" జ్ఞానదా! మీ బావవచ్చినాడు, కూర్చుండుటకు చిఱుచాప వేసి ఈప్రసాదమును లోనికితీసికొనిపొమ్ము. నిన్న రాత్రి తొమ్మిదిన్నర, పదిగంటలకు రహదారిమీద గుఱ్ఱపుబగ్గీశబ్దము వినిపించినది. అప్పుడు ఎవరో వచ్చినారని భావించినాను, కాని మీరు వచ్చినట్లు తెలిసినయెడల తక్షణమే వచ్చి వదినెగారి పాదధూళి తీసికొనకుండనుందునా? ఆమెవంటి మంచి మనస్సుగల స్త్రీ ఈలోకములో లేదు. నాయనా! అమ్మ కులాసాగా ఉన్నదికదా. ఇప్పుడు పూరీనుండియేనా నచ్చుట? ఏమిచేయుచున్నావు? అమ్మాయి మీ బావ నిలిచియే ఉన్నాడు."

తల్లి మాటల ప్రకారము పదిరెండు పదమూ...
ములగల బాలిక—చామనచాయ శరీరవ...
గృహాంతర్భాగమునుండి ఒక చిన్ని-
కొంచెము దూరములోవేసినది. ...

డయినాడు. జ్ఞానేద్ర అతనికి వందన మాచరించి వానితోఁ బలుకాడకుండ, వాని వదనమును చూడకుండ వానిచేతిలో నున్న ప్రసాదమును తీసికొని నెమ్మదినెమ్మదిగా గృహము లోనికి వెడలిపోయినది. ఆమె వెడలుచు, వెడలుచు సహోదరు వైపునకుఁ దిరిగిచూచి క్రీగంటు సన్నిపనీ. అతులుకూడ ఆమెను క్రేగంట పరికింపకుండ నుండలేను. ఆతనివదనముస సౌభాగ్య శ్రీభాగ్యోదయ మయినది. వారిరువురి వీక్షణములు నన్యోన్య పరస్పరాలింగన మొనర్చుకొని, చుంబించుకొని ముహూర్త మాత్రములో అదృశ్యమైపోయినవి.

జ్ఞానదత్తుకై చిన ఆసనముమీఁద కూర్చుచుండి అతులు తన తీర్థయాత్రాచరిత్ర చెప్పినాడు. ఆతనితండ్రి నలుగురిలో పేరు గన్నవాఁడు. చరాస్తియేగాక స్థిరాస్తినికూడ సముపార్జించి ఉద్యోగమువలన "పెన్షన్" పుచ్చుకొనుచు స్వగృహములో తనవృద్ధాప్యదశను సౌఖ్యప్రదముగా గడపి నాలుగు సంవత్సర ములక్రిందట తన ఇహలోకయాత్రను చాలించినాడు. అతులు "బి. యే" పరీక్షకు కూర్చుని, ఆరు నెలలకుఁ బూర్వము తల్లితోఁగలసి తీర్థయాత్రార్థమైయేగి, పూరి, రామేశ్వరము, ...య ఇత్యాది పుణ్యక్షేత్రములను సేవించి నిన్ననే తిరిగి ...డు.

తీర్థయాత్రావిషయముల నామూలాగ్రముగ ...తో ఒక దీర్ఘనిశ్వాసము విడిచిపుచ్చి "నేను ... ఇంతదానవయినానుకాని నాయనా!

ఒక్కపరియైనను కాశీవిశ్వేశ్వరుని చరణ సందర్శనమేని చేయలేక పోయినాను. ఎంత పాపిష్ఠిదానవో ఆలోచించు కొనుము. ఈజన్మము నాకు పరమాసహ్యముగా నున్నది.''

"ఏమిటి అత్తా! నవ్వువచ్చునట్లు మాట్లాడుచున్నావు, కాశీక్షేత్రమునకు వెళ్లలేదు ఏ పుణ్యక్షేత్రమునకు వెళ్లలేదని. ఒకపని సంసారసంబంధములను త్రెంపుకొని పోయివచ్చినసరి. నేనేమైనా బలవంతము వేసిగదా అమ్మను వెంటబెట్టుకొని వెడలినాను'' అన్నాడు అసులు.

"నీవు బాగుగా నెఱుంగుదువు. నేను ఎవ్వరిని బలవంతము చేయుదును. మాసమునకు ముప్పది రూపికలు సంపాదన. దానితో, డాక్టరుబాబునకు, వచ్చిన చుట్టపక్కములకు దానికి దీనికి సంబంధము లాడవలెను. చూడు. అమ్మాయికి పదమూడవ సంవత్సరము ప్రవేశించినది. అమ్మాయివైపు చూచినట్లయిన నాకడుపు తఱుగుకొనిపోవును. దుఃఖము కారు క్రమ్ముకొనును. తలంచుకున్నంతమాత్రమున నాప్రతినాళము లోని రక్తము కనలిపోవును. ఆజన్మశత్రువురీతి కానిపించు చున్నది. లాలనపాలనలేక కృశియించిపోయినది. ఇంతకు ముందు ఎంత అందచందముగా నుండెడిదో నీవెఱుంగవా'' అని దుర్గామణి నిశ్వసించినది. ఆమె తనసాద వెడలబోసి కొనుచుండగనే ఆమె కన్నులు చెమ్మగిలిపోయినవి.

ఆమె విచారమును విని ఆశ్చర్యపడుటకు మారు ఇంచుక నవ్వుచు "అత్తా! నీమాటలు చాలాబాగున్నవి. నీవొక్క

దానివె కూతురులను కన్నదానవా? ఈలోకములో నెవరు లేరా? వారందఱు నిటులనే చింతించుచున్నారా."

"నీవు సరిగా ఆలోచించుటలేదు, అత్తులు! మా విషమ పరిస్థితులను. నాకు శ్రీరంగనీతు లన్నియును తెలియును. నాయనా! కూతురునుకు ఈసంవత్సరము వివాహము చేయక పోయినచో ఈ కఠినసంఘము మమ్ములను నిరసించి ఆంక్ష వేయును. చూడు, వివాహ మెట్లు చేయవలయునా యని ఒక విషమసమస్య. దీని నెట్లులసాధించుట? 'ధనమ్ మూలమ్ ఇదంజగత్తు' అది మన కెక్కడనుండివచ్చును? ఏకమాత్రాధారమైన ఈగృహమును విడిచిపెట్టిన మాకింకేమిదిక్కు? ఈలోకములో నిలువనీడయేని లేకపోవును."

అఱగంట పూర్వము జ్ఞానద వివాహ విషయముగూర్చి భార్యాభర్తల కిరువురకు వివాదముజరిగినది. దుర్గామణిభర్త తినుచుతినుచున్న విస్తరను విడచి "ఆఫీసుకు" వెడలిపోయినాడు. అందులకు దుర్గామణి హృదయము మఱింత కలఁగిపోయినది. ఆమె కనుగొలఁకులనుండి నులివెచ్చని కన్నీరు చెక్కిళులనుండి జారిపడి మలినమైపోయినది. చీరచెఱంగుతో అశ్రుసిక్తనేత్రముల నొత్తుకొని "పూర్వజన్మములో స్త్రీహత్య, బ్రహ్మహత్య చేసినానుకాఁబోలు. ఆదోషమే ఈజన్మములో స్త్రీరూపముదాల్చి నాగర్భములోపుట్టి, నన్ను కట్టికుదుపుచున్నది."

"ఏమిటి అత్తా! నేనిక్కడనుండి వెడలి పోయెదను. లేనిచో

ఇట్టులే విసుగులేక వాపోయెదవు."

దుర్గామణి మఱల కన్నుల నొత్తుకొని "వలదు నాయనా! కొంచెమునే పిట కూరుచుండుము. రాక రాక వచ్చినావు. నా పాపలు నీతోఁగాక ఇంకెవరితో వెడలఁబోయెదను. ఇట్లు వెళ్లబుచ్చికొన్నట్లయిన కొంత హృదయభారము తగ్గి యుపశాంతి కలుగును. ఓయి! దయామయా! ఆడబిడ్డను ప్రసాదించినవాఁడవు సౌందర్యవతినిగా నేల చేయకపోయితివి. అనాకారులను ఎవరు చేబట్టి యెవరు సంశ్రయ మిచ్చెదరు. ఇప్పుడు లోకము సౌందర్యమహిమచే విమోహితమై పోవుచున్నది కాని, గుణాగుణముల గ్రహించుటలేదు. అందఱు సుందరబాలికలనే కాంక్షించుచున్నారు. ఈ దుర్మార్గసంఘము—కులము—శీలము—స్వభావము—చరిత్ర కావలయును, కావలయునని ఘోషించును కాని సు[illegible] అనాకారిపిల్లలకు నాశ్రయ మొసంగకపోవుటయేగాక అట్టి పిల్లలనుగన్న తల్లిదండ్రులను సకల కష్టముల పాలుసేయ జూచును" అని పలికినది.

"నల్లపిల్లలను ఎవ్వరు నాదరింపరా? ఎవ్వరును వివాహము చేసికొనరా? అత్తా! వట్టిభ్రమ. భ్రమరము నల్లనిది కాదా? కోకిలమో, అదియు నల్లనిదే. ఇవి పూర్వదృష్టాంతకములు" అని అతులు జబా బొసంగినాడు.

"ఈ సాంత్వన వచనములకు నా హృదయాందోళనము తగ్గునా, నాయనా! గిరీశచక్రవర్తి కుమారిత వివాహము

నేను కన్నులార పరికించితినిగద! అది తలంచుకొన్నంత మాత్రమున నిలువు నిలువెల్ల వడవడ వడంకిపోవును. కడుపు చేయివెట్టి కలంచినట్లగును. మాగతియు నంతియే. తగినంత ధనములేదు. అమ్మాయి అందగత్తియకాదు. ఆపెండ్లి కొఱకు అఱువదవపడి దాటినవాడు. ఆనాడు గిరీశునిభార్య కన్నీరు మున్నీరుగా యేడ్చినయేడ్పు ఇంతంతకాదు. అది యిప్పటివఱకు నా చెవులలో ధ్వనియించి పోవుచున్నది, యతులు!" అని పలికినది దుర్గామణి, సంభ్రమాశ్చర్యము లతో. "అఱువదవపడి దాటినవాడే! నిజము!" అని యతులు అడిగినాడు.

"ఏమిటి నాయనా! హరిచక్రవర్తి మనుమరాలి మగని గ్రామమేకదా నితాయిచటర్జీనివాసస్థలము. పాపము! సరిగ తొమ్మిది వత్సరములయినను నిండకుండగనే—ఎంత విషాదము. ఈవిషయములో ఏమనియెదవు?" అని చెప్పినది.

ఆ దైన్యవచనముల నాలించి యతులు నీరవుఁడై దీనదృక్కులను దుర్గామణివైపు సారించినాడు.

తిరిగి దుర్గామణి "ఆబాలిక తన పతిత జీవితము నసహ్యించుకొని విషము త్రాగియో, ఉరిపోసికొనియో, కులమువిడిచియో మనలను విడిచిపుచ్చిన ఆహ్యాదయవిదారక మయిన ఆలోకాపనింప మనకు కాదు నాయనా?" అని పలికినది.

అతులు స్తబ్ధుఁడయి యొక్క మాటయేని మాట్లాడలేక

పోయినాడు. ఆకస్మికముగా దుర్గామణి అతులు హస్తమును బట్టికొని “నాయనా! అతులు! ఈకాలములో మీకళాశాల విద్యార్థులందఱు సంఘోద్ధరణకు తమ సర్వశక్తుల వినియోగించుచున్నారని, వారికి దయాధర్మములు సుగుణాగుణ విచక్షణ గలవనియు విన్నాను. నీస్నేహితులలో ఎవరినైనా—దరిద్రుడయినసుసరియే తీసికొనివచ్చి మా అమ్మాయికి వివాహముచేసి యాశ్రయ మిచ్చినట్లయిన నీ మేలును, నీ పరమార్థప్రియమును నా మరణపర్యంతమును మఱువను” అనినది. అతులు తొందరగా తనచేతిని తీసికొని ఆమె పాద ధూళిని నెత్తినిడుకొని ఆర్ద్రకంఠస్వరముతో పలికినాడు. “అత్తా! బాగుగా నున్నది. ఎందు కంతవిచారము. నిజముగా మాట ఇచ్చుచున్నాను—” తరువాత నేమి చెప్పుటకు సాహసింపలేకపోయినాడు. లజ్జాభరమ్మువలన వానివదనము జేవురించిపోయినది. కంఠము రుద్ధమైనది. వాని ప్రకృతావస్థను దుర్గామణి గ్రహింపలేకపోయినది. ఇంకొకవ్యక్తి యెవరయిన నాప్రదేశమునునుండుట తటస్థించినయెడల నతులు వ్యాపాంతరములోని భావమును పరిపూర్ణముగా గ్రహించియుందురు.

అతులు తన మనోభావమును గప్పిపుచ్చుకొని లేచి నిలువంబడి సహజభావముతో నెమ్మది నెమ్మదిగా “సరియే, ప్రయత్నము చేసెదను. జ్ఞానదా! ఇంటికి వెడలిపోయెదను. తాంబూల మిచ్చెదవా?”

“అతులునకు తాంబూలము తీసికొనిరా, జ్ఞానీ! ఎంత

చెడ్డపిల్ల! అందమున కందములేదు, గుణములకు గుణములు లేవు. ఇంత వయస్సు వచ్చినను నేర్పవలెనేమి? ప్రసాదము తీసికొని లోనికి వెళ్లుటవెళ్లుట యింతవఱకు బయటకు రానైతివి. త్వరగా తాంబూలమును తీసికొనిరా." అని ఛీత్కారస్వరముతో దుర్గామణి పలికినది.

"సరి లెమ్మా. నేనువచ్చి తీసికొనెదను. జ్ఞానదా! ఎచ్చట నున్నవి?" అని యుచ్చస్వరముతో పలికి యతులు గదిలోనికిఁ బ్రవేశించి గంభీరముగా "అత్తా, జ్ఞాని మంచిదికాదు. గుణములకు గుణములు లేవు, అందమున కందములేదు, ఇరువది సంవత్సరముల ముక్కాలిముదుసలికిచ్చి వివాహము చేసెద ననుచున్నది" అనిచెప్పినాడు.

జ్ఞానద మాట్లాడినదికాదు. ఆమె పానుదానవద్ద తలవంచుకొని కూర్చునియే రెండు లేత తమలపాకులను పయికితీసి పట్టుకున్నది. అతులు వెనుకనుండి జ్ఞానదచేతినుండి తమలపాకులను తీసికొని

"ఈసారి చిలుకలు చుట్టిచ్చినయెడల క్షమించెదను. ఇరువది వత్సరములను ఇరువదివత్సరములక్రింద మార్చివేసెదను."

జ్ఞానద లజ్జాభరమ్మువలన తన శిరసు తమలపాకుల పళ్లెరము తగులువఱకు వంచుకొనెను. అతులు నెమ్మదిగా చెప్పినాడు.

"నా హృదయములోని యుద్దేశము వెల్లడించెదమనుకొన్నాను అత్తకు......సరిలే. వేళయయిపోయినది. ఇంటికి వెళ్లిపోయెదను." జ్ఞానద యిప్పుడుకూడ ప్రత్యుత్తరమొసఁగినది

కాదు. మునుపటివలె తన శిరస్సు క్రిందికివంచి కూరుచున్నది.
"నాతో మాట్లాడవుగదు. సరిలెమ్మని."
అని అతులు జ్ఞానద విరియబోసికొనియున్న శిరోజములను మెల్లగా పట్టుకొని లాగి
"నీకు హరిశ్చంద్ర చక్రవర్తివంటి మునసబు దొడెబరకు నీకు తగిన వరుడు. వెళ్లివచ్చెదను. జ్ఞాపకముంచుకొనుము."
అని నవ్వుకొనుచు గదినుండి బయటికివచ్చి చప్పట్లుచఱచి "అత్తా! ఒకవిషయము చెప్పుట మఱచిపోయినాను. మా అమ్మ బొంబాయినుండి జ్ఞానదకొఱకు గాజులజత తీసికొని వచ్చినది ఇచ్చటికివచ్చి చూడు" అనినాడు.
"ఎక్కడ నాయనా"
అనుచు దుర్గామణి వంటశాలనుండి తిరిగి చావడిలోనికి వచ్చినది. అతులు తన జేబులోనుండి గాజులజతను తీసి చేతిలో పట్టుకొన్నాడు.
గాజుల రంగుజూచి దుర్గామణి పులకితచిత్తయై యెక్కువగా కొనియాడసాగినది. ఆగాజు లెక్కువ విలువగలవి. ఇట్టి రీతిగాజు లింకను ఇచ్చోటునకు దిగుమతికాలేదు. వాటి యందచందము, పనితనముయొక్క చాకచక్యము చెప్పుటకు వీలులేదు. అతులు తనతల్లి బొంబాయిలో కొన్నదని బొంకినాడు కాని నిజముగా తానే జ్ఞానదనిమిత్తమై ఈవిలువగాజులను కొనినాడు.
దుర్గామణి బిగ్గరగా జ్ఞానదను బయటకు రమ్మని పిలచినది.

నిశ్శబ్దముగా నవనతముఖియై జ్ఞానక అతులుచెంతకు బోయి యాతఁడొసఁగుచున్న ప్రథమబహుమానమును కంపితకరములతో నంజలి ఘటియించి స్వీకరించినది. అటుతరువాత అతులునకు నమస్కరించి యల్లనల్లన లోనికిఁ బోయినది. ఇప్పుడుకూడ నొక్కపలుకైనను పలుకలేదు. ఆమె చేతమనసులో నేమున్నదో యంతర్యామియగు లోకనాథునికే యెఱుక. జ్ఞానక లోనికివెడలుచుండ నామె యనింద్యరూపము నామె నడలయొప్పులలోని వినయబంధమును వారిరువురు నిమేషకాలము సౌహార్దముగ్ధనేత్రములతో పరికించినారు.

౨

గోలోకనాథుఁడు మరణించిపోవ నాతని భార్య స్వర్ణమంజరి, తన పితృవంశము నిర్వంశమగుటచే పితసంబంధమైన యూవదాస్థిని తెగనమ్మివైచి ధనమును సేకరించికొని యామె తన చిన్నమఱదియగు అనాథనాథుని గృహమునకు వచ్చి నివసించుచున్నది. స్వర్ణమంజరి అనాథనాథునితో వసించుట హితాహితజ్ఞానశూన్యుఁడయిన అనాథనాథుని అన్నయగు ప్రియనాథునికి చాల నసహ్యముగా కష్టముగా నుండెను. ఈమనస్సంకటమును ప్రియనాథుఁ డెంత యణచుకొన ప్రయత్నించినను అణచుకొనలేక గతవత్సరము తమ్మునితోవివాదపడి

వసారాకు నొక నడ్డుగోడ పెట్టించుటయేగాక నతనితో పూర్తిగా వేసుపడిపోయెను. ఆగోడకు నొకతలుపైన పెట్ట వలసినప్రయోజన మేమియు నాతనికి లవలేశమేని గోచరింప లేదు. ఈవివాదములను చూచి, ఈనిశ్చయములను చూచి విధాత లోలోపల తలపోసికొని నవ్వుకొనియుండును. సంవ త్సరముకూడ నతిక్రమించకుండగనే— ఆ యడ్డగోడపెట్టిన యుద్దేశ్యము నెఱవేఱకుండగనే ప్రియనాథుఁడు ఏఁడుదినములు తీవ్రజ్వరబాధపీడితుఁడై బాగుగా చికిత్సచేసినప్పటికి నాతఁడు ప్రాణములను గోలుపోయినాఁడు.

తేపు ప్రియనాథుఁడు మరణించుననగా, సంగతికి ప్రియనాథుఁ డొక్కదినముకన్న నెక్కువ బ్రదుకఁడని తెలియుటచే నా గ్రామవాసులందఱు నొక్కరొక్క రే రోగిని చూచుటకు వచ్చి యాయింటిముంగిట గుంపులుగుంపులుగా మూగి యస్ఫుట స్వరములతో తమ విచారమును వెల్లడించుచున్నారు. అట్టి సమయమున ప్రియనాథుఁడు స్మృతిలేనివాఁడైయున్నాఁడు. ఆగ్రా మములో సతులు లేదు. కలకత్తానగరములో చదువుకొను చున్నాఁడు. ఈవిచారవార్త నాలించి తక్షణ మాగ్రామమును చేరిచి ఇంటివాకిట గుంపులుగుంపులుగా మూగిన జనులను దొలగించుకొని లోనికి ప్రవేశించినాఁడు. వచ్చుచున్న యతు లుసుగాంచి జ్ఞానవ యున్నత్తబాలికవలె నొక యెదుటను వచ్చి యతని పాదములసరసఁబడిపోయి వెక్కివెక్కి యేడ్వ సాగినది. ఆరోగిని చూచుటకువచ్చిన జానపదులందఱు నీతల

వని తలంపుగా జరిగినవిషయమునుగూర్చి విస్మయమంది లో లోపల వితర్కించుకొనసాగిరి. అందరి సమక్షమున నట్లు తనవద్ద దుఃఖించుటచేత నతులు సిగ్గుపడి జడబుద్ధియైపోయి నాడు. క్షణకాలమునకుఁ దేఱికొని యామెను లేవఁదీయుటకు ప్రయత్నించినాడు. కాని జ్ఞానఁ లేవక యతనిపాదముల శిరసునాని వేడికన్నీటిధారలఁ దడుపుచు వెక్కి వెక్కి రోదించుచు "నాయన మరణకాలమున, నేను నిన్ను చూచుటవలన నాహృదయమున కించుకప్రశాంతి కలిగినది—నాభావిజీవితా దృష్టరేఖ యెట్టులనున్నదో. మానాయన మమ్ములను హతభాగినులనుచేసి వెడలిపోవును. ఈసమయములో నీవు నా భారమంతయు గ్రహించెదనని చెప్పిన మానాయన హృదయాందోళనము శాంతించును" అనిచెప్పి తిరిగి శిరసు వంచించుకొని యేడ్వసాగినది.

ఆమెజనకుఁడు దుశ్చింతగ్రస్తుఁడై, దుర్భాగ్యుఁడయి యకాలమున మరణముఖమునఁ బడిపోయినాడు—ఈరోజున ప్రియనాధునికి మతిపోవుటచే తనయిష్టమువచ్చినట్టు లాచరించుచున్నాడు—చూడవచ్చిన యంతమందిముందర నతఁడేమి చెప్పుచున్నాడో—ఏమిచేయుచున్నాడో అతనికే తెలియుట లేదు. క్రమక్రమముగా ఏదియోభావము హృదయమున రేగుటచే తలవాల్చుకొన్నాడు.

అతులు కొంచెము మనసునిబ్బరముగలవాఁడు. ఇంతమంది యెదుట జ్ఞానద యట్లొనరించినదని యాతని హృదయమున

నత్యంత క్లేశపడినను అన్నికన్నులయెదుట నేమియు వెల్లడింప కుండ గంభీరముగానున్నాడు. ఆతని పాదములపై బడియున్న జ్ఞానదను లేవదీసి ముద్దుముద్దుగా చీవాట్లుపెట్టుచు

"ఛీ! ఏమిటది. శాంతించు. వెక్కివెక్కియేడ్చిన లాభ మేమి? నీయిష్టమువచ్చినట్టులే చెప్పెదను. నేను వచ్చినదెం దుకు? ఉన్నదెందుకు?" అని రోగియున్న గదిలోనికి పోయి రోగశయ్యపై కూరుచున్నాడు. దుర్గామణి తననాథుని తల ప్రక్క కూర్చునియున్నది. అతులును చూచి లోలోన కుమిలికుమిలి యేడ్వసాగినది. ఇంటిప్రక్కవాఁడయిన నీలకంఠ చటర్జీ ద్వారముమీఁద నిలుచున్నాడు. అతులు ఏమియు మాట్లాడక ఆలస్యముచేయుట చూచి "నాయనా! ప్రియ నాథునికి జ్ఞానద యొక్కగానియొక్కకూతురు. ఆతని యవ సానసమయములో నీవు నీమనస్సులోనున్నది వెడలఁగ్రక్కిన యతని యారాటహృదయము శాంతించును. మేమందఱము సంతోషించెదము" అని పలికినాడు.

ఆవృద్ధుని మాటలను అక్కడ మూగియున్నవారు తక్షణ మామోదించినారు.

గుంపుగామూగిన జనమును దిలకించి మొదట అతులునకు కోపము కలిగినది. అదికాకుండ వీరాప్రదేశమున గుమిగూడి యలజడిగావించుటయేగాక లోనికిపరిశుభ్రమైనగాలినిరానీయ కుండ నాటంకముగలిగించుచున్నారని మనస్సునందే "ఇక్కడ మీరంద ఱెందుకు, నిరర్థకముగాను. ఉపకారముచేయునది

గలదా యేమయినా? లేదు—కొంచెము మీరు బయటికి వెడలిపోయినచో నేను చెప్పదలచుకొనిన దేదియో, చెప్ప వలసిన దేదియో చెప్పెదను” అని తీవ్రముగా చెప్పినాడు.

నీలకంఠచట్టర్జీకి కోపము వచ్చినది. ముడుతలువారియున్న భ్రూయుగమ్మును మఱింత కుంచించి

“నిరర్థకమా! మునిగిపోవువారి కేమయిన విపదావస్థ సంభవించిన మునిగిపోవువారికి కాక నింకెవరికి? నీవేమి యుపకారమొనరించుటకు పరివి మోసగాండ శయ్యపైని కూర్చుచున్నావు?” అని పలికినాడు.

అతులు అతని కేసి తీవ్రముగ చూచి నిలువబడి హెచ్చు స్వరముతో

“నే నేమియుపకారము చేసెదనో, చేయనో యాప్రసక్తి మీకేమి? వ్యర్థప్రలాపములాడుచు ద్వారమునకు అడ్డుగా నుండి పరిశుభ్రమైన గాలిని రానీయకుండనున్నారు. అది నాకు పనికిరాదు. దయయుంచి మీరింకను బయటికి వెడలి పొండు” అనినాడు.

అతులు చెప్పినమాటలలోని భావమును గ్రహియించి నీలకంఠుడు రెండడుగులు వెనుకకువైచి పలికినాడు

“మొన్న మొన్న పుట్టినావు మా కన్నులముందర. ఇప్పు డప్పుడే పెద్దపెద్దస్పర్థపుమాటల నాడుచున్నావు.”

ఒకఁ డాజనమధ్యమందు రహస్యముగా నిలిచియుండి

“బి. ఎ., యమ్. ఎ. ప్యాసయినా వేమి!” అని పలికినాడు.

పగ పన్నెండువత్సరముల బాలుడు తొంగితొంగి అతులు మానసమును చూచి భయముతో వెడలిపోయినాడు. అతులు చెప్పినమాటలకు జవాబొసంగక వారిని త్రోసివైచినాడు. అట్లు త్రోయుటలో నొకడు వెళ్లి యింకొకనిమీద బడిపోయినాడు. కొంత అలజడికలిగినది. అందులో నొకడు “నీకు త్రోయుటకు నధికారము గలదా?” అని యస్పష్టస్వరముతో పలుకుచూ వెడలిపోయినాడు. నీలకంఠముమొదలయిన పెద్దమనుష్యులందరు అతులు మాటవినడని మాత్రమిప్పైన ఆశలేదని వితర్కించుకొనుచు ఎవరిగృహములకు వారు వెడలిపోయినారు.

ఇరుగుపొరుగువారందరు వెడలిపోయిన తరువాత అతులు రోగి ముఖముపై వంగి యతనికన్నులలో కన్నులనుబెట్టి చూచి “నానా!” అని పిలచినాడు ప్రియనాథుడు రక్తరేఖాంకితనేత్రములతో వెఱ్ఱివానివలె అతులువైపు పరికించినాడు. అతులు తిరిగి యుచ్చకంఠముతో “నే నెవ్వరినో యెఱుగుదురా” అన్నాడు.

ప్రియనాథుడు కన్నులు మూసి యస్ఫుటస్వరముతో “అతులు” అన్నాడు. “ఇప్పుడు మీ దేహములో నెట్టుల నున్నది?”

ప్రియనాథుడు డిటునటు తలనాడించుచు “ఆరోగ్యముగ లే”దని హీనస్వరముతో పలికినాడు. అతులు కన్నుగొలకుల నుండి కన్నీరు బొటబొట రాలినది. ప్రియనాథుడు పడిన

యష్టకష్టములను స్వయముగా నెఱిఁగినవాడగుటచే అతులు చాల దిగులుపడి మరణావస్థలోనున్న యాతని హృదయదీనావస్థను కొంత తొలఁగింపవలయునను యుద్దేశ్యముతో "మామా! నేనొకసంగతి చెప్పెదను. మీవిషయాము లన్నియు నాకు సంపూర్తిగా తెలియును. మీ రీషణ్మాత్ర మేని యాందోళనపడనవసరములేదు. నిశ్చింతతో నుండుడు. ఈదినమునుండి జ్ఞానద భారమంతయు నేను భరించెదను. మీ కావిచార మేమాత్రమేనియు నక్కఱలేదు" అని పలికినాడు. అతులు ఏమిచెప్పినాడో ప్రియనాథునకు రవంతయేని తెలిసినదికాదు. ఈదిక్కు నాదిక్కు చూచి "జ్ఞానద యేది" అన్నాడు.

దుర్గామణి స్వామిమొగములో మొగముంచి కన్నీరు నోడ్చుచు విషాదస్వరముతో పలికినది.

"ఒక్కసారి జ్ఞానదను చూడవలయుననియున్నదా"

మొకట ప్రియనాథుఁడు జవాబు చెప్పలేదు గాని కొంత సేపటికి "లేదు" అన్నాడు.

దుర్గామణి రోదించుచు "అతులు చెప్పినది వినపడినదా? జ్ఞానద భారమంతయు తాను మోయుటకు సంసిద్ధుఁడయి ఇటకు వచ్చినాడు. ఇంతవరకు "హతభాగిని" "హతభాగిని" అన్నారు. ఇప్పుడు జ్ఞానదను పిలచి అంత్యాశీర్వాదము లొసఁగుడు."

ప్రియనాథుడు నిశ్శబ్దముగా నున్నాడు. ఒక్కమాటేని పలుక

లేదు. ఆతనియవస్థను పరికించి దుర్గామణి జేవురించిన కన్నుఁగొలఁకులనుండి రెండు కన్నీటిచుక్కలు పాలిపోయిన చెక్కులనుండి రాలిపడినవి. బహుప్రయాసముమీఁద ప్రియనాథుఁడు తనచేతిని పైకెత్తి అతులుఫాలభాగమును స్పృశించి వెనుక ప్రక్కకు నొదిగినాఁడు.

అతులు ప్రియనాథుని దుఃఖదైన్యవదనమును చూచునప్పటికి నతని హృదయము కలఁగి కరగిపోయినది. అతని జీవనసంధ్యావసానకాలములో నతనిహృదయమును పాతాళలోకములోనికి కుంచించి వేయుచున్న ఒక మహాభారమును నిర్మూలపఱచితినిగదా అని అతులు మనస్సులో తలంచుకొన్నాఁడు. ఉండిఉండి అతులు హఠాత్తుగా బాలకునివలె నుచ్చైకంఠముతో రోదింపసాగినాఁడు. జ్ఞాసనభారమంతయు తనదియని అతులుచేసిన శపథమునకు సాక్షులు దుర్గామణి, సర్వవ్యాపకుఁడగు భగవానుఁడు.

తరువాత నారోజు సాయంకాలమున, సాధారణముగా నూటికి ఎనుబదిపాళ్లు బెంగాలీబాబులుచేసిన పనినే ప్రియనాథుఁడుకూడ నాచరించినాఁడు.

అదేమి యనఁగా నుద్యోగమువల్ల నెలకు ముప్పదిరూపాయలు సంపాదించుకొనుచు ఇరువదియైదు వత్సరముల విధవను, పండ్రెండువత్సరములవయస్సుగలకన్యామణిననకంటె కటికెదరిద్రమనుభవించుచున్న సోదరిని భుజస్కంధములపై మోపి, ముప్పదియారు వత్సరములకే ఎంతచికిత్స చేసినప్పటికిని యెను

బదియారువత్సరముల ముక్కాలిముదుసలితో సమతుల్యముగ చిక్కి శల్యమైపోయి తులసీకోటమూలమున "గంగా నారాయణ—బ్రహ్మ" అను దైవనామస్మరణ వినుచువినుచు కాలగతి జెందుట.

ఇట్లు భగవన్నామస్మరణ వినుచు ప్రాణములను పరిత్యజించిన స్వర్లోకసోపానావతరణము సులభసాధ్యమేమో!

## 3

దుర్గామణి సంసారబాధ్యత అంతయు అనాథునిపై బడినది. ఆతడు తనపూర్వులు కట్టిన యడ్డగోడకుమధ్య నొకద్వారబంధము పెట్టించినాడు. అన్నగారి శ్రాద్ధశాంతి కర్మకాండములను ముగించి పదియేను, పదియారు దినములు గడచిపోయినవి. ఒకదినమున అనాథనాథుడు ఆఫీసునకు వెడలుచు సింహద్వారముచెంత నిలిచి తాంబూలచర్వణ మొనరించుచు "మనసులోని విషయము వెడలగ్రక్కకుండ నుండలేను వదినె! అర్థమగుచున్నదా? నీకు ఇప్పుడుగాదు ఎప్పుడయిన పట్టెడన్నము పెట్టగలము. అన్న యెంత పెద్దగా నాయెడల ప్రవర్తించినప్పటికి వాని నన్నిటిని మనస్సులో పెట్టుకొనలేదు. నిజముగా చెప్పుచున్నాను. పెండిలి కెదిగిన కూతురున్నది. ఆమెకు వివాహముచేయుటకు నాకుశక్తిలేదు. వినుచున్నావా?

నాకు నూటయేబది రూపాయలజీతము. పిల్లలున్నారు. ఇంకొక విశేషమేమియనఁగా నాకుకూడా పన్నెండేండ్లకూతురు పెండ్లి కెదిగి యున్నదికదా. నేను చెప్పునవి క్రొత్తవిగావు. ఇవి యన్నియు నీకు తెలియును. ఒకమాట చెప్పెదను. ఈసమయములో నీకుమారితను వెంటబెట్టుకొని నీవు హరిపాలునకు వెడలుట నిరువురకు శ్రేయస్కరము" అన్నాడు. దుర్గామణి వంటయింటికగ్గిఱనున్న యొక సన్నని స్తంభము నానుకొని యేదియోవిధముగా నిలిచి భయసంకోచముతో "మాయన్నగారి దీనావస్థ నీకు తెలిసిన విషయమే. ఆతఁడు ఆస్తిపరుఁడు గాడు. ఆయనిబ్రదుకుఆయనగడపుకొనుటకే కష్టముగానున్నది. పోనీ ఇంత దురవస్థనాకు ఘటిల్లినప్పుడు ఆతనికి తెలిసియుఁ గూడ నొక్కసారియైనవచ్చి చూచిపోయినాడా. ఒక్కయుత్తరపుముక్కనైన వ్రాసియున్నాడా—లేదుఅదియుగాకనాతఁడు వచ్చి తీసికొని పోవకుండ నెట్లు వెళ్లుదును" అన్నది.

స్వర్ణమంజరి గోడప్రక్కగా నొదిగి మఱదిచెల్లెండ్ర సంభాషణ నాలించుచున్నది. ఇదియే సమయమని కొంచెముతొంగి చూచి యిట్లు పలికినది.

"అవును, అన్నగారిబ్రదుకు మంచిదికాదని యందఱికిని తెలియును. పోనిమ్ము, సమయిననను అనాథనాథుఁడురాజాధిరాజా! చెల్లీ. నెలకువచ్చునవినూటయేబది రూపాయలు అవిసంసారము గడపుటకు నేవిధముగా సరిపుచ్చుకొని వచ్చుచున్నానో ఆసంగతి నాకు తెలియును, దైవమునకు తెలియును. అంతియే

గ్రహింపవలసిన విషయమేమిటియనఁగా ఇంటిలో పెండ్లికి రేడిన పిల్లయున్నది. ఆభార మీతఁడేమాత్రమయిన మోయగలఁడా నీవే యాలోచించి చెప్పుము. ఈవిషయములో నిట్లుచేయుటకు నీకేమయిన యభిమానమున్నదా”

దుర్గామణి నెమ్మదిని నెమ్మదిగా “లేదు. అక్కా! నాకభిమానమెక్కడిది” అన్నది. ఆమాట వినకుండ స్వర్ణమంజరి ఎడమచేతితో అనాధనాధుని తప్పించుకొని కొంచెము ముందుకు వచ్చి

“నీకు వ్యతిరేకముగా నేనేమియు చెప్పుటలేదు నీవు నోటిలో వల గొణిగికొనుటకు. నీకు కోపమువచ్చిన నాకేమయిన భయమా? నీ యనాకారికూతురునకు వివాహమయిన నీకుగాని సంతోషము నాకుకాదు. చిన్నచెల్లెలికడుపునకూడ కాయలు కాచినవిగదా. ఆమెకు నెదిగిన కూతురున్నది. బంగారుశలాకవలెనున్న యాబాలికవదనము నొక్కసారిచూచిన పదేపదే చూడతలపించును. నిజము చెప్పుచున్నాను. చెల్లి! నీకూతురు విషయమట్టిదికాదు. అందమున కందములేదు ధనమునకు ధనములేదు. కనుక నీవు హరిపాలువెళ్లి యక్కడ నెవరికో యొకరికి, తక్కువవారికి నీకూతురిని కట్టపెట్టినట్లయిన నీకష్టము తీరిపోవును. హరిపాలులోనివారికి నాడబిడ్డయయినచాలు. అంతచందముతో నిమిత్తములేదని విన్నాను” అన్నది.

దుర్గామణి మాట్లాడకుండ నీరవించిపోయినది. ఒకానొకదినము ఏవిషజ్వాలరేగి నెమ్మదిగా వారిబాంధవ్యసూత్రములను మం

డించి వారి వేఱుదనమునకు హేతుభూతమయినదో ఆవిషమ జ్వాల మఱల రగులుకొనబోవుచున్నదని గ్రహించి దుర్గామణి భయముచే స్తంభీభూతురాలయి పోయినది.

స్వర్ణమంజరి "నీవట్లుచేసిన నిన్నెవరూ నిందింపరు నిన్ను గూర్చి యెవ్వరు చెప్పికొనరు. నేనట్లు చేసినట్లయిన యూరివా రంతఱు ఆడిపోసెదరు. నాయల్లుని మూడుసారులు పరీక్షలిచ్చి నవానిని తెచ్చికొనకపోయిన నన్ను లోకులు నిలువనిచ్చెదరా. ఏమిపనిచేసినది, బంగారు బొమ్మవంటిపిల్లను పెద్ది గంగపాలు చేసినది అనెదరు. మఱిదీ! నేనుచెప్పినది నిజముకాదా!" అన్నది.

అనాధనాథుఁడు వదినెగారిని దేవీసమానురాలినిగా భావించి మన్నించి పూజించును. ఆమెమాట కెప్పుడు నెదురాడడు. "అవును. నిజమే" అని అనాధనాథుఁడు ఆఫీసునకు వేళ యతి క్రమించినందునవలన చరచర నడచి వెడలిపోయినాడు.

స్వర్ణమంజరి దుర్గామణిని తేఱిపారచూచి బిగ్గరగా "అన్నగారింటికిబోయి యెవరినో యొక యల్లుని నిశ్చ యించుము. దీనివలన నీవు సిగ్గుపడవలసిన యవసరములేదు. ఒక నగతాళిచేసెదరనిగాని నిందించెదరనిగాని భయపడనక్కఱలే లేదు. భర్త ముప్పదిరూపాయలజీతము తీసికొని వచ్చెడి వాఁడు, ఇప్పుడున్నాఁడాయన లేడు. అదిగాక యెవరయిన నెఱుఁగుదురాయన అనాధనాథుని యన్న యగుటవలన కొంతమందికి కాకపోయినను కొంతమందికయినను తెలియును.

అంతియేగాదు. ఇంతకు నేను చెప్పునదియేమన రేపు చాలా మంచిరోజు, ప్రయాణమున కనుకూలమయిన తిథి కనుక తెల్లవాఱుఝామునసే లేచి కుమారితను వెంటబెట్టుకొని వెళ్లుము" అన్నది.

దుర్గామణి యీమాటలకు పెడచెవినిబెట్టి తనమనస్సులో అతులునుగురించి యాలోచించుకొనుచున్నది కాని కొంచెమయిన స్వర్ణమంజరి సమక్షమున తనభావమును వెల్లడించినదికాదు. ఎందుకన స్వర్ణమంజరి బంధుకోటిలోని వాడు అతులు. స్వర్ణమంజరి మూలముననే దుర్గామణి యతులుని యెఱుంగును. స్వర్ణమంజరి అతులుతల్లికి పినతల్లి.

ఆనాడు జ్ఞానద అతులు పాదతలమునబడి గోలు గోలున రోదించుట దుర్గామణిచూచినది కాని యొక ఘోరవిపత్తు ఇంకొక్క క్షణమునకో, మఱియొక్క నిముసమునకో, శిరస్సుపై ఘూర్ణిల్లనుండుటచే నుచితానుచితా జ్ఞానశూన్యయై జ్ఞానదను వారించినదికాదు. ప్రశ్నించినదికాదు. తప్పుగా భావించినదికాదు. దుఃఖోపహతులకు నేకాంతముగా నాలోచించుకొని యాలోచించికొని శోకించుట కవసరము కాన్పింపదు. ప్రియనాథుని మరణానంతరము అతులు విషయము నొక్కదినమైనను వితర్కించుకొనలేదు. నేడు జ్ఞానద వివాహ ప్రస్తావనవచ్చుటచే దుర్గామణి జరిగిన విషయములన్నియు నాప్రత్తికి దెచ్చికొన్నది.

ఇప్పుడు దుర్గామణి యింటిలోనికిబోయి చూచుసరికి జ్ఞానద

నేలమీఁద కూర్చుండి శిరసువంచికొని యున్నది. ఆమె నెమ్మది నెమ్మదిగా కుమారిత సరసకుబోయి కూర్చుని తల నిమురుచు "విన్నావా! అక్క యేమనుచున్నదో" అన్నది. ప్రత్యుత్తరముగా తలనాడించినది, జ్ఞానద. అట్లుపలికి దుర్గామణి జ్ఞానదవైపు చూడకుండ నేదియో మనస్సునకు దట్టుటచే నాలోచించు కొనుచున్నది.

"అమ్మా! నీవు అత్తవారింటికి వచ్చినప్పటినుండి పుట్టింట నడుగు పెట్టలేనని చెప్పుచుండెడిదానవు. ఈయాపత్సమయములో మనమెందులకక్కడకు పోయి రాకూడదు" అని జ్ఞానద చెప్పినది. "మాఅమ్మ బ్రదికియుండలేదు. మాఅమ్మజీవించియుండిన నాకీకష్టనిష్ఠూరములేల. చక్కగా తల్లిచెంతకుపోయియుందును. ఇంత యాపత్తువాటిల్లినదిగదా! మాయన్న యొక్కసారియైన రమ్మనిపిలచుటగాని, సాంత్వనవచనములతో నొకయుత్తరమైన వ్రాయుటగాని జరిగెనదా! లేదు. నాయంతట నేను ఏమొగము పెట్టుకొని వారిచెంతకు వెళ్లెదను" అన్నది.

"దుఃఖోపహతులను, దరిద్రదామోహితుల నెవ్వారాదరించెదరు? అమ్మా! వారువచ్చి తీసికొనిపోరు—వీరు సరిగా నాదరింపరు, ఇక్కడయుండుటకంటె నెక్కడికైనను, అన్నవస్త్రములకు నల్లాడిపోయినను వెడలిపోవుట సర్వోత్కృష్టము. నాయనమసలను విడిచి వెడలిపోవుట తోడనే మనయభిమానముకూడ నశియించి పోయినది. అమ్మా! ఇక్కడికంటె నక్కడికేపోయి కొన్నినాళ్లు సుఖముగా బ్రదుకుదము"

అని జ్ఞానద అన్నది.

తల్లి కనుగొలకులనుండి కన్నీరు బొటబొట కారుచున్నది. కూతు రతిప్రేమతో తనపైటచెఱఁగుతో నొత్తుచున్న కన్నీరు నొత్తి "నేనెఱుంగుదును. నీవు నాకోసమై యెక్కడకు వెడలిపోకుం డనున్నావు లేకపోయిన పిచ్చి, కర్ణశూలములయిన మాటలను చుండ నిక్కడ నొక్కనిముసమైన నిలిచియుండవు. నాకొఱకు నీవు క్రిందుమీదుల నాలోచించి భరించి యూరకున్నావు. అమ్మా! కొన్ని దినములు మనమెక్కడికయిన పోయి బ్రదుకుదము ఇక్కడే ఉన్నట్లయిన నీవుకూడ ఈవిచారభరముతో నన్ను తల్లిలేనిబిడ్డగా చేసెదవు" అని దీనముగాఁ బలికినది.

తల్లియింక నూరకొనలేక పోయినది. కూతురుని తనహృదయమునకు హత్తుకొని గోలుగోలున యేడ్వఁ దొడగినది. జ్ఞానద తనతల్లిని వారింపలేదు. సమాశ్వాసనవాక్యములు పలికి శాంత్యుపచారములు చేయలేదు. పాషాణపాంచాలికవోలె కదలక మెదలక తల్లి యుత్సంగములో తలదాచికొని కూరుచుని యున్నది. కొన్ని క్షణములకు దుర్గామణి తనంతట తానే సేదదీరి తనచీరచెఱఁగుతో కన్నులనొత్తుకొని "నిజము చెప్పుచున్నాను. జ్ఞానదా! నీవుండబట్టి గాని లేకపోయిన నేనెక్కడికయినసరే వెళ్లిపోయి యుందును. ఎప్పుడు నాజీవనైకసారము నశించిపోయినదో అప్పుడే నాప్రాణములుకూడ సుఖముగా విడనాడియుందును" అన్నది.

"నాకుదెలియును అమ్మా!" అని నెమ్మదిగాఁ బలికినది.

"సరియే ఇటుచూడుము. నిన్నొక్క విషయ మడిగెదను. నిజము చెప్పు తెలిసినదా! ఆనాడు నీతో అతులేమని చెప్పినాడు. మొగమట్లు ముడుచుకొని దాచుకొందువేమి? జ్ఞానదా! సిగ్గు పడవలసిన విషయము కాదు. సమయము కాదు. మనకా ముద్దుముచ్చట లానాడే యంతరించిపోయినవి. అతులు అసత్యవాదికాడు. నాకు తెలియును. మనకన్నీరు తుడుచుటకు లేనిపోని మాటలను మాట్లాడి ఆశకొలుపడు. మీనాయన మరణకాలమునకు పూర్వము నీవతని పాదములమీద బడి యేడ్చిన దెందుకు?" అని అడిగినది.

జ్ఞానద తల్లియొడిలోనుండి యస్ఫుటస్వరముతో "నాకు తెలియదు" అన్నది.

దుర్గామణి తొందరగా కూతురు వాల్చియున్న మోము నెత్తి జబ్బుకొని కెదురుగాచూచుచు, నయనలకొంత సేపు పట్టుకొన్నది గాని విఫలమనోరథయగుటచే తిరిగి యిట్లు పలికినది.

"మీ నాయన నాలుగు కాలములపాటు బ్రతికియుండిన నీ వివాహవిషయముగూర్చి నా కేమియు హృదయవేదన యుండెడిదికాదు. నేను చేసికొన్న పాపములవలననే, ఆయన పోయినప్పటినుండి నిన్ను గురించియే యాలోచన. ఎన్నియో విషయములు గ్రహించుకొన్నాను. అతులు చాలమంచివాడు. అహోరాత్రము లతనిగురించి యొక్కటే యాలోచన" అని చెప్పి కొమారితనోటినుండి యా విషయమును వినవలయు ననెడి యుద్దేశముతో జ్ఞానద రెండుచేతులను బట్టుకొని ఇట్లు

పలికినది.

"నిజము చెప్పు తల్లీ! నేను భావించుచున్నది మిథ్య కాదు గదా. అది స్వప్నము కాదుగదా."

జ్ఞానద తన మొగమును వాల్చుకొని మెల్లమెల్లగా ఇటుల చెప్పినది.

"నాకేమి తెలియును. ఎవరిఇష్టము వారిది."

దుర్గామణి యానందావేశముతో యేడ్చుచు

"నన్ను సంశయములమధ్యనుంచి బాధింపకు. ఒకసారి మొగము పైకెత్తి స్ఫుటముగా చెప్పు. నిన్ను జూచికొని యాయన కైమనసారా యేడ్వలేదు. అటుల విచారించిన నా మొఱ నాలకించునో యేమో" అన్నది.

కూతురు నెమ్మది నెమ్మదిగా "ఏడవకు. అమ్మా! ఏడవకు. నీ వప్పుడు విచారించ నే నడ్డుపెట్టినానా? అప్పుడు నాన్నగారి కే చెప్పవలసినది చెప్పుమని చెప్పినాను. నాన్న సగ్గఱ చెప్పినాడు. అయినా యెవరిఇష్టము వారిది" అన్నది.

దుర్గామణి మనస్సులో కల్లోలము ప్రారంభమయినది. జ్ఞానద యశ్రుమలినవదనము నెత్తి యెన్నియోసారులు ముద్దుపెట్టుకొని మఱల తన హృదయమునకు హత్తుకొన్నది. లోలోన చాలసేపు కుమిలికుమిలి కొంతసేపటికి సేదదీరి మొగము దుడుచుకొని నెమ్మదిగా "సత్యమే యయి యుండవచ్చును. సత్యమే యయి యుండవచ్చును. అతులు చిరంజీవి కావలయును. అతనిష్టము కాకపోయిన మఱియెవరిష్టము. ఈసంగ

తిని యొక్క దినమయినను తలంచలేదు. అమ్మాయి! ఆనాడు నీమూలమున అతఁడు మృత్యుముఖమునుండి తప్పించుకొన్నాడు. ఆ సమయమున చూచినవారందరూ "ఇది పెద్దరోగము. బ్రదుకడు" అన్నారు. అది యేమిరోగమోగాని యదే యితని తల్లికి వచ్చినది తెలుసునా ఇతనికికూడ వచ్చినది. చుట్టుపక్కలను ఇతని ప్రాణములమీఁద యాశ పూర్తిగా పోయినది. దుర్వ్యాసనాభయముచేత నెవ్వరు నతనికి పరిచర్యలు చేయుటకు సాహసించెడివారు కారు. అప్పుడు నీవు చిన్నదానవయిన నీ పతిని ప్రక్క సదా దివారాత్రములు వేచియుండి పరిచర్యలు చేయుటబట్టి యతనికి పోయెడి ప్రాణములు నిలిచినవి. ఆ పుణ్యమయినను నిన్ను కానకుందునా, సావిత్రీదేవివలె నీ పతిని యమధర్మరాజు చేతులనుండి తప్పించితివి. అందులకైన భగవంతుఁడు నిన్నతఁడు పాణిగ్రహణము చేసికొనునట్లు చేయును. ఈ ధర్మమే నిలువలేకపోయిన సూర్యచంద్రులు ప్రజ్వరిల్లుట యెందుకు. కొంతసేపు మౌనమువహించి మరల పులకితచిత్తయై చెప్పుట ప్రారంభించినది "ఇప్పుడు నీ వెక్కడికి వెళ్ళుమనిన నక్కడకే వెళ్ళుదము. కాని నీ పతిని ఇష్టములేకుండ నెక్కడకు వెడలకూడదు. నిజము, నిజము. మీ నాయన బ్రదికియున్నప్పుడు ఒకసారి పూరీనుంచి వచ్చి మన యింటికి వచ్చినాడు జ్ఞాపకమున్నదా. వచ్చినప్పుడు గాజుల జత తీసికొనివచ్చి నీ కిచ్చినాడు. దానినిబట్టి అతఁడు నీ పరిచర్య మఱచిపోలేదన్న

నూట. స్వామీ! నీ వొక్క వత్సరము బ్రతికియుండినట్లయిన జ్ఞానద వివాహము కన్నులారా జూచియుందువుకదా" అని బిగ్గరగా విలపించి వస్త్రాంచలముల కన్నులొత్తుకొన్నది.

"చెల్లీ! ఏమి చేయుచున్నావు" అని స్వర్ణమంజరి సహజ స్వరముతో పలికినది. దుర్గామణి వెంటనే యొడిలోనున్న కుమారితను ద్రోసిపుచ్చి యశ్రుపంకిలమైన తన వదనమును పూర్తిగా తుడిచికొని "ఎందుకు అక్కా!" అన్నది. స్వర్ణమంజరి యొక్కసారి యా గదిలోనికి దృష్టిని సారించి కఠిన స్వరముతో "ఈవిషయము నాకు నచ్చలేదు. విచారించుచున్న వారికి ఆకలి దాహములుండవు. కాని యింకను నింటిలో పిల్లలున్నారు. వారు మీవలె ఉపవాసము చేయగలరా? ఒక్కసారి బయటికి వచ్చి ఎంతవేళయినదో చూడు" అన్నది.

దుర్గామణి తొందరతొందరగా గదినుండి చావడిలోనికివచ్చి యెండకేసి చూచి సిగ్గుపడి కుమార్తెను పిలిచినదికాని యామె మాఱ్వలుకలేదు. స్వర్ణమంజరి తీక్ష్ణముగా "బాగు. వంటయిల్లు తుడిచినతరువాత దినము దినమంతయు కూతురును ఒడిలో పెట్టికొని కూర్చుండుము. నా కేమియు నక్కఱలేదు. ఇంక కొంచె మాలస్యమయిన పిల్లలందఱు నాకలిబాధ కోర్వ లేక మాడిపోవుదురు. ఈ యసహ్య కార్యములను నేను సహింపలేను" అన్నది.

స్వర్ణమంజరి కడుపున కాయలుకాయకపోయినను తన మఱది

పిల్లలనే ఎంతమో ప్రియతో చూచుచు మాతృప్రేమను ప్రక టించుచున్నది. అ ఖలపనికిప్రత్యుత్తరముకోసమయిన నెదురు చూడకుండగనే చరచరా లోనికి వెడలిపోయినది

౪

దుర్గామణి అనాథనాథుని గృహములో ప్రవేశించినతరువాత వంటయింటిలో పని యంతయు నామె నెత్తిమీదనే పడినది. అప్పటినుండి స్వర్ణమంజరి యనాథనాథునిభార్య దినము దిన మెల్ల సుఖముగా కాలము వెళ్ళబుచ్చుచున్నాది. ఒకసారి గ్రామములోనికి ప్రతీగడప ప్రక్క దుర్గామణి వచ్చినది మొదలు సంసారవ్యయ మెక్కువ యగుచున్నదని నాపోవుట—ఇంకొ కరు భోజనముచేసి శయనించి మేలుకొన గాంచినప్పుడు నవలా పఠనము-పిల్లలకు కథలు చెప్పుట యిట్లు హాయిగా కాలము వెడలబుచ్చుచున్నాది. అనాథనాథుడు ఆఫీసునకు వెళ్ళుటకు సరిగ ఎనిమిదిన్నరగంటల బండిమీద పోవలయును. అందు లకు నాతని భోజన మెనిమిదిగంటలకే సిద్ధము గావలయును. నేడాయింటిలోన నొక యశాంతవ్యాపారము జరుగు చుండెను. ఈ విషయమునుగురించి దుర్గామణి రాకపూర్వము స్వర్ణమంజరి, అనాథనాథునిభార్య, యెట్టెప్పుడు కలహించుచు కొనెడివాడు. అప్పుడు వారిరువురినకు నట్టి వాక్కలహ

ములు, ఎక్కిపోవుసుపులులేవు. అట్టివంటి హంగామా యేమియు నిప్పుడులేదు. అనేకరోజులనుండి వారిలో నొకరిమీద నొకరికి గాఢమయిన ప్రేమ, బాంధవ్యమంత బాగుగాతీగెలు వారి సాగినది. కాని నాటికి నేడు ఆ నిశ్శబ్దవాహిని కలంగబారి పోయి సుడుల నాడమోపన ప్రారంభమాయినది. దానికి హేతు విది.

తూర్పు రేకలు తెల్లనారినవి. ఏడుగంటలు వేళయైనది. సేవకురాలు వచ్చి యప్పుడే నిద్రనుండి లేచిన, అనాథనాథుని భార్య నుద్దేశించి

“చిన్నమ్మా! పొయ్యెను రాజేసినాను. మండుచున్నది. త్వరగా బోయి వంట చేసికొనుడు” అన్నది.

ఆమాటల విని విశ్లేషించి అసలు విషయము తెలిసికొనవలయునను కుతూహలముతో “ఎందుకు? దుర్గామణి యేమి చేయుచున్నది? బారెడు ప్రొద్దెక్కినది. ఈరోజున వంటసంగతి మఱచిపోయినదా?”

“నాకేమి తెలియును. ఆమె ప్రొద్దుపొడువకుండగనేలేచి యక్కడక్కడనున్న సామగ్రిని సర్దుకొనుచున్నది. రెండుమూటలు కట్టినది. బిచానాకూడ సిద్ధమాయినది. ఎనిమిదిగంటల బండి మీద హరిపాలు వెళ్లిపోవునుకాంబోలు” అని దాసి పల్కినది. అనాథనాథునిభార్యకు నిన్నటివిషయమంతయు స్మృతికి వచ్చినది. ఆమె హృదయములో నశాంతి బయలుదేరి బిగ్గరగా “ఎట్లు పోవును? బాబుగారి యాజ్ఞను తీసికొన్నదా?

అక్కగారితో ముందు చెప్పినదా?" అన్నది.

"బాబుగారి సంగతి నాకు తెలియదు. చిన్నమ్మ! పెద్దమ్మ గారే ఈరోజు ప్రయాణమునకు చాల మంచిది. వెళ్లుమని చెప్పినదట" అన్నది.

"అట్లయిన నాకు తెలియదు. స్వర్ణమంజరినే యొనిమిది గంటలకు వంట చేయుమని చెప్పు" అని క్రోధమూర్తియై ఒక యంగవస్త్రము భుజముమీద వైచికొని, స్నానమునకు కొలకు గుంటవైపు చరచర వెడలిపోయినది.

"ఎవరితో చెప్పను? అప్పుడే పెద్దమ్మ గంగానది స్నానమునకు వెళ్లినది" అని పలికి దాసి తన పనిమీద వెడలిపోయినది.

కోపముతో బిరబిరా చెరువునకు వెడలిపోవుచున్న యామె చోరాలున వెనుకకు మరలినది. ఒడలు తెలియకుండ వచ్చిన యామె కోపమును 'ఆఫీసు' దొర మన్నించడని యామె సంపూర్తిగా నెరుంగును. అదియుగాక, దుర్గామణి ప్రయాణ సన్నాహముమీద నున్నది. స్వర్ణమంజరి గంగాస్నానార్థమై వెడలినది. ఇంక తానుకూడ నుపేక్షాభావము వహించిన వంట సిద్ధము కాకపోవుటయో లేక వంట సిద్ధము కాకపోవుటచే అనాథనాథుడు భోజనము చేయకుండ "ఆఫీసు"నకు వెడలుటయో జరగితీరును. ఇవి యన్నియు లోలోన వితర్కించుకొని సరాసరి దుర్గామణి గదివద్దకు నేగి నిలిచి క్రోధస్వరముతో

"వెడలిపోవుచున్నావు. అక్కా! చెడ్డదాన వనిపించుకొని వెళ్ళిపోవుట యేమంతభావ్యము" అన్నది.

తలవని తలంపుగా నీమె వచ్చుట, వచ్చి యెదుర్కొనుట చూచి దుర్గామణి యాశ్చర్యచకిత యయినది.

"మీరు హరిపాలు వెళ్ళుచున్నట్లు ఇంటిలో నెవరికిం దెలియదు. పెద్దక్క గంగాస్నానమునకు వెళ్ళి యింకను రాలేదు. నే నిప్పుడే లేచినాను. ఆయనకు భోజన మెట్లు చేసెదను" అన్నది.

"నమస్కారములు" అని అతులు వారిద్దరకు నమస్కరించి వరండాలోనికి వచ్చి నిలువంబడినాడు.

అనాథనాథుని భార్య వెనుదిరిగి చూచి "నీవా అతులు! ఇంత హఠాత్తుగా వచ్చినావేమి?" అన్నది.

అతులుకలకత్తానగరములోచదువుకొనుచున్నాడు.నిన్నసాయంకాల మతని కొక యుత్తరము వచ్చినది. దానిని చూచుకొని వెంటనే బయలుదేరి వచ్చినాడు. ఆ వచ్చుట వచ్చుట స్వగృహమునకయినను వెడలకుండ తిన్నగా నిచ్చటకు వచ్చినాడు. ఇటుల అతులు ఆకస్మికముగా వచ్చుట చూచి దుర్గామణి ఆశ్చర్యపడినది.

"అత్త, హరిపాలు వెళ్ళుచున్నదని దెలియుటచే తుదిసారి సందర్శించుదమని వచ్చినాను" అని దుర్గామణివైపు తిరిగి "హరిపాలా వెళ్ళునది? అది మలేరియాజ్వరములకు నివాసస్థలము. ఈ యాశ్వీజమాసప్రారంభములో హరిపాలు వెడల

మని యెవ్వరు చెప్పినారు? ఎవరు సలహా యిచ్చినారు? ఓహో—అప్పుడే మూటలు బిచానా సర్ది వేసినావు” అని నవ్వుచు నా గదివైపు తన దృష్టి సారించినాడు. ఆ గదిలో కన్నీరు మున్నీరుగా గొంతుచే జేవుకల్గిన రెండు కన్నులతనికి గోచరించినవి. ఆ బాష్పపూరిత నేత్రముల నుండి యొకానొక సందేహము విద్యుచ్ఛక్తివలె నతని దేహములోనికిఁ బ్రవేశించినది. ఆతఁడు స్తంభీభూతుఁడయి పోయినాడు.

“నీ కీవిషయ మెట్లు తెలిసినది? అతులు” అని అనాథనాథుని భార్య ప్రశ్నించినది. “ఏమిటి! నాకా! తెలియుటయా! ఓస్” అని యామెకు తగిన సమాధానము చెప్పినాడు.

ఆకస్మికముగా ఇంటివాకిట నిర్దేశింపబడని స్వనము వినఁబడినది. ఇంతలో స్వర్ణమంజరి కంఠస్వరము నతని వీనులలో శబ్దభేది బాణమువలెఁ జొచ్చినది. ఆమె గంగానదిలో స్నానముచేసి శుచియయి శాంతిగా నింటిలోనికిఁ బ్రవేశించి దాసిముఖమున సకలవిషయములను తెలిసికొని

“పుట్టించిన భగవంతుఁడు పెట్టకుండ నుండఁడు. రాతిలోని కప్పకుసహిత మాహార మిడుటలేదా? సర్వనాశన మెవ్వరు చేయగలరు? ధర్మసంసారములోనికి నధర్మ మెట్లు కాలిడి రాజ్యమేలును?” అని యనుకొనుచు గొణుగుకొనుచు తిన్నగా వారిదగ్గరకువచ్చి యొకపాత్రమును గడపమీఁదనుంచి నిలిచి “ఇదిగో! మీ యభిప్రాయము? అనాథనాథు డుపవాస

ముతో ఆఫీసుకు వెళ్లవలెనని, అక్కడనుండి సంజవేళ జ్వర బాధతో రావలయునని, జరిగినదానికూడ నీవలె సర్వనాశ నము కావలయునని నీ యుద్దేశము కాదా?” అని దుర్గామణి వైపు తీవ్రముగా చూచి పల్కెను.

దుర్గామణి మనస్సు కలగాపులగముచే గడగడ వడకుచు “మనస్సృష్ట దేవతాకాంక్షలలో కొరగి నొసగి ఎక్కడెక్కడి యగుచున్నవాని నెన్నటికిని, తుదకు పరమాత్మునందైక్యము నిట్టి ఘోరదురవస్థ వాటిల్లవలయునని ప్రార్థింతునా. నిన్ను నే నేమిచేసినాను, అక్కా! ఉదయాస్తమానము నన్నిట్టి పోటిమాటల నాడెదవు?” అన్నది.

స్వర్ణమంజరి చేతులు త్రిప్పుకొనుచు ముఖ మసహ్యముగ కుంచించి “అవును పాపము చిన్నబిడ్డవు. నేను చెప్పవలెను నీ కేమియు తెలియదు. పదమున్నరగంటల వేళ యయినది. ఇంత వఱకు నేనప్పుడైన పెట్టవయితివి. ఎనిమిదిగంటలకెల్ల వంట యగును? ఇప్పు డెవ్వరు వంట చేసెదరు?” అన్నది.

అతులు ఒక్కక్షణమాత్ర మాశ్చర్యచకితుఁడయినాఁడు. స్వర్ణ మంజరి గుణగణము లన్నియు నతనికి బాగుగాఁ దెలియును. అందుకని యెప్పుడు నామె నోటిలో నోరుపెట్టెడివాఁడు కాఁడు. కాని నేఁడు ఈవిషయమును భరించలేకపోయినాఁడు. ఆమెకు ప్రత్యుత్తరముగా “అత్తా! నిజమాడిన నిష్ఠూరము; మీకు కోపము. ఆమె దురదృష్టవశముచేత మీవద్దకువచ్చినదని బాగుగా తెలుఁగుదును. ఇరుగుపొరుగువారలకేగాక యూరి

వారింటికి తెలియును. కాని వెడలిపోయెడినను నేనైన నీహానిభాగినిని క్షమింపుము. ఇంక నీ శ్రీరంగనీతులు చాలిం పుము" అన్నాడు.

అతుల మాటలు నాలించి స్వర్ణమంజరి, అనాథనాథుని భార్య విస్మయపడినారు. ఎవ్వరును, అతుల బాంధవి యైన స్వర్ణమంజరి స్వప్నము తూలనాడునని తలంచలేదు. ఎవరి నోటినుండి యొక్కపల్లెత్తుమాటయయినను వెలువడినది కాదు. కొంతసేపటికి స్వర్ణమంజరి "కలకత్తానుండి సూతుడే కలహ మాడుటకు వచ్చినాడాయేమి? నిన్ను చూడుచున్న కొలది నాకు బాగనే కన్పించుచున్నది" అన్నది.

"మనతడెందుకు జగడమాడుటకువచ్చును, అక్కా! ఆతని యత్తవారి హరిపాలు వెళ్లుచున్నారని తెలియుటచే చివరిసారి చూచుటకు వచ్చినాడు" అని యనాథనాథునిభార్య పలికినది.

"ఆ! నిజమే!" అని స్వర్ణమంజరి యాశ్చర్యమునుసూచించినది.

"నిజమేఅక్కా! అప్పుడే నేననుకున్నాను. ఇంటిలోవారికే వీరు హరిపాలు వెళ్లుచున్నట్లు తెలియదే, కలకత్తాలోనున్న మీాయతులున కెట్లు తెలిసినదాయని ఊరిలోవారు వినుకొను చున్న మాటలు అసత్యములుకావుసుమ" అన్నది యనాథ నాథునిభార్య.

క్రోధోద్రేకమువలన హృదయము చలించుటచే నామె జ్ఞాన శూన్యయయిపోయినది. స్వర్ణమంజరి ఏదియో యుపద్రవము కలుగబోవునట్లు బిగ్గరగా

"అబ్బాయి! నీకంత విచారముగానుండి భరించలేకుండనుండి నట్లయిన కాబోవు అత్తగారిని హరిపాలుపంపుట యెందులకు, మాయింటికే తీసికొనివెళ్ళుము. మనగ్రామస్థులందఱు గొప్పయుత్సవముచేసెదరు" అన్నది.

ఆమాటలు శూలములయి అతనిమనస్సును బాధించినవి. "బాగున్నది. అత్తా! నీమాటలు నన్నెంతయు భయపెట్టవు. తాటాకుచప్పుళ్లకు కుందేళ్ళు బెదరిపోవునా? ఆమెకు మా యింటికివచ్చుట కెట్టియభ్యంతరములేనిచో నేను తీసికొనివెళ్ళుటకు సంసిద్ధుడను. మీయూరివారి దూషణభూషణాలు నే నేమాత్రము సరకుగొనను. తెలిసినదా" అన్నాడు.

అటులంబల్కి కొంతసేపటికి మాతృసమానులగు పెద్దలముందర తనయుద్దేశమును వెల్లడించినందులకు లోలోన సిగ్గుపడినాడు. అసహ్యించుకొన్నాడు. గాలిదుమారము రేగి యేవస్తువయిన పయికెగురగొట్టబడినట్లుగా అతనిఅకస్మికవాక్యములు వారిని బాధించినవి. వారు ఏమయిన మాట్లాడదలచుకొన్న నెవరి భావములను వారివారి మనస్సులలోననే యణచుకొన్నారు. అతను ఏమనితలంచినాడోగాని యచ్చటనుండి నిశ్శబ్దముగా వెడలిపోయినాడు.

బండివాడు బండిని తీసికొనివచ్చి "అమ్మా! వేళకావచ్చినది. సామాను లెక్కడనున్నవి? ఇప్పుడు స్టేషనునకు బయలుదేరక పోయిన బండిదొరకుట కష్టము" అని గదిలోనికిబోయి దుర్గామణి చూపించిన పెట్టెను దానిపైన బిచాణానుంచి

నెత్తినిడికొని తీసికొనిపోయి బండిలోనుంచినాడు. స్వర్ణమంజరి, యనాథనాథునిభార్య చరచరా నడచి యింటిలోనికి వెడలి పోయినారు.

దుర్గామణి "దుర్గా! దుర్గా!" అనుచు నింటికి తాళము వైచి కుమార్తెచేతిని బట్టుకొని నిశ్శబ్దముగా బయటికివచ్చి బండియెక్కినది. జ్ఞానద స్వప్రహాసినిదానివోలె తల్లియొడిలో మొగమునిడుకొని కూరుచున్నది.

బండి కదలుచుండగా నొకకాకి "కావు కావు" మనుచు నెదురుగావచ్చినది.

## ౫

పన్నెండు సంవత్సరములకు తిరిగి నేడు దుర్గామణి, హరిపాలులోనున్న పుట్టినింటికి వచ్చినది. ఆది శరత్కాలపు సంధ్య. ఆగ్నేయపు గాలి మందముగా నుండుటచేత పొగ పైకి వెడలకుండ నా గ్రామమున నన్ని దిక్కులకు వ్యాపించినది. అటుల నలముకొనియుండుట గ్రామవాసులకు చాల ననారోగ్యము. దుర్గామణి యా యింటిలో ప్రవేశించినంతమాత్రమున నామె హృదయాంతరములోనుండి యేదో భారము తగ్గినట్లుగా భావించుకొన్నది. ఆమె జననీజనకులు చాలకాలముక్రిందటనే పరలోకగతులయిరి. ఆ యింటిలో పెద్దన్నగారుమాత్ర మున్నాడు. శంభునాథునకు సర్వసాధారణముగా ప్రతిసాయంకాలము పాలా

జ్వరము వచ్చుచుండును. ఆ విషయ మతనికి బాగుగా తెలి యును. అందువలన నాతడు శయ్య్య పఱచుకొని కూర్చుని యున్నాడు. ఒక పురాతనమైన దుప్పటము నొకదానిని నఖ శిఖపర్యంతము కప్పుకొని ద్వారసీమువద్ద నేదియో శబ్దమువిన వచ్చుటచేత శయ్యనుండి లేచి పాదుకోళ్ళు దొడిగికొని వీధి ద్వారము చెంతకు వచ్చి

"దుర్గా! నీవా! ఎప్పుడు వచ్చినావు?" అన్నాడు.

దుర్గామణి గోలుగోలున ఏడ్చుచు దగ్గఱకు వెళ్ళి యన్న గారి పాదములకు నొరిగి నమస్కరించినది. జ్ఞానదకూడ ప్రణ మిల్లినది. శంభునాధు డామెకేసి చూచి

"మీ అమ్మాయినా! సంబంధ మెక్కడ చేసినావు?" అన్నాడు.

దుర్గామణి హీనస్వరముతో "ఎక్కడచేసినాను, అన్నా! ఇంక త్వరగా చేసివేసెదను" అన్నది.

"ఏమీ! ఇంకను వివాహము కాలేదా? ఇంతవయస్సు వచ్చి ననుకూడ వివాహము కాలేదా!" అన్నాడు.

చిరకాలమునకు చెల్లెలిని చూచినందులకు దయకల్గినది కాని జ్ఞానద కింకను వివాహముకాలేదను విషయము తెలియగనే తక్ష ణమే యా దయ యెట్లుపుట్టినదో యట్లే యంతరించిపోయినది. ఈ గ్రామములో నందఱు చెడ్డవాండ్రు—వీరికి తెలిసిన—, నేనుచెప్పునది యేమనగా, అమ్మాయిని వంటయింటిలోనిక, దేవునిగదిలోనికి వెళ్ళనీయకు. తెలిసినదా! ఈ దేశ మంత ఒకవెఱ్ఱి దేశము, ఇంత యసహ్యమైనదేశ మీప్రపంచ

కములో నెక్కడ నుండదు. బయట నిలిచియున్నారు, లోనికి రండు. ఇంతవయసుమీరిన బాలికను పినతండ్రి చెంత నగవిడిచి రాకపోయితివా? అట్లుచేసిన నీయిష్టము వచ్చినంత కాలమిక్కడ నుందువు. నీమనస్సంకటము తీరును. తెలిసినది కాదు— రండు లోనికిరండు. ఇక్కడకువచ్చి కాళ్లుచేతులు కడుగుకొనుడు—ఓయి! ఏమిచేయుచున్నావు లోపల" అనుచు శంభునాథుడు తిరిగి లోనికివెళ్లినాడు. అతనిని, దుర్గామణియు జానకియు ననుసరించినారు. అన్నపలికిన మాటల నాలించి దుర్గామణి యెంతయానందోత్సాహ పాలయినదో చెప్పలేము.

దుర్గామణి శంభునాథుని ప్రథమకళత్రమునే యెఱుగును కాని ద్వితీయభార్య నెఱుగదు. అన్నగారు, భార్య చనిపోయినతరువాత తిరిగి రెండవవివాహము చేసికొన్నాడని వినుటయేగాని యామె నెప్పుడు చూచియుండలేదు. ఈమె నల్లగా నుండును. దానికి సహాయము బక్కపలుచగాను పొడుగుగాను కూడ నుండును. మలేరియాజ్వరమువచ్చి మఱింత కాసనలుపెక్కిపోయినది. ఆమె మూడుదినములనుండి యింటిముంగిట ప్రోవుపెట్టిన పేడను ఈదినమున పిడకలనుజేసి గోడకు తట్టివైచి చేతులను కడుగుకొని దీపారాధన చేయుటకు సంసిద్ధముగా నున్నది. శంభునాథుడు పిలచిన పిలుపు విని సగముచేసినపని నక్కడ నగవిడిచి యెదుటగవచ్చి వారినందఱిని గాంచి యించుక చకితయయి యక్కడనే నిలిచిపోయినది. ఇంతలో వాడుక ప్రకారము శంభునాథునకు జ్వరమువచ్చినది. వణకుచు వణ

కుచు భార్యకు వీరిని పరిచయముగావించి లోనికి తీసికొని పొమ్మని చెప్పినాడు. ఈమె పేరు భామిని. జన్మస్థలము మిడ్నాపూరుజిల్లాలోని నొక కుగ్రామము. ఆమె మాట్లాడిన, కొంచెము విపరీతముగాను హాస్యముగాను నుండును. శంభునాధుడు వీరి బాంధవ్యమును తెలియజేసినపిమ్మట నొక్కపెట్టున నవ్వి యాడబిడ్డచేతిని పట్టుకొని వంటయింటిలోనికి తీసికొని పోయినది. గోడకు జేరగిల వేయబడియున్న పీటను వేసి కూర్చుండబెట్టినది. ఆమె విపరీతపునవ్వు, ఆమెచేష్టలు, ఆమె రూపము అంతయుచూచి దుర్గామణిమనస్సు నీరయిపోయినది. దుర్గామణి వచ్చునప్పుడు ఒకగిత్తాయిపాత్రము తీసికొనివచ్చుటచే నది వదినెగారియెదుటఁ బెట్టినది. అంతలో నెక్కడనుండి పసిగట్టినారోగాని ఆడుకొనుచు నాడుకొనుచున్న పిల్లలు గబగబ పరుగెత్తుకొనివచ్చి భామినిచుట్టు ఈగలవలె మూగినారు. ఒకరినొకరిని త్రోసికొనుచు, సవ్వరిచేయుచు నొకచిన్న సంత సాగించినారు. అప్పుడు భామిని యొకరికిసగము ఇంకొకరికి పావుసగము చిదిమిపెట్టి మిగిలిన యుపవురకు చెరియొకయుండ నిచ్చి మిగిలినవి త్వరగా పడకగదిలో వ్రేలుచున్న యుట్టిమీఁద దాచినది. పిల్లలు అమృతముదొరకినట్లుగా నొక్కసారి నోటిలో వేసికొని చేతులకంటియున్న పానకమును నాకికొనుచు నాడుకొనుటకు వెడలిపోయినారు.

దుర్గామణి యక్కడే పుట్టిపెరుగుటవలన నక్కడి యాచార వ్యవహారములను బాగుగా నెఱుఁగును గాని జ్ఞానమునకు

మాత్రము తోచుచున్నది పదిసంవత్సరముల ప్రాయముగల కుఱ్ఱ వాండ్రు కసమెులలతో నుండుటంజూడ సిగ్గుతో గూడిన సంభ్రమము కలిగినది. ఆడపిల్లలుకూడ నట్లే యున్నారు. నీచజాతి వారివలెనె ఎల్లవేళల నిట్టులయున్నారేమియని యామె భావించుకొన్నది.

జ్ఞానద యున్నది గ్రామమేయగుచును పట్టణములో నున్నట్లు వీధులు, దుకాణములు నున్నవి. ఇక్కడవలెనె మామిడి, నేరేడు వెదురుచెట్లు దట్టముగా పెరిగి చివరనొకదాని నొకటి పెనవై చికొని యంధకారబంధురముగా లేదు. పూవువాసన, గోనెసంచులవాసన లేగి గాలినంతయు నశుభ్రమొనర్చి నిశ్వాసప్రశ్వాసములకు చాలకష్టముగా నుండెడిదికాదు. ఇంత యసహ్యముగా నుండెడిదికాదు. ఇంకను చీకటిలేక లలముకొనలేదు. ఒక్క పోతుపక్షి ఇంటిముంగిటకువచ్చి "కూ" "కూ" యని కూయసాగినది. అంతలో నొకబాలుండు దానిని కొట్టుటకు రాతిని విసరినాడు. అది పరుగెత్తి పోయినది. నలుదిక్కుల నీలఘురుగులు, చిమ్మటలు భయంకరముగా ధ్వనిచేయ ప్రారంభించినవి. ఒకమొండిగోడమీదనున్న ప్రాచీనయున్న మోదుగవారిన కొమ్మనుండి యొకవికృతస్వరము హఠాత్తుగా వినవచ్చినది. ఎప్పుడు వినని యాయపూర్వశబ్దమును జ్ఞానద విని భయముతో నెమ్మది నెమ్మదిగా తల్లివద్దకుజేరి "అమ్మా! ఆధ్వనియేమిటి?" అన్నది. అది భావిని యాలకించి "అదియా? ముదురుతొండ" అన్నది.

జ్ఞానదకు ఆమెమాటలు సరిగా నర్థముకాకపోవుటచేత తెలిసి కొనవలయునను నుద్దేశముతో "ముదునుతొండయా—ఊసరి వెళ్లియా?" అన్నది.

భామిని "అదే. అవును. ఈపురుగు ఒకమహారాజును కలిచిన దని చెప్పుకొన్నారు. ఎక్కడచూచినను ప్రతిచెట్టుమీద నీపు రుగులే కాన్పించును" అన్నది.

ఆజవాబు విని జ్ఞాన తనతల్లి దెస యొకపరి దీనముగా చూచి నది. ఆమెమనస్సు ఎన్నియో విధముల పోయినది. ఆమెకెం తయో దుఃఖమువచ్చినది. కన్నులురెండును చెమ్మగిలిపోయి నవి. చివరకు ఆపుకొనలేక యొక్కసారి బావురుమని యేడ్చి వైచి తల్లితో "అమ్మా! ఇక్కడ ఉండవద్దు, వెడలిపోదము. ఒక్క నిముసమయిన నిచ్చట నిలువవద్దు. నాకు చాలభయ మగుచున్నది" అన్నది.

జ్ఞానద యేడుపుచూచి భామిని మహాశ్చర్యపడి "భయమెం దుకు? అవియన్నియు దేవతాస్వరూపములు. ఎవ్వారికి హానిచే యవు. ఏనాయో పూర్వకాలమున కలిచినను మనుష్యులుచావరు. దీనిసంగతి కేమిగాని, యిక్కడ భయపడవలసినది మన లే రియా జ్వరమునుగూర్చి. ఒక్కసారి వచ్చినట్లయిన బీదబంధు వులవలె విడిచిపెట్టదు. ప్రతి యినవదిరోజులకు మీమాను గారికి విడువకుండ వచ్చును. అందువలననే యాయనశరీరము చిక్కి శల్యమయిపోయినది. నాయుద్దేశము, మలేరియాజ్వర మొకరికివచ్చిన నింకొకరు పరిచర్యలు చేసికొనుటకు వీలులే

కుండ కొన్ని దినములలో గ్రామస్థులందరికి జ్వరము వచ్చు నేమో” అన్నది.

జ్ఞానద యీయూరికి బయలుదేరి వచ్చునప్పుడు అతులుపలికిన మాటల నన్నిటిని యావృత్తికిదెచ్చికొని యామాటలకు నీమాటలకును పోల్చి చూచికొన్నది.

ఆరాత్రి యామెకన్నులు కొంచెమయినను మూతపడలేదు. తల్లిహృదయములో మొగము నిడుకొని మాటిమాటికి నడుగ ప్రారంభించినది. జాగరముతోడనే తెల్లవారిపోయినది. ఆక్రొత్తస్థలములో ఆక్రొత్తవెలుగులో నామెకు నిమేషమాత్ర మేని యానందోదయము కాలేదు. ఆపాడుగాలి, ఆవాసన, ఆవెలుతురు ఆమె హృదయమును నిన్నటికంటె నెక్కువగా కలతపెట్ట సాగినవి.

ఆయూరిలోవారందరు వయసుమీరినకన్యను చూచి ఆశ్చర్యపడి లోలోన గుసగుసలాడసాగినారు. బంగాళాదేశములో నాడవారి వయస్సు సరిగానుండదు. అదియందరకు తెలిసిన విషయమే. తల్లిదండ్రులను వారియమ్మాయిల వయస్సును గూర్చి ప్రశ్నించిన నొకటిరెండు సంవత్సరములు మిగిలించుకొని చెప్పెదరు. దానిలోని రహస్యమిది. దుర్గామణి తన కూతురివయస్సు నిజముగాపదమూడు సంవత్సరములని చెప్పినప్పుడు జానపదులు సులభముగా పదిహేను సంవత్సరములు దాటి యుండవచ్చునని సిద్ధాంతీకరించుకొన్నారు. సాధారణముగా నేకమాత్రసంతానమయిన తల్లిదండ్రుల భోజనవేళ

వారివద్ద కూర్చుండబెట్టికొని వారు తినుచున్నదానిలో సగము పెట్టి బలవంతముగా తినిపించుట వాడుక. అంత గారాబముగా పెరిగిన పిల్లలు సహజముగ పుష్టిగా పెరుగుదురు. జ్ఞానద కూడ నట్టిది. ఆమెకు సరిగ పదమూడువత్సరముల ప్రాయమున్నప్పటికి పుష్టిగా నుండుటవలన పదిహేనువత్సరములున్నట్లు గోచరించును. కొంతకాలము గడచినతరువాత నేదో యిష్టాగోష్ఠి జరుగుచుండు మాటలసందర్భమున శంభునాథుడు ఇల్లాలితో "ఎదిగినపిల్ల యింటిలో నుండుటచేత నా మొగమును గ్రామవాసులకు చూపించుటకు చెల్లుటలేదు. నే నన్నివిధముల తగిన మంచిసంబంధ మొకటి వెదకినాను" అన్నాడు.

"సంబంధము కుదిరియేయున్నది. అల్లుడు చాలమంచివాడు, చదువుకొన్నవాడు. అతనికితప్ప జ్ఞానను నింకెవరికిచ్చియు పెండ్లిచేయను" అన్నది దుర్గామణి.

"అబ్బాయి మంచిదే. కాని నేను చెప్పిన పెళ్లికుమారుడు చాల భాగ్యవంతుడు. చాల మంచివాడని చెప్పుటకు సంశయ పడనవసరములేదు. ఇరువది, ఇరువదొకటి యెకరముల పొలము, చెఱువు, తోట, గాదెలనిండ ధాన్యము నిలువ. ఇంకొకవిషయము: చదువుట వ్రాయుటకూడ నేర్చినాడు; ఈ యూరిలో మా కెవ్వరికి రాదు" అన్నాడు. శంభునాథుడు చెప్పినది పూర్తిచేయనీయకుండగనే దుర్గామణి మధ్య నడ్డమువచ్చి

"అన్నా! ఎందు కీకంఠశోష. సంబంధము నిశ్చయమాయి
పోయినది. వచ్చేమ సంవత్సరములో ముహూర్తము నిశ్చ
యించెను" అన్నది.

"అది నాయుద్దేశము లెమ్ము. అంత యాలస్యమెందుకు, రాబో
వు నవంబరు నెలలో నెందుకు ముహూర్తము నిశ్చయించ
రాదు? చాలబాగుండును" అన్నాడు.

దుర్గామణి యతనితో వాదులాడుట నిరర్థకమనుకొని, యేదో
మోపని గల్పించుకొని లోనికి వెళ్ళిపోయినది.

శంభునాథుడు నిశ్చయించిన సంబంధముగురించి క్రమక్రమ
ముగా దెలియవచ్చినది. శంభునాథుడు నిశ్చయించిన పెండ్లి
కొడుకు యతని స్నేహితుకళత్రముయొక్క తమ్ముడు. ఇతని
ప్రథమభార్య చనిపోయిన పిమ్మట నాతడు ఆరు నెలలవఱకు
నిల్లుపట్టినాడుకాడు. ఊరిలోవా రితనికి పునర్వివాహము
జరిగకున్న ఆతనిబ్రదుకు పాటగలియునని తలంచి యెటు
లైన సంబంధము నిశ్చయింప నాలోచించుచుండిరి. ఇం
కొక విశేషము: ఆతనికి ప్రథమభార్యవలన నిద్దరు బిడ్డలు
గలిగిరి. వారిని పోషించుటకు, సంసారవ్యవహారములు చక్క
బెట్టుకొనుటకు నొక యెదిగిన బాలిక యాతనికి ముఖ్యావ
సరము. ఈ సంబంధము దుర్గామణి కనిష్టమైనను ఆ మంచి
పెండ్లికొడుకొక రోజున నకస్మాత్తుగా వచ్చి జ్ఞానదను చూచి
నాడు. చూచినప్పటినుండియు నొక్కమాటైన మాట్లాడ
కుండ వివాహముచేసికొనుటకు నొప్పుకున్నాడు. కనుక శం

భునాథుని హృదయములో దుర్గామణిపై నెదుగుచున్న ... లేశమును గ్రహించి దానిస్థానమున కాశీక్షేత్రము నెంచుకొన్నది. ఒక రోజున శంభునాథుడు, ప్రియనాథుడు చనిపోయినప్పటినుండి దుర్గామణియొక్క వ్యవహారములను చక్కగా గ్రహించుచు యజమానురాలి తానేయనియు నతడు ఇచ్ఛాపథి ననుసరించెదననియు, అవసరమని తోచినయెడల దుర్గామణి కష్టము లేకపోయినను, నవంబరు నెలలో జ్ఞానదకు వివాహము చేసివైచెదననియు స్పష్టముగా చెప్పివైచినాడు.

దుర్గామణి, తనయన్నగారి వాగ్దానమునకు తగిన బాధము లేదని నెమ్మదిగ కుమారికయున్న గదిలోనికిబోయి యామె పలికినపలుకులువినినదని జ్ఞానద ముఖలక్షణములనుచూచి గ్రహించుకొన్నది. జ్ఞానద కన్నులు జేవురించియుండుట చూచి యింతవఱకు నేడ్చినదని భావించి దుర్గామణి తనకుమార్తెను హృదయమునకు హత్తుకొని, “అమ్మా! నేను బ్రతికియుండగా నీకు భయమేమియులేదు” అన్నది. అట్టిధైర్యముతో దుర్గామణి పైకిచెప్పినదిగాని లోలోన యామెయును భయముచేత దహించుకొని పోవుచున్నది. ఆ యూరిలో నొకదరిద్రాచారముగలదు. తల్లిదండ్రుల కనిష్టమయినను పిల్లలను దొంగతనముగ దీసికొనిపోయి బలవంతముగా వివాహము చేసికొనెదరు. ఆమె యాగ్రామనివాసిని యగుటచే నాసంగతి పూర్తిగా తెలియును. తల్లిహృదయములో మొగము పెట్టుకొని పవమానకంపితపత్రమువోలె వడకుచు జ్ఞానద బిగ్గరగా ఏడ్వ

దొడగినది. దుర్గామణి తనకూతురుమోము నెత్తి కన్నీళ్లను వస్త్రాంచలములఁ దుడిచి కపోలములను నిమిరినది. ఒడలు వెచ్చగానున్నది. జ్వరమువచ్చినదని భావించి, తెలిసికొనవలె యునని "ఎప్పుడు జ్వరమువచ్చినది?" అన్నది.

"నిన్న రాత్రి" అని జానకి హీనస్వరముతో పలికినది.

"అప్పుడే ఎందుకు చెప్పకపోతివి? ఈ కాలములో మలేరి యాజ్వరములు విశేషము" అన్నది.

జానకి తలవంచుకొని ప్రత్యుత్తరము నొసఁగినదికాదు.

అన్నగారి భార్యతో, దుర్గామణి యెప్పుడు కయ్యమునకు కాలు చాచెడిదికాదు. కాని ఆమె వికారపు నవ్వు, ఆమె మూపు చూచుచున్నకొలఁది క్రోధముతో ఆమె హృదయము రగులుకొనిపోయెడిది. ఆమె కర్కశ కంఠస్వరము వినుచున్నకొలది యామె ఎక్కువగా నసహ్యించుకొనసాగినది. భామినిగ్రామము మిడ్నపూరుజిల్లా. ఆ జిల్లావారందఱు సంతియే. సహజముగా వారి కంఠస్వరము కొంచెము మోటుగా నుండును. ఆ యూరిలోనా దెవ్వరయిన భామిని యూరుపేరు తలపెట్టినట్లయిన వారిమీఁదకు నొడలు విఱుచుకొనిపడిపోయెడిది. ఈమె యా ప్రాంతమునందు "యుద్ధవిశారద"యని బిరుదము గడించినది. కాని దుర్గామణి, యామెవద్ద నొక సుగుణము కనిపెట్టినది. ఆమె కేమియుతో వక కల్పించుకొని కలహించు స్వభావముగలదిమాత్రము కాదు. ఆమెకు నద్దు ... వనుండిన నంతటి మంచిమనస్సుగల స్త్రీ యింక యుం

డదు. బిడ్డలను చూచుకొనుట, సంసారము సవరించుకొనుట తప్ప నామె యితరవిషయము లందేమియు జోక్యము కలిగించుకొనదు. వినిపించికొనదు.

దుర్గామణి వచ్చిన మొదటిదినములలో భామినికి వంటలో సహాయము చేయబోయినది కాని యామె స్పష్టముగా నిట్లు చెప్పినది.

"మీరు రెండురోజులుండి వెళ్లుటకు వచ్చినారు వదినె! మీ రేమియు పనిచేయవద్దు. వంటపనులు, ఇంటిపనులు, స్వయముగా చక్కబెట్టుకొందును."

అందువల్ల దుర్గామణికి నేమియు పనులు లేకపోవుటవలన నిశ్చింతగ కూరుచున్నది.

ఈ రోజున దుర్గామణి కొంచెమాలస్యముగా లేచినది. గది గుమ్మమువద్దకు వచ్చి భామినిసహజకంఠస్వరముతో

"ఈ రోజున భోజనము చేయదలచుకొనలేదా, వదినె ఎల్లప్పుడు వంటయింటిలో పడియుండుటకు నాకింకేమియు పనులు లేవా?" అన్నది.

దుర్గామణి ప్రక్కమీదనుండియే మొగము పైకెత్తి "వదినె అమ్మాయికి ఎంతజ్వరము వచ్చినదను కొన్నావు! నీవుపోయి భోజనముచేసి రమ్మా. నే నీదినమున భోజనము చేయను' అన్నది.

"కూతురు జ్వరమునకు, నీవు భోజనము చేయకుండనుండటకుగల సంబంధమేమి? జ్వరమెవ్వరికి వచ్చుటలేదు? నీవు

టంగు చాలబాగున్నవి" అన్నది.

"నాకు భోజనము సహించదు. కుటుంబు సంతసలేకుండ నాకు భోజనము సహించదు" అన్నది.

"మీకంతా విచిత్రమే." అనుకొనుచు వెడలిపోయినది భానుని. వంటయింటిలో కి రోగి యొక్క సమీపమునకు మరలవచ్చి "జ్వరమువచ్చిన వైద్యుడిని పిలిపించెను. ఆయన మలేరియా జ్వరమునకు, భోజనము చేయకపోవుటకు గల సంబంధమేమి? మాయింటిలో వేళాలకు సత్యపథ్యము కాచినను ఒక్కరోజైన నుపవాసము చేయుట మానుకొనలేదు" అని చెప్పి తన పనిమీదకు తాను వెడలిపోయినది.

మధ్యాహ్నము నుండి నాటకరత్నములో బోసికొని జ్ఞానదీపము కురియుచున్న గదిలోనికివచ్చి "ప్రియా! ఈనడుము త్రాగు. జావ కాయుచున్నాను, ఆయినతోటి నాకు త్రాగుమువుగాని" అన్నది. జ్ఞానునకు భానుపుమాట యనిన చాలాభయము. అందువలన నేమియు మాటాడకుండ తెచ్చి సగము ముందుత్రాగి మోకాలిపైవచ్చుటచే మిగిలినది గ్రక్కవేసెను. ఆ సమయములో మద్గ్రామణి యక్కడలేదు. ఆ శబ్దమువిని లోనికివచ్చి మద్గ్రామణి సంగతియంతయు తెలిసికొని నిశ్శబ్దముగా గుమ్మమువద్ద నిలుచుండబడియున్నది. జ్ఞానపరిమళమును చూచి భానునికి కోపమువచ్చినది.

పెండ్లియైనవచ్చిన మొట్టమొదటిదినముల భానుడు పలికిన వచనములు జ్ఞానునకు స్మృతికి వచ్చినవి.

"ఈ గ్రామములో పాములుకుట్టి చచ్చిపోయెడివారికంటె మలేరియాజ్వరము వచ్చి వచ్చిపోవుట విశేషము. ఇటువంటి జ్వరమువచ్చిన నెమ్మదిగ నెమ్మదిగా ప్రాణములు తీయునంతకు విడువదు"

ఈ పలుకులన్నియు నాలస్యముగాకుండ ప్రమాణమునకు వచ్చినవి. కొన్నిదినములకు రోగి యెక్కువగుటచే జ్ఞానద మరణశయ్యమీఁద నున్నది.

అది కార్తీకమాసము. దుర్గామణి జ్ఞానద యున్న గదిలోనికి అడుగుపెట్టి యాశ్చర్యపడినది. భామిని, జ్ఞానద శిరస్సుప్రక్క కూరుచుండి ఫాలభాగమును, తలను నిమురుచున్నది. ఆమెకు సంసారబాధ యెక్కువ. దానిని నిర్వర్తించుటకే కాలము సరిపోవునుగాని తనబిడ్డలకైన తగినపరిచర్యలు చేసికొనుటకు వీలుండదు. అన్నిపనులను దిద్దుకొని ఇతరబిడ్డలకు పరిచర్యచేయుటచూడ దుర్గామణికి ప్రకృతివిరుద్ధముగా దోఁచినది. ఆశ్చర్యపడి యామె యాలోచించుకొన ప్రారంభించినది. ఆమె తమ్ముని వివాహప్రస్తావన స్మరణకు వచ్చి నిలువు నిలువెల్ల కంటకితమయినట్లయిపోయినది. తన తమ్మునికి జ్ఞానదనిచ్చి వివాహముచేసెదరని తెలియుటచే జ్ఞానదకు నుపచర్యలుచేయుట కిసుమంతయేని సందేహించుట లేదని యామె తలంచినది. అసలు శంభునాథుని కీవిషయమైయామెయే పురికొల్పినదని దుర్గామణి మొదటనే గ్రహించినది. ఇటువంటివిషయములలో నీటిమీఁదజాడలు తీయగలదు. భామిని

కొంచెము సేపటికి నెమ్మదిగా

"తారకేశ్వరములో నాడి తెలిసిన డాక్టరున్నారు. మీ యన్న గారితో చెప్పినాను తీసికొనిరమ్మని. జ్వరము దినదినమునకు హెచ్చిపోవుచున్నదిగాని తగ్గుబాటలేమియు గాన్పించుటలేదు. ఇదియేమో బాగుగాలేదు. నా మనస్సులో దిగులుగానున్నది" అన్నది.

దుర్గామణి యవ్యక్తస్వరముతో నేదియో యన్నదిగాని యది యేమని వినిపించలేదు. ఆ తేనెపూసిన మాటలు మండుచున్న హృదయమునకు శాంతిని కలిగింపలేక పోయినవి.

కొంతసేపటికి భామిని యేదియో పనిమీద లోనికి వెడలిపోయెను. శ్యామల తలగడక్రిందనున్న ఒకయుత్తరమును తీసి "అమ్మా! ఉత్తరమువచ్చినది" అనుచుం దల్లిచేతి కొసంగినది. "ఏదీ! ఏదీ! చూడనిమ్మా" అని ఆత్రముతో కూతురుచేతి నుండి తీసికొన్నది. ఆ యుత్తరము చేతిలో నుంచుకొని యెందుకో చదువకుండ నూరకొన్నది. చదువ మనుకొన్నదిగాని మూసివేసినది. కుమార్తెకు వచ్చిన యుత్తరము తానుచదువుట భావ్యముగాదనుకొన్నది. కూతురు స్వయముగా చదువుమని చేతికొసంగి నప్పుడు చదువవచ్చుననుకొన్నదిగాని యడిగి తెలిసికొన్న సంశయనివృత్తి యగునని మృదుస్వరముతో, "అతులు, ఏమని వ్రాసినాడు?" అన్నది.

శ్యామల యా ప్రశ్నకు జవాబుగా మంచముమీది ప్రక్కకు [illegible] పడుకొని క్లుప్తముగా "మన మన లిక్కడకు వచ్చుట

భావ్యముకాదు" అన్నది.

లేఖలోని కొందుమాటలు విని తల్లికన్నులు చెమ్మగిల్లినవి. మాటి మాటికి "ఇక్కడకువచ్చుట మంచిపనికాదు" అనుమాటలు నావృత్తికి తెచ్చుకొన్నది. ఆతనిని తలంచికొని మనస్సులో నేమేమియో దీవనలు దీవించినది.

మగ్గామణి హృదయమున మాతృప్రేమ పొంగి పొరలుచుండెను "అభిమానము ఒకవంక—మనశ్శాంతిక బాధ యొకవంక అమ్మా యిని పీడించుచున్నవి. ఏమియును తోచక ఈ కొంటిమనస్య సాగులాడుచున్నది. ఇక్కడకు వచ్చినతరువాత స్వాభావిక జ్వరము వచ్చినది. అందువలననే అతులునకు కోపమువచ్చినది. మేము వచ్చునప్పుడు "మీరు గంగాయాత్రకు వెళ్లుచున్నా రని తెలియుటచే తుదిసారి దర్శించుటకు కలకత్తానుండి వచ్చినాను" అన్నాడు. అదిసత్యము. నేను నా యిష్టము వచ్చి నట్లు చేయవచ్చునుగాని అమ్మాయి యతనిష్టము లేకుండ నిక్కడకు వచ్చుట యుచితముకాదు. ఎన్నికష్టనిష్ఠూరములు వైనను సహించి యక్కడనే యుండవలసినది" అని లోలోన తలంచుకొని చేతిలోనున్న యుత్తరము నటునిటు త్రిప్పుచు విస్మృతికుహరములోనున్న విషయముల నన్నిటిని జ్ఞాప నకుం దెచ్చికొన్నది.

ప్రియనాధుని మరణశయ్యచెంత అతులుచేసిన ప్రతిన—రాజు లజత బహుమతి—ప్రసాదము తీసికొనివచ్చుట—ఈయూరికి వచ్చునప్పుడు వానిని వెనుకవేసికొని స్వాంతయత్తగారితో

కలహించుట-ఈ విషయములన్నియు లోకమునకు తెలియును. ఆతనికి, తల్లికి తెలియును. వీరు హారిసాలు వెడలుచున్నప్పుడు కలకత్తానుండి యతులు అత్తను జ్ఞానదను చూచుటకు వచ్చుటయుం దెలియును. ఇవియన్నియును దలంచుకొని యామె మాతృహృదయము గర్వముతో ఆనందముతో పొంగి యుప్పొంగిపోయినది.

"నల్లనిపిల్లా-అందఱు మా నల్లనిపిల్లనే గౌరవించి యాదరించెడి కాలము రాకమానదు. కోకిల నల్లనిదే, భ్రమరము నల్లనిదే" అని మనస్సులో ననుకొని,

"జ్ఞానదా! ఇప్పుడు నీ శరీరములో నెట్లున్నది?"

"నెమ్మదిగనే యున్నది, అమ్మా."

"అయిన, ఈ యుత్తరములో నన్ను గూర్చి యేమయిన వ్రాసినాడా? అతులు"

"చదువుకొనరాదా?"

పాలుపొంగుచున్నట్లు పొంగుచున్న కౌతూహలము నణచుకొనలేకపోయినది దుర్గామణి. వేగముగ నగ్గరనున్న కిటికీవద్దకేగి కాగితపు మడతను విప్పినది. పెద్దకాగితము మధ్యను లెక్కకు నాలుగు పంక్తులు మాత్ర మున్నవి. కూతురు, ఒక యుత్తరమిచ్చుటకుబదు లింకొకయుత్తర మిచ్చినదేమో యని యనుకొన్నది. ఆత్రముతో "శ్రీచరణపద్మములకు" అని చదివి లోలోపల నవ్వుకొని "యిందుకా నాకుచదువుటకొసంగినది. ఇది నాకు వ్రాసినయుత్తరము" అని యామె యుత్త

రను పూర్తిగా చదివినది.

"నేను మీకు వెళ్లునప్పుడు హరిపాలు మలేరియాకు కాణాచి యని చెప్పినాను. జ్ఞానదకు జ్వరమువచ్చినదని తెలిసి నేను చాలవిచారించినాను. ఆశతో నుండవలసినది. శీఘ్రముగా ఆరోగ్యము కలుగునని భావించుచున్నాను. ఇక్కడ మేము సుఖముగనున్నాము. నా నమస్కారములు"

దుర్గామణి కుమార్తె నేదో యడుగునని యనుకొన్నది గాని మరల నెందులకో యూరకొన్నది. తెలిసికొనవలయునని కుతూహలము ఆమెను చాలబాధించుచున్నది. ఆమె నెమ్మదిగా కూతురు తలప్రక్క కూర్చుని చాలకాలమునుండి సంస్కారము లేక పోవుటచే చిక్కులుపడియున్న శిరోజములను గోటికొనలతో నెమ్మదిగ చిక్కులు దీయుచు "అమ్మా! నీ యుత్తరములో నేమయినను కోపముగా వ్రాసినాడా యేమి? అతులు" అన్నది.

జ్ఞానద నవ్వుచు నెమ్మదిగ "నాకుత్తర మెక్కడిది, అమ్మా! నీకే యుత్తరము వచ్చినది" అన్నది.

దుర్గామణి నవ్వుచు "నేను నీ యుత్తరము చూడనులే. విని సంతోషించెదను. నీ మీద కోపముగా నున్నాడని తలచెదను" అన్నది.

"లేదు, అమ్మా! ఈ యుత్తరముతో నింకొక యుత్తరము రాలేదు. ఈ యుత్తరమే వచ్చినది" అని ప్రక్కకొరిగి పడుకొన్నది.

"అట్లయిన ఈ రెండుమాటలే వ్రాసినాడా! ఇంకేమి విశేష

ములు వ్రాయుటకు లేవు కాబోలు" అని దుర్గామణి స్తబ్ధయయిపోయినది. తలనిముఁచుచు చిక్కుదీయుచు చిక్కుదీయుచున్న వ్రేళులుకూడ నాకస్మికముగా నాగిపోయినవి. ఆమె హృదయమందిరములో నొకయద్భుతశక్తి ప్రవేశించినది. ఎన్నెన్నియో భావనాపరంపర లామె హృదయవీధినుండి యొకటి వెంబడి యొకటి నిశ్శబ్దముగా గడచిపోయినవి.

వారిరోజు లీ విధముగా గడచిపోవుచున్నవి.

౬

మార్గశిరము ప్రవేశించినది. శీతగాలులు వీచుట ప్రారంభించినవి.

దుర్గామణి చిన్ననాటి చెలికత్తె యత్తవారింటనుండి పుట్టింటికి వచ్చినది. ఆమెను చూచివచ్చె నని జ్ఞానకుకు కొంచెము స్థిమితముగా నుండుటచే దుర్గామణి బయలుదేరినది. మార్గములో "పోస్టుజవాను" కానిపించినాడు. దుర్గామణి యతనిని బిలిచి యాతురతో,

"దాసూ! నా పేరున నేమయిన ఉత్తరములు వచ్చినవా?" అన్నది.

"ఉత్తరములు రాలేదు. వచ్చిన నేను తీసికొనివచ్చి యీయనా?" అని నవ్వుచు నతఁడు పలికినాడు.

దుర్గామణి సందిగ్ధస్వరముతో "నాకు లేకపోయిన నాకూ తురు జ్ఞానదాదేవి పేరనయిన నుత్తరములు రాలేదా ?" అన్నది.

"ఉత్తరములు వచ్చిన నేనంగచేయ సమ్మా, తల్లీ !" అన్నాడు.

"అది కాదు, దాసూ ! నీసంచిలో నేమూలనయిన పడి యుండవచ్చును. ఒకసారి చూడుము. ఈపదికి రావలసిన దే. ఒకటి గాదు మూ డుత్తరములు వ్రాసినాను. జబాబు లేదు. నూఅతులు అ బవంటివా ను కాదు" అన్న ది.

దాసు సంచిలో చూడకుండగనే "లేదు. అమ్మా నాకు తెలియును. వచ్చిన నిచ్చేకను" అని వెళ్ళిపోఁబోయినాడు, కాని దుర్గామణి అడ్డమువచ్చి "ఓయి దాసు ! నీ చేతిలో లేకపోవచ్చును. పోస్టాఫీసులో నున్నదేమో. పోస్టు మేష్టరు నకు మాపేరు తెలియదు కనుక బల్లప్రక్కనున్న కాగితపు బుట్టలో పడవేయును. దానిలో నుండియుండును. నీవు చూచియుండవు. నాకు ఈయూరివా రందఱు చిరపరిచి తులు. నే నక్కడికి వెళ్ళి వెదకి తెచ్చికొననా ?" అన్నది.

ఆమె వ్యాకులతను చూచి దాసు సమయోచితముగా నన్నాడు.

"మీరు వెళ్ళి తెచ్చికొనవచ్చును, గా ంభము లేదు. నేను వెదకినాను. సరే లెండి, నేనక్కడకు . ం వెదకి, యుండిన పక్షమున తీసికొనివచ్చెదను" అని కాలము వృథా

యగుటచే వడివడిగ నడచి వెడలిపోయినాడు.

దుర్గ నడచుచు కాళీచరణపద్మములకు నమస్కరించి, విశ్వ సౌభాగ్యమును కొనియాడి మనస్సులో "ఓదుర్గా! ఓకాళి! ఒక్కయుత్తరమయినను దొరకునట్లు చేయుము" అనుకొన్నది. "జ్ఞానమె కింతజబ్బువచ్చినదని తెలిసికూడ నుత్తరముల్రాయ కుండనుండునా అతులు? నాకు విశ్వాసములేదు. ఆతను తప్ప కుండ వ్రాసియుండును కాని యది యెక్కడో తప్పిపోయి యుండును" అని యూహించుకొన్నది.

అయ్యో! ఏమి మానవుల పిపాస. సంభవములును నసంభవము లును కల్పనలతో నికల్పనలతో నూహించుకొని సంతోషిం చెదరు. దుర్గారాణి, యొక్కపరియయిన అతులుహృదయము కాలప్రవాహకమునందున నీమధ్య మారిపోయియుండునేమో యని తలంచలేదు. ఆభావ మొక్కసారియయిన నామె హృదయములో తొలకరించలేదు. ఒకప్పుడు అతులు హృద యములో సంపూర్ణముగా నాటుకొనిన నాశాలతికి సమ యమునకు వాసింపనుండెను, గాని యది సమయముగాని సమయమందున చివురొత్తుటచేతనో మరియేమిచేతనో కాని కుసుమించుటపాటుకాలములో నాశాప్రసూనవాసన నిర్జనవనీ ప్రాంతముల నెగసిపోయినది.

ఎన్నియో విగుర్ధశక్తి లతనిహృదంతరములో ప్రవేశించి ముహూర్తమాత్రములో నతనికాంక్ష తుదిముట్ట నశియింప జేసినవి. మానవు డెంతయంధుడో!

చెలికత్తెను చూచి తిరిగి యింటికివచ్చి దుర్గామణి తిన్నగా కూతురుగదిలో సడుగుపెట్టియునడుగుపెట్టగనే "జ్ఞానదా! దాసు ఏదయిన నుత్తరము తెచ్చియిచ్చినాడా?" అని ప్రశ్నించినది. "లేదు, అమ్మా!" అని నెమ్మదిగా ప్రత్యుత్తరమొసంగినది జ్ఞానద. మూఁడులేఖలువ్రాసి నేటికి రెండునెలలు దాటినవి. ఇంకను ప్రత్యుత్తరములేదు. దుర్గామణి సంశయముతో, కోపముతో "నీవు నిద్రబోయియుందువు. దాసు ఉత్తరము పట్టుకొని వచ్చి నీవు కనఁబడకుండనుండుటచే వెనుకకు వెళ్లిపోయియుండును. ఆసమయమున నే నింటిలోలేను. నీ వేమివంటిదానవో కాని యొక్కదినమయిన పగలు నిదురబోకుండ నుండలేవుకాఁబోలు" అని చివ్వున నటనుండి వెడలిపోయినది. జ్ఞానద మాఱుజవాబీయకుండ నూరకొన్నది. పాపము నిజముగా జ్ఞానద నిదురబోలేదు. తల్లితో తర్కించుచుట న్యాయముకాదని మౌనమునవహించినది. ఎప్పుడయిన తల్లి ప్రశ్న వేసిన దాని కిటులె ఒక్కమాటగా జవాబిచ్చెడిది. తల్లి వెళ్ళిపోయెడిది. ఈమె సిగ్గుచేతనో మఱియెందుచేతనో భూమిలోనికి క్రుంగిపోయెడిది. దుర్గామణి క్షణము వీధిద్వారబంధముమీఁద కూర్చుండి "దాసు పోస్టాఫీసులో ఉత్తరము వెదకి తీసికొనివచ్చి యిచ్చెదనని చెప్పినాఁడు" అన్నది. అతులు తప్పక తనయుత్తరములకు ప్రత్యుత్తరము నిచ్చినాడని, దాసు వెదకి తీసికొనివచ్చియిచ్చునని నామె కృతనిశ్చయము. కూతురు తల్లిమాటలకు ప్రత్యుత్తరమీయక మూసి

పోయినదుప్పటములో తననగనను దాచికొన్నది. కాని దుర్గామణి పదేపదే యేదియో గొణుగుకొనుట మానలేదు. తుట్టతుదకు పోస్టాఫీసునకు తన యన్నగారికుమారుని పంపించి యుత్తరములు రాలేదనియు, దాసు ఇంటికి రాలేదనియు తెలిసికొన్నది.

ఆమెకు ఉత్తర మెప్పుడు వచ్చు నెప్పుడు వచ్చునని యొక్కటే కలవరింపు. అహోరాత్రము లామె ముండ్లపడక మీదనున్నట్లున్నది. కంటిమీద రెప్పవేయుటలేదు. ఆమె హృదయము పట్టలేక చివరకు అతులుయొక్క తల్లికి ఉత్తరము వ్రాసినది. ఆమె సంక్షేపముగా ప్రత్యుత్తర మొసఁగినది. అతులు కలకత్తాలో చదువుకొనుచున్నాడని; బద్ధకము వలన అతులు వారికి వ్రాయుట నాలస్యముచేసి యుండవచ్చునని వ్రాసినది.

మార్గశిరము గడచినది. పుష్యమికూడ వచ్చి వెడలి పోయినది. కాని అతులువద్దనుండి యుత్తరము రాలేదు. మాఘమాసములో జ్ఞానదకు కొంచెము స్వస్థతించినదిగాని దుర్గామణి హృదయమునకు శాంతి మాత్రము లేదు. చేయిపెట్టి కలచిన ట్లామెమనస్సు బాధపడుచున్నది. ఈయశాంతితో సహస్రశలు నిద్రాహారములు లేక పోవుటవలన నామె యారోగ్యము చెడినది.

ఎవరిస్తే నాశలు నిలుపుకొని యాశాసౌధములను కల్పించుకొనుచున్నదో వా రామెకు ప్రత్యుత్తరము వ్రాయక నిర్లక్ష్య

ముగ్గా నుండుట చూచి, యామె భరించలేకపోయినది. ఇదియు గాక భావినిపై గల్గిన విద్వేష మంతకంతకు హెచ్చు పెరిగి పోవుచున్నది కాని తగ్గుటలేదు. ఆమె నెప్పుడు నసహ్యాభావముతో చూడఁదొడఁగినది. ఆమెను “కోడలి దెయ్య”మని, “తాటక” అని మూతిసేగలతో పిలువసాగినది. ఆమె హృదయము నలుపుకొన్న నిఘృణాభావమున కావలిసీను లేదు. దీనికి ముఖ్యకారణ మొకటి కలదు—ఆ “కోడలి” జ్ఞానమను సహజభావమున మనసారా ప్రేమతో చూచెడిది. ఆదరించుటలోను, ఆపరిచర్యలు చేయుటలోను నేదియో యొక స్వార్థపరమైన కోరికయున్నదని గ్రహించిన దుర్గామణి యొక్క హృదయము విషజ్వాలలతో జ్వలింపసాగినది. ఇట్టి వంటియుద్రేకము భరింప శక్తి గలదియేగాని రోగపీడితయగుట చేత దుర్గామణి వీటి నెమ్మాత్రము సహించి భరించలేక అల్లాడిపోసాగినది.

మాఘమాసపు శుభదినములలో దుర్గామణికి చచ్చిపోవు నంత జబ్బుచేసినది. జ్ఞానమ వెక్కివెక్కి యేడ్చుచు “అమ్మా! ఇప్పుడయిన నింటికి వెళ్ళిపోవుదము. మన యింటికి వెళ్లిన నక్కడ యేమి జరిగిన నదియే జరుగును” అన్నది.

దుర్గామణి మారుమాటాడకుండ నొప్పుకొన్నది. అడిగిన వెంటనే యంగీకరించుటకు అంత గొప్ప కారణమేమియు లేదు కాని యా “కోడలి” జ్ఞానమ నాత్మీయురాలినిగా చేసి కొనవలయునని చేయుచున్న యత్నములను భగ్న మొన

రింపవలయునని యామె చాల బాధపడుచున్నది. ఇక్కడ నుండి వెడలిపోయినచో నామె కావించుచున్న యత్నములన్నియు విఫలమగుటచే భగ్నమనోరథయగునని యామె భావన. దుర్గామణి హరిసాలు పిడిచి వెళ్లిపోవుటకు యత్నములు సలుపుచున్నదని శంభునాథునకుం దెలిసి యామెకు అడ్డు తగిలినాడు.

ఒకరోజున యుదయము ఎను ఎనిమిదిగంటలగును, శంభునాథుడు సంధ్యావందనము చేసుకొని పాలకోళ్ల శబ్దముతో ఇంటిలోనికి వచ్చి "దుర్గా" అన్నాడు.

దుర్గ వరండాలో శోకమూర్తి స్తంభము నానుకొని కూర్చుని నెమ్మదినెమ్మదిగా మొగము తుడుచుకొనుచున్నది. జ్ఞాన దగ్గఱనిలువబడి నీళ్లు, తువ్వాలు అందిచ్చుచున్నది. అన్నగారి పిలుపు విని "ఓ" యన్నది దుర్గామణి.

"ఇక్కడనుండి వెడలిపోవుదమని యనుకొనుచున్నారట. వెళ్లుటకు వీలులేదు" అన్నాడు.

"ఏమి అన్నా?"

"ఏమి అన్నా!"—నీకోసము నేనీయూరిలో మర్యాదపోగొట్టుకొనవలెనా? 'మాటదబ్బరివాడ' నని యందఱిచేత ననిపించుకొనవలెనా? అది నాజన్మకాదు" అన్నాడు కోపముతో.

అన్నగారేమనుచున్నాడో, ఏవిషయమునుగుఱించి మాట్లాడుచున్నాడో దుర్గామణి క్షణమాత్రమేని బోధపడినదికాదు. లోలోన నామె కంపించిపోవుచున్నది. కొంచెము స్తిమితపడి,

...లు విషయమేమిటో తెలిసికొనవలెనని యుద్దేశముతో ఏవిషయముగుఱించి మాట్లాడుచున్నావు, అన్నా" అని నెమ్మదిగా నడిగినది.

"జ్ఞానదవివాహవిషయుగుఱించి. పెండ్లి పెడాకులు లేకుండ నెంతకాల మింటిలో నుంచెదను? వచ్చెడి ఫాల్గుణమాసములో పెండ్లిముహూర్తము నిశ్చయించి వవీనుసకు మాట యిచ్చినాను. వారు పెండ్లికి గావలసిన సంభారములన్నియు సిద్ధపరచు కొన్నారు. ఎన్నియో నగలు చేయించెదమని చెప్పినారు. అచ్చట ముచ్చట తీరును. చూచినవారు నలుగురు హర్షించెదరు. తెలిసినదా!" అన్నాడు.

ఆమాటలను వినునప్పటికి దుర్గామణి శిరస్సుమీఁద మిన్నులు విరిగిపడిన ట్లాయినది. గోలుగోలున నేడ్చుచు "నాతో నాలోచింపకుండ నెందుకు మాటయిచ్చినావు? ఈ వివాహము నా బొందిలో ప్రాణములున్నంతవఱకు జరుగనీయను. జరుగుటకు వీలులేదు"

శంభునాథునికి కోపమువచ్చినది. "అట్లుచెప్పుటకు నీ కధికారము లేదు. చెప్పుచున్నాను విను. నేనెవరిని? జ్ఞానద మామను. ఆమె బాధ్యత నాకు. నేను చెప్పునది, చేయునది జరిగితీరవలయును. నీకోసమని నేనన్నమాట తప్పెదనా? నాసంగతి నీకు తెలియును. ఊరిలో కొంచెము కాక పోయిన కొంచెమయిన తలయెత్తుకొని తిరుగుచున్నాను. మర్యాద యేమయిన నుండవలెనా?" అన్నాడు. ఆమె వెక్కి-

వెక్కి యేడ్చుచు నేడ్చుచు
"వద్దు, అన్నా! వద్దు. అమ్మాయి వివాహ మిక్కడ జరిగిన ఉత్తరక్షణముననే నాబొందెలో ప్రాణము లుండవు. నీవు నాతో సమముగ కష్టపడవలెను..." కంఠము కన్నీటిజలములచే గద్గదము పోవుటచేత చెప్పదలచుకొన్నది సరిగ చెప్పలేకపోయినది.
ఆ యంశము లేని యేడ్పు విని శంభునాధుడు విరక్తుడై నాడు. కోపముగ అని "శుభవార్త చెప్పిన గోలుగోలున ఏడ్పుటయెందుకు?—ఎంత చెప్పినను నేను వినదలచుకొనలేదు. నీవు ఆపలేవు. అంతయు సిద్ధముగా నున్నది..." అన్నాడు.
అరంగస్థలమునకు "కోడలి" వచ్చినది. రెండుచేతుల నిండ పేడ యంటుకొనియున్నది. బహుశః యామె పశువులశాలను శుభ్రము చేయుచు చేయుచు సుగ్గాయణి యేడుపు, భర్తకేకలు విని యచ్చటికి వచ్చియుండవచ్చును. ఆమె వచ్చి భర్త యుద్దేశమునకు అడ్డువచ్చి బద్దలయిన కంచుగంటవలె గణగణమనుచు,
"ఆమాంచి పెండ్లికొడుకు ఎవ్వరో చెప్పుడు, నేను కొంచెము వినెదను" అని అడిగినది.
శంభునాధుడు తనభార్యరీతి చూచి యించుక చలించినాడు, కాని పురుషపుంగవుడు కనుక కొంచెము ధైర్యము దెచ్చికొని "ఎవరయిన నీకెందుకు?" అన్నాడు.
ఆ 'కోడలి' పేడచేతులను పైకెత్తి త్రిప్పుచు కొంచెము దూరమరిగి యూరిలోని యా బాలగోపాలమునకు వినుపించునట్లు

గా సహజకర్కశ స్వరముతో
"మామ, మేనకోడలిమీఁద చూపించవలసిన ప్రేమ ఇదే యేనా? నవీనునకిచ్చి పెండ్లిచేయుట, దేవతా బలికయి గొఱ్ఱె నప్పగించుటయే. ఎన్నఁడో నంకోహాపాయిలు బదులుపుచ్చుకొన్నాఁడు. వడ్డి పాపము పెరిగిపోవుచున్నట్లు పెరిగిపోవుచున్నది. దానిని దీర్చికొనుటకు గతిలేదు. నాకేనా మంచి పెండ్లికొడుకు? తల్లిపుట్టిల్లు మేనమామ యెఱుఁగడా? మా తమ్ముని మంచిచెడ్డలు నాకు తెలియవా! ఆతని కలవడిన విలక్షణములు చెప్పుటకు వీలగునా? కల్లుత్రాగుట యెఱిఁగియున్నదే. కడుపు చించుకొన్న కాళ్లమీఁద పడును; అయిదుగురు బిడ్డలు గూడ నున్నారు. ఎనిమిది మాసముల గర్భిణీతో నున్న భార్య యాకస్మికముగా నెట్లు చనిపోయినది?——కోపముతో నోడలు తెలియకతన్నినతాపునకుకదా?-నీకేగదా మంచిపెండ్లికొడుకు? ఇంతకన్న యన్నెము పున్నెమెఱుగని ఈ బిడ్డను ఉరివేయుట చాలమంచిది" అన్నది.

చెల్లెలియెద్దుట, మేనకోడలియెదుట నిందల నిరసించి మాట్లాడుటను శంభునాథుఁడు చాల నసహ్యించుకొన్నాఁడు. దొంతర దొంతరగ వచ్చుచున్న కోపము నాపుకొనలేక పోయినాడు. కాలి పావకోడు తీసి మామెకేసి చూపించుచు "జాగ్రత్తగ మాట్లాడు పాడుగట్ట" అన్నాఁడు. ఆ మాటలు విని యా కోమలి హృదయము కోపముతో రగులుకొని పోయినది. ఏదియో భయంకరకృత్యము జరిగినట్లు భావించి బిగ్గరగ కేకలువేయుచు

చేతులు త్రిప్పుకొనుచు "నేనా పాముగట్టను? జాగ్రత్తగ మాట్లాడుము. కొఱకంచు నోటిలో పెట్టగలను. ఎవరినను కొన్నావు? పాంచఘోషు కూతురిని నేను; తెలియునా? పాపము! ఇష్టములేనిదే బలవంతముగ వివాహము చేయదలంచినావా? భర్తపోయినదుఃఖము వాపుకొనుటకు కూతురుతో రాక రాక మనయింటికి రాగా నాకరించుటకు మారు భయపెట్టి యేడిపించుటా? ఎంత యంకముగా నున్నది? నలుగురు విన్న నవ్విపోవుదురన్న సిగ్గు బిడియము లేకపోయిన నెందుకు? మిమ్ములను మీ భావమఱదిని కలిపి కత్తిపీటతో ముక్కు చెవులు కోసివేసెదను. జాగ్రత్త! నా పేరు భామిని. ఇదిమాత్రము మనస్సులో నుంచుకొనుము" అన్నది.

ఆ కృత్యమును స్వయముగాఁజూచి యనుభవములోనికిఁ దెచ్చుకొనవలసినదియే, గాని వ్రాయుట సులభసాధ్యముకాదు.

ఆ భయంకరమూర్తిని చూడలేక ఆమాటలు వినలేక ఒక్కమాటైని మాట్లాడకుండ శంభునాథుఁడు తలవంచుకొని లోనికి వెళ్లిపోయినాడు.

కొఱవి దుర్గామణి దగ్గఱకుఁబోయి "చూచినారా! మీయన్నగారి నడత. మీ రీయింటిలో కాలిడినప్పటినుండి యొక్కటే యాలోచన; ఈ దొండపండును కాకిముక్కునకు గట్టదలంచినాడు. పిల్లనిచ్చి పెండ్లిచేయుటకువద్ద నుండి కొంతభూమి సంపాదించవలెనని యీ ప్రయత్నము. తెలిసినదా నేనుచెప్పినది? ఇదే మీ యన్నగారు చేయుచున్నపని" అన్నది.

మరల కొంచెమూపిరి దీసికొని చెప్పుట ప్రారంభించినది.

“నేను చెప్పినదో మీ మనస్సునకు కించకలుగును. ఏమయిన ననుకొనెదరని యూరకున్నాను. జ్ఞానదకు జబ్బుగా నున్నప్పుడు డాక్టరుబాబును తీసికొని రమ్మని యెంతో చెప్పినాను. ఏమన్నారో తెలియునా?—నావద్ద డబ్బులేదని మొగము చిట్లించుకొని చెప్పినారు. చూచుచుండు. ఏమున్నది, నా దగ్గర ఉన్నదొక వెండిగొలుసు. చెప్పుకొన్న సిగ్గులచేటు. ఒకరి దగ్గర కుదువబెట్టి తెచ్చినాను. డాక్టరు బాబుకు, పథ్యములకు, దానికి దీనికి ఖర్చయిపోయినది.—ఇప్పుడు నా యిష్టమువచ్చినట్లు చేసెదనని తలకుమీఱిన మాటలు పలుకుచున్నారు. మీ మామ చేతగానివాడున్నా. నేను బ్రతికియుండగా మీకు భయములేదు. మీరూరికి వెళ్లుట కిష్టమున్నయెడల నే నీసాయంకాల మన్నియు చక్కచేసెదను. ఇంటికి బోయి కూతురునకు పెండ్లిచేసి మీ రిక్కడకు వచ్చివేయుడు. మాతో కలియో గంజియో త్రాగి కూరుచుండవచ్చును” అన్నది.

దుర్గామణి ప్రతిమవలె స్తంభమునకు జేరగిలబడి కూర్చున్నది. కన్నుల వెంబడి కన్నీరు మున్నీరుగా ప్రవాహిల్లిపోవుచున్నది. ఆ కొఱవి తనకంఠమును కొంచెము తగ్గించి తనస్వామికి వినఁబడకుండునట్లు,

“ఎవ్వరును దిక్కులేరుగదా యని బలవంతముచేయుచున్నాడు. పైన భగవంతుడున్నాడు. మనకున్నదానితోనే తృప్తి పడియుండవలయును. ఈ తృష్ణకు అంత మెక్కడిది? ఒకరిధన

ముతో మనమెప్పుడును కుక్షినింపుకొనప్రయత్నింపరాదు. భగవంతుడు పైనలేడా? చూచుచు నూరకొనునా?" అన్నది. ఆ మధ్యాహ్నమునకు భామిని సమస్తము చక్కదిద్దినది. గుమ్మమువద్దకు ఎద్దుబండి వచ్చి నిలువఁబడినది. దుర్గామణి బండి నెక్కఁబోవుచు 'కోఁడలి' పాదములపై తలమోపి కన్నీటిచే పాదములను కడుగుచు నెమ్మదిగా "నీవు అన్నగారి భార్యవు. నిన్ను ఆశీర్వదించరాదు. నిన్ను భగవానుఁడే వేయి కన్నులతో కాచి రక్షింపవలయునని నేను వేనోళ్ళ ప్రార్థించెదను. అంతకంటె తప్ప నేనేమి చేయఁగలను? నామూలమున మీ వెండి గొలుసుకూడ పోగొట్టుకొన్నారు" అన్నది.
'కోడలి' సెలవులు పెదవులకుఁ దాకునట్లుగ నొక్కిపెట్టున పెద్దనవ్వునవ్వి, "ఛీ! దరిద్రపుగొలుసు, బాగుగా చెప్పినారు. నాకు ధనముకాదు ప్రధానము; బ్రదికినన్నాళ్లు స్వామిని పుత్రులను బ్రాహ్మణులను సేవించుకొనుచు పూజించుకొన్న చాలు. ఇఁక బ్రదికినన్ని దినములు బ్రదుకబోము. ఈ నీరస శరీరముతో నెంతసేపు నిలువఁబడెదరు? బండినెక్కుఁడు. జ్ఞానదా! మామవల్ల, అత్తవల్ల నష్టకష్టముల ననుభవించినావు. అన్నియు మఱచిపొమ్ము. మరల యొకసారి రా, మఱచిపోవలదు" అని జ్ఞానదచేతిలో బలవంతముగా రెండురూపాయలను పెట్టినది.
బండివెళ్లుచున్నది. దుర్గామణి చీరచెఱఁగున కన్నులొత్తుకొనుచు

"నేను చాల అపరాధములు చేసినాను. అన్నిటిని మఱచిపోయి క్షమింపుము" అన్నది.

ఇప్పుడు "కోఅవి" సెలవులు చెవికోనలందాకునట్లు నవ్వలేదు. కన్నులనుండి జాలువారుచున్న బాష్పముల నొత్తుకొనుచు "అబ్బ! దురదృష్టమా! మీ రేమిచేసినారు? చేయవలసిన యపరాధముల నన్నిటిని మేమే చేసినాము—జ్ఞానదా! మా మ్మపై అత్తపై కోపమును మనస్సులో నుంచుకొననలదు—చిన్నపిల్లవు నీ కేమి తెలియును. వచ్చెడిసంవత్సరమున, మామిడి పండ్లకాలములో తప్పకుండ, నీ భర్తతో కలసి చిలుకగోర్వం కలవోతె నొకసారి యిక్కడకురమ్ము" అని పలికి చేతిమడమతో నీరోడుచున్న కన్నులను తుడుచుకొన్నది.

బండి చూపుమేర దాటిపోయినది. భామిని తెప్పవాల్పక నట్లు చూచుచు నక్కడనే నిలిచిపోయినది.

## ౭

ఉత్తరము వ్రాసిన ఎంతప్రయోజనమో వ్రాయకపోయిన నంతియేప్రయోజనమని యుత్తరము వ్రాయకుండగనే దుర్గామణి యింటికి వచ్చివేసినది. జ్ఞానద శరీరసౌష్ఠవమును చూచి స్వర్ణమంజరి పకపకా నవ్వి "ఓజ్ఞానీ! కన్నులిట్లు లోతునకు దిగిపోయినవేమి? చెక్కిళ్లు ఎండిపోయినవి. ఇంత యసహ్యా

ముగా నున్నావేమి? తల యూడిపోయి బోడియయినదే! ఓచెల్లీ! త్వరగా రా, త్వరగా—మన జ్ఞానదా దేవిమూర్తిని యొకసారి వచ్చిచూడుము. మేనమామగారింటికి వెళ్లి యెంత నల్లమసిబొగ్గు అయినదో! ఎంత కృశియించిపోయినదో?" అన్నది.

జ్ఞానద కిమ్మనకుండ గదిలో తలవంచుకొని కూరుచున్నది. అనాధనాధునిభార్య చూచుటకు వచ్చినది. జ్ఞానద చటాలున లేచి ప్రణామముచేసి పాదధూళిని నెత్తినిడుకొన్నది.

ఆమె జ్ఞానదనుచూచి యాశ్చర్యపడి కంపితస్వరముతో "ఏమి? ఇంతచిక్కి శల్యమయిపోయినావేమి?" అన్నది.

స్వర్ణమంజరి యెంతయో యత్యుక్తిగా మాటలాడసాగినది. "భూతము! రాత్రి యెవరయినను చూచినట్లయిన భయపడి పోయెదరు. పగలుచూచిన, రాత్రులు కలలోనికి వచ్చును" అని నవ్వదొడంగినది.

నేడేమియోగాని అనాధనాధునిభార్య ఆమెతో నోరునోరు కలసినదిగాదు. ఈమె పిల్లలనుగన్నతల్లి. ఈమెకు మాతృహృదయమున్నది. చిక్కి శల్యమయిపోయిన శరీరమును, పాలిపోయిన వదనమును చూచి భరింపలేకపోయినది. ఈ దీనావస్థ చూచి ఈమె ప్రేమహృదయము శతధాభిన్నములయిపోయినది.

ఆమె జ్ఞానదసరస కూర్చుని తలను మొగమును చేతితో నిమురుచు జ్ఞానద జ్వరమును, తరువాత తల్లి రోగపీడిత

యగుట, అక్కడపడిన కష్టముల నొక్కటొక్కటి విన్నది. ఒక్కనిశ్వాసము విడిచిపుచ్చినది. "అప్పుడే యెందుకు వచ్చి నారుకారు? నేను మిమ్ములను నిటకు రావద్దని చెప్పితినా? అక్క యెక్కడఉన్నది" అని యడిగినది.

"అమ్మ జ్వరముతో నింట బడుకొనియున్నది. నేను పథ్యండ బెట్టి యిప్పుడే ఇటకువచ్చి కూర్చున్నాను."

"ఎందుకు రాదు? నామాటలు వినకపోయినట్లయిన ఏమగును! కోపమువచ్చిన ఎవరు భరించెదరు?" అని స్వర్ణ మంజరియన్నది. జ్ఞానవచేతిని బట్టుకొని అనాథనాథునిభార్య అక్కగారిని చూచుటకు వెడలివచ్చెదమని లేచినది. స్వర్ణ మంజరి పలుకుచున్న కటువాక్యములను వినలేకపోయినది. ఏమియు ననకుండ కూరుకొనలేకపోయినది.

"అక్కా! రెండుసంవత్సరములు మధుసంక్రాంతివ్రతము చేయుము. ఇప్పుడు కాకపోయిన మఱుజన్మములోనయిన బాగుగా మాట్లాడగల్గుదువు" అన్నది.

స్వర్ణమంజరి యీ మెమాటలను విని చకితయయినది. ఆమె యెప్పుడు నట్లుమాట్లాడునని తలంపలేదు. ఆమెకు క్రోధవిస్మయము లొక్కసారిగా కలిగినవి. కాని మఱుక్షణమే గంభీర స్వరముతో "అట్టుల పల్కుట భావ్యముకాదు. చెల్లీ! భావ్యముకాదు. చాలకాలమునకు అక్కగారిని, కూతురిని చూచి నీకు లేనిజాలి కలిగినదికాబోలు. పాపము, నీసంగతి నాకు దెలియదేమి?" మంచిచమత్కారిణివి అన్నది. అందు

కామె యేమియు నుత్తరమునీయక జ్ఞానదచేతిని పట్టుకొని యింటిలోనికి వెళ్లినది. ఆమె వెనువెంట జ్ఞానద నడచుచున్న దిగాని యామె కెంతయో బాధగనున్నది. కారణము, పెద్దమ్మ తనకు తనతల్లికి విరుద్ధమనియే! ఆమె హృదయములో విద్వేషభావము దినదినమునకు హెచ్చుపెరిగి పోవుచున్నదని జ్ఞానద గ్రహించినది. అదియుంగాక చిన్నమ్మ తమపై నిజూపిన యాదరణమునకు పెద్దమ్మకు కడుపుమంటగా నున్నదని భావించి నది. హరిపాలులో జ్వరముగానున్నపుడు దుర్గామణి తగిన శ్రద్ధతీసికొనక అక్కడకు నిక్కడకు వెడలినది. అదియుంగాక నొకరోజున శిరస్స్నాన మాచరించి భోజనముకూడ చేసినది. ఈయూరుకువచ్చినతరువాత యామెకు జ్వరమువచ్చుచుకొని వచ్చినది. ఆగ్రామములోని యాడువారు అహోరాత్రము లామెకు సానుభూతి చూపించినను ఆమెకు జ్వరముతగ్గుజాడ కనిపించుటలేదు. నీలకంఠునిభార్య దుర్గామణిని చూచుటకు వచ్చి యిన్నివిఱిగి మీరుబడునప్పుడు నాతురతతో కన్నులు బాగుగావిచ్చి

"ఏమిపనిచేసినావు? అమ్మాయికి పెండ్లి యెప్పుడు చేయ దలచుకొన్నావు? మేము వయసుకుదిరినపిల్లను చూడ లేకుండనున్నాము. సంబంధమేమైన నిశ్చయమయినదా?" అన్నది.

దుర్గామణి బడలికవలన కన్నుల నఱమూసికొని క్షీణకంఠ స్వరముతో "ఎవ రెఱుంగుదురు, వదినె! భగవంతునికే

మెఱుక. ఆతనిదే భారము" అన్నది.
"ఆసంగతి నాకు దెలియును. పురుషకారముకొంత నుండ వలదా? భగవంతుఁడు పెండ్లికొడుకును కుదిర్చిపెట్టునా?" అన్నది.
దుర్గామణి ప్రత్యుత్తరమొసఁగినదికాదు.
ఒకనిముస మయినతరువాత నామె మరల ప్రారంభించినది.
"మీతండ్రిగారింటికి వెళ్లినావు గద, మీయన్నగారేమి చేసినాడు? ఊరకొనెనా యేమి? పోనిమ్ము; అనాథనాథుఁ డేమిచేయుచున్నాడు? అతనికయినను తెలియవలదా? ఏమనె దరు" అన్నది.
"భగవంతునకు తెలియవలయును" అని దుర్గామణి పక్క కొదిగి పండుకొన్నది.
ఒకగంటయయినతరువాత ఇంకొకపొరుగావిడ నెమ్మదిగా వచ్చి గుమ్మముబయట నిలిచి తొంగిచూచి
"అక్కా! ఈరోజున ఎట్లున్నది?" అని యడిగినది.
ఆసమయమున జ్ఞానద, తల్లి శయ్యమీఁద కూర్చుండి కాళ్లు, చేతులు వదనము నెమ్మదినెమ్మదిగా తనచేతితో నిమురు చున్నది. ఆవిడమాటలు విని జ్ఞానద "ఇంకను అట్లేయున్న ది పెద్దీ!" అన్నది.
దుర్గామణి కొంచెము మొగముత్రిప్పి యామెను చూచి "కూరుచుండుము, అమ్మా" అన్నది.
"అక్కఱ లేదు. కూర్చుండుట యెందుకు లెండు. చెప్ప

చున్నాను. ఎవరు వచ్చి యడిగిన వారి కిచ్చి పెండ్లిచేసి వేయుడు. వెనుకముందు లాలోచింపకుడు. ఇటు లుంచుట యేమియు న్యాయముగాలేదు. అయ్యో! మునుపు హరి పాలు వెళ్లకపూర్వము కూతురెంత యందముగా నుండెడిది. పాపము మలేరియజ్వరమువలన నల్లగా మాడి మసిబొగ్గయి పోయినది. ఏమి? జ్ఞాన తలంతయు నెరిసిపోయినది!" అన్నది.

జ్ఞానద మెడ త్రిప్పి సిగ్గువడి తలవాంచికొన్నది. ఆమె తిరిగి "వినుచున్నారా! ప్రక్కయూరిలో నున్న గోపాలుడు పునర్వి వాహము చేసికొనుటకు ప్రయత్నించుచున్నాడట. ఒక పరి వీలుచేసికొని మీామనుమనిగారిని అక్కడకు వెళ్లి సంగతి సం దర్భములను మాట్లాడి రమ్మనుడు" అన్నది.

"బాగుగా చెప్పినావు" అని దుర్గామణి పెడమొగమయి ప్రక్కకొరిగి పడుకొన్నది.

తెల్లవారునరికి ఇట్లు హితోపదేశముచేసి వెళ్లిపోయెడివారికి లెక్కలేదు. కాని దుర్గామణి ప్రతిక్షణ మెవరికోస మాతు రతతో వీధిముఖమును పరికించుచు నాశల నిలిపికొన్నదో వారు మాత్రము వచ్చెడి సడియు సన్నయు లేదు. అతులు రాకపోవుటయే గాక నతని తల్లియు చూచుటకు వచ్చినది గాదు.

సహజముగా అనాథనాథుని భార్య దయార్ద్రహృదయ. వీరి బాని పయగలదు గాని దానిని వెల్లడింప శక్తి యామెకు

లేదు. ఆమెకు మిగుల బద్ధకము. దానిపైన యామె గర్భవతి. ఒకనాఁడు జానకిని చూచి స్వర్ణమంజరి

"ఎంత కాలమిట్లూరక కూర్చుండుదువు? ఇప్పుడే చిక్కి శల్యమయిపోయితివి. ఏమియు పనిచేయక నిట్లులే కూర్చున్న నింకను కృశించి పోదువు. ఏదో ఆపని యీపని చేయుచుండిన యెడల కొంచెము బలము చేకూరును. మీయమ్మ యేమియు పనిచేయలేని స్థితిలో నున్నది. నీవు చాల పెద్దదానవయినావు. తెల్లవారుఝాముననే లేచి మీపిన తండ్రికి వంట చేయుము" అన్నది.

లోపల కూర్చునియున్న అనాథనాథునిభార్య ఈమాటల నన్నిటిని విన్నది. "ఎంత యన్యాయమున కొడిగట్టుకొనుచున్నదే" యని యనుకొన్నది, కాని పైకి యేమియు మాట్లాడలేదు. కష్టసుఖములన నామె కనుభవైకవేద్యమే గాని ఇప్పుడామె మాటలు కష్టముచెప్పిన తనవంతు వచ్చి నప్పుడామె వంటచేయవలయును. ఇది యామె కసాధ్యము. జానకి తక్షణమే యంగీకరించి మృదుస్వరముతో "ఓ, అట్లే చేసెదను పెద్దా!" అన్నది.

జానకిని జ్వరము పూర్తిగా విడిచిపెట్టలేదు. ప్రతిరాత్రి యెప్పుడో యొకప్పుడు జ్వరమువచ్చుచునే యున్నది, కాని తల్లికి చెప్పకుండ గోపన మొనర్చినది. ఇట్లయిన పనిచేసిన తల్లిమీఁద తనమీఁద ననురాగము గదురుకొనునేమోయని యీయమాయిక బాలిక యుద్దేశము. ఆమె దేహములో

నేమియు బలములేదు. ప్రాణములేదు. ఆమెకు ప్రొద్దుపొడు వనిదే పడకమీదనుండి నీరసముగా నుండుటవలన లేచుట కష్టమయినను, మాఱుమాటాడకుండ పెద్ద చెప్పిన మాటను సాహసించినది. కొంచెమయినను తన మొగమున కష్టముగా నున్నట్లు సూచించినది కాదు.

[illegible]మయిన తల్లిదండ్రుల గృహములో జన్మించినప్పటికి నొక్కఁగాని యొక్కకూతురు గనుక ఆమె నెంతయో యాదరముతో లాలించి పాలించి యల్లారు ముద్దుగా పెంచుకొన్నారు. ఇంత గారాబముగా పెరిగి నప్పటికి చిన్ననాటి నుండి పెద్దల మాట మీఱి నడచినది కాదు. న్యాయాన్యాయ కార్యములు చేయుమని చెప్పినప్పటికి నాలోచింపకుండ నంగీకరించెడిది.

ఇప్పుడు ఈసంసారభారము నెంతయో చాకచక్యముగా నిర్వహించుచు భర్తచే తన కేలను ఈడువేసి నిపించుకొన్నది. ఎంత కష్టకార్యము! ముక్కు పచ్చలారని బాలిక నెత్తి మీఁద నిడిన భారము అనాథనాథుని భార్య యర్థముచేసికొన్నది. అయినగాని అక్కగారు యన్యాయవాదేశమున కామెహృదయము కోపముతో జ్వలించి పోసాగినది. ఆమెతో కలహించుట కామెకు సాహసములేదు. ఝామున, అంతట నిద్రలోనుండగనే లేచి ఇంటి పాచిపనులన్నిటిని చేసి వంటచేసి సిద్ధపెట్టుచుండెను.

ఒకరోజున యథాసమయమునకు అనాథనాథుఁడు స్నానమాచ

రించి భోజనమునకు వంట యింటిలోనికివచ్చినాడు. జ్ఞానస యతనికి పీట వేసి భోజనమును వడ్డించ ప్రారంభించినది. ఎక్కడనుండి వచ్చి చూచినదో గాని స్వర్ణమంజరి "ఆ, జ్ఞా!" అనుచు రివ్వున నాస్థలమునకు పరుగెత్తికొనివచ్చి "ఏమి పనిచేయుచున్నావు? ఏమి పనిచేయుచున్నావు?" అన్నది. జ్ఞానస వడకుచు "చిన్ననాయనకు స్నానముచేసి వచ్చినారు." అన్నది.

"వచ్చిన నీకేమి?" అని గంభీరముగా "నేను నీకెన్నిసార్లు చెప్పలేదు, వడ్డనకు రావలదని? నీచేతితో వడ్డించిన పురుషులు తినవచ్చునా?" అన్నది.

అప్పుడు దుర్గామణి వంటయింటి కెదురుగా నెమ్మదిగా లేచి వచ్చి కూర్చున్నది. పెద్దగొంతుతో మాట్లాడుట విని భయముతో నటు నిటు చూడసాగినది. అనాధనాథుని భార్య యింటిలోనుండి వచ్చి ఏమి జరిగినదో తెలిసికొనవలయునని కుతూహలముతో "ఏమి జరిగినది?" అని ప్రశ్నించినది.

స్వర్ణమంజరి భ్రూక్షేపముచేయుచు మాటాడకుండ వడ్డనవద్ద నుండి లేచిపోవుచున్న జ్ఞానసను తేరిపారచూచుచు తిరస్కారముతో "ఓహో! నీవు వడ్డించిన నీచిన్ననాయన నెత్తిమీద పెట్టుకొనునని తలంచితివా? రాజుకొడుకును తీసికొని వచ్చి పెండ్లిచేయునని తలంచితివా? అటుల భావింపవద్దు. నీవు చిన్నదానవయినను ఇటువంటివిషయములలో నారి తేరిన దిట్టవు" అని యామెచేతిలోని పాత్రమును చటాలున లాగి

కొన్నది. ఆమాటలు విని దుర్గామణి హృదయము జ్వలించి పోయినది. లేచి నిలువబడి యేదియో మాట్లాడబోయి చివరకు కూతురు నుద్దేశించి "ఓసి పాపిమొగమా! పెద్దల మాటలు వినని దాని ప్రాణములు త్వరగా యెందు కెగసిపోవు" అన్నది.

చిన్నకుండ వంటయింటిలో నుండి వచ్చుచున్న జ్ఞానదను అనాథనాథుని భార్య యనుసరించినది. కొంతదూరముపోయిన తరువాత నామె చేయిని బట్టుకొని సౌహార్ద్రభావము తోలు కాడ "ఏమి! అక్కగారిమాట యెందుకు వినలేదు?" అన్నది.

ఇంతవరకు నాకఠినవాక్యములను భరించిన యామె హృదయము ఈస్నేహపూరితవాక్యములను భరించలేకపోయినది. కన్నులనుండి జలజలమని కన్నీరు రాలినది. చిన్నమ్మ నెమ్మదిగా నామెను దగ్గరకు తీసికొని కన్నుల నొత్తినది. జ్ఞానద యామె పాదములమీదికి వంగి "పిన్నీ! నన్నెవ్వరు అట్లు చేయవద్దని చెప్పియుండలేదు" అని వెక్కివెక్కి యేడువసాగినది. ఆమె జ్ఞానదప్రక్కను కూర్చుని బాష్పపూరితనేత్రముల నొత్తి దగ్గరకు తీసికొని బుజ్జగించినది. ఆమెకు పిల్లలున్నారు కనుక తోడిపిల్లలబాధ చూచి సహింపలేకపోయినది.

అంగవిహీన, దురదృష్టవతి, పెండ్లికాని కన్య కష్టభూయిష్ట దినముల నీవిధముగా నెట్టికొనివచ్చుచున్నది. ఇంటిలోనివారు, ఇరుగుపొరుగువారు అందరు ఆమె ననుక్షణము నేదోయొకవిధ

ముగ బాధించుచున్నారు. కాని యొక్క హృదయమును ఆమె నెట్లాదరింపవలెనో తెలిసికొనలేకపోయినది.

## ౮

దుర్గామణి యొకరిసహాయములేకుండ లేవలేనంత నీరసస్థితి లోనికి వచ్చినది. ఇతరుల సహాయము లేకుండ నేమియు చేసికొనలేకపోవుచున్నది. జ్ఞానదకు వంటపనులు ఎంతయున్నను అవియన్నియు చక్కదిద్దుకొని సర్వసాధారణముగా తల్లి మేల్కొనువేళల నామె చెంతనుండి సపర్యలు చేయుచుండెడిది. ఈదినమున జ్ఞానద తల్లి పాదములు, వీపు, చేతులు నిమురుచు పట్టుచున్నది. ఇంతలో నొక సుపరిచితస్వరము దుర్గామణి చెవిని బడినది. ఆమె హృదయములో కలవరింత ప్రారంభమయినది.

ఆదినము హోలీపండుగ. అతులు సెలవులకు కలకత్తానుండి యింటికివచ్చినాడు. ఆయూరిలోని యిరువురుమువ్వురుస్నేహితులతో కలిసి యెఱ్ఱగన్నేరుపూవులను జేబులనిండ వేసికొని "అత్తా!" అని గట్టిగా కేకలువేసికొనుచు నింటిలోనికి ప్రవేశించినాడు.

రాత్రియంతయు నిద్రలేమిచే దుర్గామణి పవలు కొంచెము కన్నుమూసినది. ఆసగమునిద్రలో కోపముతో తపించిపోయెడి

వారివోలె యుగిలికిపడినది. అతులు కంఠస్వరము విని యెక్కడ నుండి శక్తివచ్చినదోగాని లేచి కూర్చున్నది.

ఇసంతయు చూచి జ్ఞానద కంపించినది. తల్లి వినదనము నాలోచించెడి విషయ మాతనినిగురించియే యని జ్ఞానదకు సంపూర్తిగాం దెలియును. మనస్సులో నేమేమో యాలోచించుకొనసాగినది. ఆమెకు సహజముగానున్న ధైర్యగాంభీర్య ములు సడలుచుం బారినవి. వివేచనజ్ఞానము నశించిపోసాగినది. తల్లి వికృతచేష్టలను గాంచి ఎప్పు డెన్నరితో కలహించని యామె నేడు అతులుతో గలహించుటకు సంసిద్ధముగా నున్నదని గ్రహించి, జ్ఞానద, ఏమియు పాలుపోవక నాలోచింపదొడంగినది. వారిద్దరు కదుకుపడి ఒకరినొకరు చూచు కున్నట్లయిన చాలనసహ్యముగా పరిస్థితులు మారునని, అందుల కెట్టులయిన నంతరాయములు కల్పింపవలయునని యామె పరిపరివిధముల నాలోచనానిమగ్నయయినది. ఈయాపత్తు నేవిధముననయిన తొలగింపవలయునని యాలోచనలో మునింగిన వ్యాకులహృదయమున కేమియు తోంచినది కాదు. కాని నిశ్శబ్దముగా లేచి మునికాళులమీంద పోయి తలుపులను బంధించివేసినది.

"జ్ఞానదా! ఇప్పుడు వినపడినది అతులుమాటయేనా?" అన్నది తల్లి.

జ్ఞానద వెనుకకుం దిరిగివచ్చి "నాకు దెలియదు. ఆతనిది కాదు" అన్నది.

"చాలులే. నాకు తెలియును. వెలుపలికి పోయి యొకసారి చూచి రమ్ము" అన్నది దుర్గామణి.

తర్కమునకు దిగినట్లయిన తల్లికి కోపముకలుగునని భావించి జ్ఞానద యేమియు మాట్లాడకుండ చూచివచ్చుటకు వెళ్ళినది. నెమ్మదినెమ్మదిగాఁ బోయి తొంగిచూచినది కాని యతఁడామెకు కాన్పింపలేదు. అతడు వరాండాలో స్నేహితులతో కలిసి మాట్లాడుచున్నట్లు గ్రహించినది. ఈసంగతి తల్లికి తెలియజేయవచ్చునని తిరిగి రాబోయినది కాని యామె హృదయములో నాతనివదనము చూడవలయునని కోరిక యూరికలెత్తినది.

అందులకని యామె కొంచెము ముందుగా పోయి నిశ్శబ్దముగా నొకస్తంభము వెనుక నిలిచి చూడసాగినది. అతడు అప్పుడు ఎఱ్ఱగన్నేరుపూవులను స్వర్ణమంజరి కొసఁగి, యామె పాదములకు నమస్కరించి పకపక నవ్వుచున్నాడు. ఆతని స్నేహితు లతని వెనుకనే యున్నారు.

అనాధనాధుని భార్య యక్కడలేదు. ఆమెకు పొత్తికడుపులో బాధకలుగుటవలన నింటిలో శయనించియున్నది. జ్ఞానద స్తంభము వెనుకనుండి వచ్చి తల్లి కీయుదంతమంతయు తెలియఁజేయవలయు ననుకొన్నదిగాని యతని ననిమేషదృష్టితో చూచుచు ప్రకృతవిషయము మఱచినది. ఇంతలో నేమి చూచినదోగాని జ్ఞానద మ్రాన్పడిపోయినట్లయినది. ఆమె తల్లి నెమ్మదిగా పడకనుండి తప్పటడుగులు వేసికొనుచు

నతులు కేసి వెళ్లుట చూచినది. భరించలేకపోయినది. ఒక్క యుదుటనఁబోయి రెండుచేతులను సాచి యామె నడ్డగించి "అమ్మా! వెళ్ళవద్దు. వెనుకకు తిరుగుము" అన్నది. ఆమాటలు విని దుర్గామణి నేత్రములు కెంపువారినవి "ఎందుకు?" అన్నది.

"ఎందుకో నాకు తెలియదు. నీ వింటిలోనికి వెడలిపొమ్మా. ఇంచుకేని యాశలేదు. తిరిగిపొమ్మా" అన్నది.

"నన్ను విడిచిపెట్టుము, దెయ్యా! విడిచిపెట్టు" అని కఠినస్వరముతోఁ బలికి భీకరరూపమును దాల్చి కుమార్తె చేతులను విదలించుకొని యామె ముందునకు నడువసాగినది. జ్ఞానద కిక్కురుమనకుండ నొకయంత్రప్రతిమవోలె యామె వెనువెంటనే వెడలి నిలువఁబడినది. అక్కడనున్నవా రాశ్చర్యనిమగ్నులతో చూడఁదొడఁగినారు. అస్థిపంజరమువలెనున్న యామె శరీరము, పాలిపోయియున్న యామె వదనము, ఆకలిఁగొన్న క్రోధమ సింగపుకనులవలె నిప్పులను గ్రక్కుచున్న యామె కన్నులను అతులు చూచి భయముతో క్రిందికి తలవాంచికొన్నాడు.

"అతులు! మేము నీకేమియపకార మొనర్చినాము? మమ్ముల నెందు కిట్లు సర్వనాశన మొనర్చినావు?" అన్నది దుర్గామణి. అతులు కిమ్మనకుండ నూరకొన్నాడు. గొప్పతప్పిదముచేసిన వానివోలె శిరసు వాల్చికొన్నాడు.

ఆతని బదులు స్వర్ణమంజరి జవాబొసఁగినది. ఆమెహృదయము కఠినపాషాణసదృశము. భయముగాని నీతిగాని యామెకు

లేదు. దయాదాక్షిణ్య మంతకన్న లేదు. సహజమైన కంఠము నెత్తి,

"ఏమి సర్వనాశనము చేసినాడు? చెప్పుము వినియెదను" అన్నది.

"నీ కేమి ప్రత్యుత్తర మీయగలనక్కా! నేనేమి చెప్పుచున్నానో యతనికి అతనిహృదయమునకు, ఈ సర్వాంతర్యామికి తప్ప తదితరులకు తెలియదు" అన్నది దుర్గామణి.

"మేము గడ్డితిని బ్రదుకుటలేదు.—ఏమయిన నీ కూతురును వివాహము చేసికొనెదనని పత్రము వ్రాసియిచ్చినాడా? ఇంటికియుండక అతనిని యవమానము చేయుటకు వచ్చినావు, చాలులే! ఇక చాలించి యింటిలోనికి వెళ్లుము. ఈపండుగ వేళ, అందఱు సంతోషముతో తాండవించెడిరోజున మాయింటిలో నల్లరి పనికిరాదు" అన్నది స్వర్ణమంజరి.

"అల్లరిచేయుటకు,అవమానపఱచుటకు వచ్చినానా? అక్కా!" అని, అతులుకేసి తిరిగి "కడచిన సంవత్సర మెంతెంతటి కష్టములకు పాల్పడితిమో నీకు తెలియదు. కాని భగవానునికిమాత్రము తెలియకపోదు—నీ కిష్టము లేకపోయిన ట్లయిన మీ మామగారి మరణకాలమున నెందుకుమాట యిచ్చితివి? ఆశలనేల రగుల్కొల్పితివి? అప్పుడే నీకు తెలియదా!" అన్నది.

స్వర్ణమంజరి రూక్షణస్వరముతో "ఏమియు తెలియని బాలుని భగవంతునిమీఁద పెట్టి నిందించకుము. చెప్పుచు

న్నాను, తెలిసినదా? ఇటులయిన బాగుగా జరుగదు. మేమందఱము జీవించియుండగా పిల్లవాఁడెవఁడు మాటయిచ్చుటకు, పుచ్చుకొనుటకు?" అన్నఁడు.

అతులు అందఱి సమక్షమున తన స్త్రీల నవమానించుట చూచి సహింపలేక పోయినాడు. దానిపైన తనకు బాసటగా నుండి స్వర్ణమంజరి పురికొల్పినది.

"నేను, నా యంతట నేను వివాహము చేసికొనెదనని యెన్నడు చెప్పలేదు—నా పాదములను విడువకుండ పట్టుకొని—పాదములమీఁద బడి వెక్కి వెక్కి యేడ్చుచు 'నాయనకు మాట యిమ్ము.' అని చెప్పిన, సరియేయని యొప్పుకొన్నాను. చూచుటకు వచ్చినవారందఱు కిటకిటలాడుచున్నారు. నా కెక్కడ లేని సిగ్గువచ్చినది. ఎటులయిన నా విషమావస్థనుండి తప్పించుకొనవలయునని యటుల పలికినాను" అని యన్నాఁడు.

స్వర్ణమంజరి వికావిక నవ్వుచు "ఛీ, ఎంతయసహ్యమైన కార్యము; అతులూ! నీతో నేమిచెప్పినది? నీ పాదములపై తల మోపి వెక్కి వెక్కి యేడ్చుచు 'నన్ను 'పెండ్లిచేసికొమ్మ'ని యన్నదా?

"నే నసత్యము పలికినట్లయిన, నీకు తెలిసికొనవలెనని యున్నట్లయిన, అత్తనడుగుము. నా పాదములమీఁద బడి వెక్కి వెక్కి యేడ్చుటచూచినది. అయినను ఈ యమ్మాయిని పెండ్లిచేసికొనెదనా?—పెండ్లి చేసికొనుటకన్న మెడకు ఉరిబోసికొనుట మంచిది" అన్నాడు.

అతులుతో వచ్చినస్నేహితులు మొగము ప్రక్కకుఁ ద్రిప్పి, కొని నవ్వుకొన్నారు.

దుర్గామణి యీ మాటలువిని పిచ్చిదానివలె నయిపోయినది. “ఎంతక్రూరము! ఎంతకృతఘ్నత! ఉరిపోసికొనుటకు నేనే యీ త్రాటినికొనియిచ్చెదను. నీవుచనిపోవుటయే లోకమునకు శ్రేయస్కరము. ఇంతమందియెదుట నెవ్వరిని నిందావాక్యములనాడి తూలనాడుచున్నావో వారేగదా నీవొకప్పుడు తీవ్రజ్వరబాధపీడితుడవయి తేపో మాపో ప్రాణములెగసిపోనుండ, పరిచర్యలుచేసి నిన్ను రక్షించినారు. అంతయు మఱచిపోయితివా? ఇప్పుడు జీవించియున్న వారప్పుడేమయిరి?” అన్నది.

ఈ ఛీత్కారవాక్యముల నాలించి, నొప్పితో బాధపడుచు, లోపలనున్న అనాథనాథునిభార్య యేమిటో యని చూచుటకు వచ్చినది.

స్వర్ణమంజరి యొక్కయుఱు కుఱికి “చాలులే, యభాగ్యురాలా! ఈ యిల్లు నాదని తెలియునా?—చెప్పినది వినపడినదా?—ఇల్లు విడిచిపెట్టిపొమ్ము” అన్నది.

జ్ఞానద తల్లిప్రక్కనే నిలిచియున్నది. కాని యామెకు చైతన్యములేదు. పాషాణపాంచాలిక వలె నిలువఁబడిపోయియున్నది. లజ్జ, అసహ్యము, అభిమానము, అవమానము, మంచి, చెడ్డ కొంచెమయినను నామెను చేరలేదు. ఒక్కసారియేని తెప్ప వాల్పక నిర్జీవనిశ్శబ్దయై నిలువఁబడి చూచుచున్నది.

జ్ఞానద యొక్క భయంకరావస్థను చూచి భయమందె 'అనాథ నాథుని భార్య, యామె దగ్గఱకు వచ్చి తట్టి 'జ్ఞానదా!' అన్నది. ఈ వివాదమంతయు, నామె కొంచెము కొంచెముగా తనగది లోనుండియే విన్నది.

జానద కొంచెము సేపటికి "ఎందుకు? పిన్నీ!" అన్నది.

"ఎందు కిక్కడ నిలువఁబడియుండుట? అమ్మ యింటిలోనికి తీసికొనిపోమ్మన్న" అన్నది.

"అమ్మా! పద!" అని జ్ఞానద తల్లి చేయి పట్టుకొని నెమ్మది నెమ్మదిగా నింటిలోనికిఁ దీసికొని వెడలిపోయినది.

"చూచినావా? చెల్లీ! ఎంతవిద్దూరమో? ఎంత మొండిధైర్యమో! కొండకు వెంట్రుకకు ముడిపెట్టఁదలఁచినది" అని స్వర్ణమంజరి అన్నది.

అతులు దంతములు కన్పించునట్లుగ వెకిలి నవ్వు నవ్వి, "విన్నావా, చిన్నత్తా! ఈ సంగతి? ఎంతయసహ్యాము! ఎంతసిగ్గుచేటు" అన్నాడు.

"చూచినావా? కూతురునడత? ఎంత ఘోరకలియో!" అని స్వర్ణమంజరి కఠినస్వరముతో గణగణలాడినది.

అనాథనాథుని భార్య వికారముగనవ్వి "ఘోరకలియే రక్షించి నది, అక్కా! లేకపోయిన న్యాయము, సిగ్గు, పోయినందుల కీసరికి భూమి బ్రద్దలయిపోయెడిది" అని నెమ్మదిగా నింటిలోనికి వెడలిపోయినది.

స్వర్ణ మంజరి ఫక్కున నవ్వినది. ఆమెమాటల యర్థము గ్రహిం

చలేక పోయినది.

"నేను అదే చెప్పబోవుచున్నాను" అన్నది. ఆ మాటలు విని అతులు మొగము నల్లబడినది. లజ్జాభిమానము లాతని హృదయమును దహించివేసినవి. అట్టులే పెద్దత్తవద్ద సెలవు పుచ్చికొనకుండగనే వెళ్లిపోయినాడు.

ఆతఁడట్లు స్వగృహమునకుఁ బోవుచుండ దారిలో నెవ్వరో పర్వదినమగుటచేత బట్టలమీఁద వసంతముఁ జల్లినారు. మొగమున నల్లనిరంగు పూసినారు.

౬

ఇన్నిదినములనుండి యణగియున్న యొక్క విషయము నేఁడు పైకుబికినది. ఆయింటిలోనే అతు లొకరికి బద్ధుడయియున్నాడను విషయము, దుర్గామణి బాగునుకోరెడి యామెయూరిలో కొందఱామెచెవిలో నూదినారు.

అనాథనాథుని పెద్దకూతురు మాధురితో నతులునకు సంబంధము నిశ్చయమయినది. అక్కడ యిక్కడ మాటలను జరపి స్వర్ణమంజరి సంబంధము నిశ్చయించినది. అతులు ఆయమ్మాయిని చూచి సంతోషముతో పొంగిపోయి, తత్క్షణము తన సమ్మతిని తెలియపఱచినాడు.

మాధురి చిన్నతనమునుండి కలకత్తాలో తన తాతగారింటిలో

పెరిగినది. మహాకాళీపాఠశాలలో చదువుకొనుచున్నది. ఇంగ్లీషు బెంగాలీ బాగుగా నేర్చికొన్నది. దానిపైన సంస్కృతముకూడ చదివినది కంఠము కిన్నరకంఠము. హార్మోనియము, ఇసరాజ్ మొదలయినవి వాయింపఁగలదు. ఆమె పాఠశాలలో తివాచీలుఅల్లుట నేర్పుటచేత అదికూడ నేర్చుకొన్నది. చూచుటకు మనోజ్ఞముగా నుండును. పూజాకొఱకుఁగాఁబడిన రెండు నెలల సెలవులలో నమ్మగారింటికి వచ్చినది. అప్పుడే వివాహము నిశ్చయించినారు. అతులు ఇంటికి వచ్చి పెండ్లికుమారి తను చూచుకొని యంగీకరించినాడు. స్వర్ణమంజరి దీనికి మూలవిరాట్టు.

అనాథనాథుని భావమఱంది చాల ధనికుడు. ఆతని యత్తగారు కూడ నున్నది.

ఇవి అనాథనాథుని భార్య ప్రసవమయ్యెడి దినములు. మనుష్యుని పంపించి కలకత్తానుండి మాధురిని రప్పించుకొన్నది.

దుర్గామణిని చాలదినములకు చూచుటచేత మాధురి యామె వద్దకువచ్చి పాదములకు ప్రణామిల్లినది.

“దీర్ఘాయుష్మంతురాలవు గమ్మ” అని దీవించి యామె నని మేషదృష్టితో చూడసాగినది దుర్గామణి.

మాధురిమేనత్త సుందరి. ఆమె కలకత్తానివాసి. ఆమె మాధురిని యింత యందముగా నలంకరించి పంపినది. ఆమె యలంకారవిషయములో మంచి నేర్పరి. శరీరమునకు నెక్కడ నుంచవలసిన యాభరణముల నక్కడ నలంకరించి, ఎట్టించు

చీర గూడకట్టుక్రింద కట్టి, తల విరియఁబోయించి, నెన్నొసట పునుగుచుక్కబొట్టు పెట్టి మాధురిని దిద్ది తీర్చినది.

ఱెప్పవాల్పకుండ చూచి చూచి హఠాత్తుగా నొక దీర్ఘనిశ్వాసము విడిచినది దుర్గామణి. ఆమెకు తెలియకుండగనే యామె నోటినుండి "ఇది మాధురిగాదు, బంగారుబొమ్మగాని" అనుమాటలు వెలువడినవి. అప్పుడు తన పదములచెంత కూర్చునియున్న తన యనాకారికుమార్తెను చూచినది. ఆమెకన్నులు విస్ఫులింగములవలె జ్వలించిపోయినవి. ఆమె వెనుకకుఁ దిరిగి "ఇటువంటి యమ్మాయి నెందుకు కంటిని? నల్లగుడ్లగూబవలె నున్నది" యని యనుకొన్నది.

జ్ఞానద, మాధురి యుపచారములను పరికించి, తన యనాకారితనమునకు నొచ్చుకొని యామెతో మాట్లాడుటకు సంకోచించి తల క్రిందికి వాల్చికొన్నది.

"అక్కా! బయటకు రా, ఏమయినకథలు చెప్పుదువుగాని" అన్నది మాధురి.

జ్ఞానద యవ్యక్తస్వరముతో ప్రత్యుత్తర మొసఁగినది, కాని యేమిచెప్పినదో మాత్ర మెవ్వరికిని దెలిసినదికాదు. ఏదో శబ్దముమాత్రము పెదవులనుండి వెలువడినది. దుర్గామణి తీవ్ర కంఠముతో "నీకొఱవిమొగమునందఱికి చూపదలఁచికొంటివా? కూర్చుండుము, ఇంటిలో కూర్చుండుము" అన్నది.

జ్ఞానద పలుకాడకుండ కూర్చున్నది.

మాధురి వెడలిపోయినది. దుర్గామణి యేదియో యాలో

చించుకొని హృదయము దహించుకొనిపోవుటచే నుస్సురని నిట్టూర్చి, శయ్యమీఁదఁ బొరలుచున్నది.

జ్ఞానవ "ఏమి, ఏమి" యని తల్లి చెంతకుఁ బోయి—"అమ్మా! కాళ్లుపట్టనా? తల బాధగానున్నదేమో, ఒత్తనా? అమ్మా" అన్నది.

"వద్దు."

"మందు పుచ్చుకొనెదవా?......"

"ఆ, వద్దు, వద్దు, వద్దు—నా మంచమువద్దనుండి వెడలి పొమ్ము."

"పాడుగట్ట! నీ మొగము చూచుచున్నకొలది నా శరీరము దహించుకొని పోవుచున్నది" అని పలికి కాలితో తన్ని వైచినది.

జ్ఞానవ యెన్నియో కష్టములను సహించినదికాని యీ కాలి తాపును భరించలేక పోయినది. నిశ్శబ్దముగా క్రిందికు దిగివచ్చి తడినేలపైఁ బొరగిలఁ బడుకొని చేతులుసాచి వెక్కి వెక్కి యేడ్చుచు మున్నీరుగా గారుచున్న తన కన్నీటితో భూమిని తడుపుచు మనస్సులో పరిపరివిధముల నాలోచించుకొన సాగినది.

"భగవంతుడా! నే నెవ్వరికి ద్రోహముచేసినాను? నే నందఱి కన్నులకు నలుసుగా నున్నాను. నా కందము లేదు, చందమును లేదు. కట్టుకొనుటకు మంచిబట్టలు లేవు, పెట్టుకొనుటకు నగలు లేవు. ఏమియు లేకపోయినను ఆదరించెడి తండ్రిలేఁడు. ఎవ్వ

రును లేరు. ఇదియూ నేనుచేసిన దోషము? రోగపీడితనై శరీర మస్థిపంజరమువలెనై పోయినది. మొగముశుష్కించిపోయి పాలిపోయినది. ఒక్కరికిని నే నాకర్షణీయురాలిగాలేను. ఇందుకు నేనుచేసిన దోషమేమి ? నాకు వివాహమగుట లేదు. వయస్సు అంత కంతకు ముదిరిపోవుచున్నది. నా యపరాధమేమి ? ప్రభూ ! నేను దోషము, అపరాధము చేసినట్లయిన తక్షణము నన్నేల నాయనచెంతకు తీసికొనిపోవు ? మా నాయన నన్నెప్పుడు నసహ్యించుకొనడు. నన్నెల్లవేళల నాదరించెదరు" అనుకొన్నది.

"జ్ఞానదా !" అని దుర్గామణి మంచముమీఁద నుండి పిలిచినది.

తల్లి కేక నాలించి శీఘ్రమే లేచి కన్నులు మొగము తన మాసిన పైట చెఱంగుతోఁ దుడిచికొని జ్ఞానద తల్లిచెంతకుఁ బోయినది.

"జబ్బుశరీరముతో తడినేలమీఁద పడుకొన్నావా? అమ్మా!" అని యుత్కంఠతో శయ్యమీఁదనుండి దుర్గామణి లేచి కూర్చున్నది. "అమ్మా! తిట్టినానుకదమ్మా!" అని రెండుచేతులను చాచి జ్ఞానదను దగ్గఱకు తీసికొని, హృదయమునకు హత్తుకొని చేతులతో తన మొగమును మూసికొని, లోలోన కుమారిల సాగినది.

అపరసంజవేళ అనాథనాథుఁడు హఠాత్తుగా దుర్గామణి యింటిలోనికి వచ్చి, విమర్శనదృష్టితో నటునిటు చూచి

"ఈ రోజున నెట్లున్నది, వదినె!—లేవవద్దు. కూర్చుండుము.
నీవు కొంచెమయినను మందుపుచ్చుకొనుట లేదని విన్నాను.
నిజమేనా? అట్లయిన రోగ మెప్పుడు నిమ్మళించును?" అన్నాడు.
ఆమాట నిజము. వీరొసఁగుచున్న యౌషధము నామమాత్ర
మే. అది సేవించిన నెంతగుణము కన్పించునో సేవింపకపోయి
నను అంతేగుణము కన్పించుచున్నది. ఆమెకు బ్రదుకుపై
నిరాశజనించినది. ఆమె కంఠస్వరము దినము దినమునకు కుం
చించుకొనిపోవుచున్నది. ఏదయిన నామెతో మాట్లాడవల
సినచో నామె మొగములో మొగముంచి మాట్లాడవలయును.
మఱఁదిగారు ఆకస్మికముగా వచ్చుట చూచి దుర్గామణి
శంకించిలేచినది. అనాథునాథుఁ డడిగినప్రశ్నలకు నెమ్మదిగా
జబాబు చెప్పినది. అనాథనాథుఁడు మెడవంచి జాగ్రత్తగా
నాలించి "వదినె! నీవు చెప్పిన యంతయు సత్యము. నిజమే.
పాడులోకములో బ్రదికిన లాభమేమి?—హిందూసంతతి
యంతయు నంతే. ఇప్పుడు నీమాట ఎవ్వరుచెప్పినారు? నేను
చెప్పునది సరిగా వినుము. ఆత్మహత్యకూడదు. ఏమియు
చేయవద్దు. మా సంసారముమాత్రము చిన్నదా? ఇంతటి
యంతటి పిల్లలున్నారు. నీ దేహస్థితి చూచిన విపరీతముగా
నున్నది. ఇటువంటి సమయములో నే నిట్లుమాట్లాడుట యుచి
తముగాదు, కాని నేనుచెప్పకుండ నుండలేను. నీకు తెలియును.
నీవు చూచుచున్న విషయములేగాని రహస్యము లేమియును
లేవు. నే నెట్లు కష్టపడుచు సంసారము సీదుచున్నానో యెవ్వ

రికి దెలియును? కాని కూతురు హతభాగిని.—నే నేసంబంధ మును నిశ్చయించలేకపోవుచున్నాను. ఆతేడు సంబంధములు దీసికొనివచ్చినాను. కాని యొక్కటియు, కుదురలేదు—కుమా ర్తెను చూచుట, మొగము ముడుచుకొని వెళ్లి పోవుట, ఇంతే—” అన్నాడు.

దుర్గామణి యేమియు ప్రత్యుత్తర మీయలేదు. అనాథనా థుఁడు కొంతసేపటికి మరల ప్రారంభించినాడు.

“వదినె! మా యన్న మరణించినప్పటినుండి నీవు వచ్చి మా యింటిలోనే యున్నావు. అందుకని యూరంతయు గగ్గోలుగా నున్నది. దీనికంతకు కారణము, నీలకంఠుడు. ఇంటింటికిఁ బోయి విషయములన్నిటిని చెప్పి, యొక్క సంఘము క్రింద కూ ర్చుచున్నాడు. నిన్న ఇంటిలోనుండనిచ్చినందులకు నన్ను సం ఘమునుండి బహిష్కరించెదనని బెదరించుచున్నాడు; వెలి వేసినాడు కూడ. అది కాకపోయినను; అతని నిందించుటవలన గల్గులాభమేమి?—వయస్సు ముదిరినపిల్ల పెండ్లి కాకుండ నింటి లోనున్న విషయము మనకందఱికిని దెలియును. ఇటువంటి పట్టింపులు మనపల్లెటూరులలోనే గాని పట్టణములలో నంత గానుండవు. ఇక్కడ లేనిపోనివి కల్పించి యల్లరిచేసెదరు” అని చెప్పి యొక్క దీర్ఘనిశ్వాసము విడిచిపుచ్చినాడు.

మఱఁదిగారు మనస్సులో నేదియో కల్మషము పెట్టుకొని యిన్ని శ్రీరంగనీతులు పలుకుచున్నాడని దుర్గామణి గ్రహించినది. ఆ మాటల నామె భరించలేకపోయినది కాని యేమె పాలిపో

యున మొగమువిూఁద నేమియుకనిపింపకుండ. నణచివేసి కొన్నది.

ఒకసారి దగ్గి, యొక చిటికవేసి యనాధనాథుఁడు విషయ మంతయు విశదపఱచిచెప్పినాడు.

"నేనుచెప్పినది నీకర్థమయినదా? వదినె!—కుమార్తెకు వయస్సు మునిగినది. ఇంకనువివాహయోగ్యతపట్టలేదు. ప్రపంచకములో తలయెత్తుకొని తిరుగవలయునన్న సందతికి నడుగులకు మడుగు లొత్తవలయును. నేను చెప్పబోవునది యేమనగా ఈసమయ ములోజ్ఞానసునెక్కడకై యునసుపంపించివేయుము ఈయింటిలో నెంతమాత్ర ముండుట సరికాదు. గ్రామములో నెవ్వరినోట విన్నని మనమాటయే!—ఊరంతయు నలజడి!" అన్నాడు. దుర్గామణి యూరకుండజాలక నెమ్మదిగా "ఎక్కడకు వెళ్లిపోగ లదు?" అన్నది.

"హరిపాలు" అన్నాడతఁడు.

"ఎట్లు వెళ్లును? పోనిమ్ము, ఇక్కడనుండి వెళ్ళిపోయిన జరుగు విశేషమేమి?" అన్నది.

ఆప్రత్యుత్తరమునకు, ఆప్రశ్నకు, అనాధనాథుఁడసహ్యించు కొన్నాడు.

"అది మంచిదికాదు; చాల అన్యాయము, వదినె! కేవలము స్వార్థపరతతో నేవిషయమును చూచుట మంచిదికాదు. ఎవ్వరు సంసారములో తలమునకలై పోవుచున్నారో — ఎవ్వరు కష్టసమయములో నాదరించినారో — వారి మంచినికూడ

నాలోచించవలయును" అన్నాడు.

దాని కేమియు దుర్గామణి ప్రత్యుత్తర మొసఁగెనదికాదు. ఒక్క నిశ్వాసముమాత్రము విడిచియున్నది. ఆనిశ్వాసమున కతనికుండె కొంచెము చలించుటచే నెమ్మదిగా చెప్పినాడు. "నిజమే; నీయవస్థ, నీకష్టము తలంచుకొన్న—! ఉపాయ మేమి? దీనిలో నీదోషముకూడ నున్నది. ఏమనెదవా? నేను మీయన్నగారికి ఉత్తరము వ్రాసినాను—అతడు స్పష్టముగా నన్నిసంగతులు తెలియజేయుచు నుత్తరము వ్రాసినాడు. నీవే యేదో యసంభవమైన పేరాశ మనసులో నిడికొని కుమార్తెను వెంటబెట్టుకొని వచ్చివేసినావు. నీవిట్లుచేయకపోయినట్లయిన నెంతసరసముగా నుండెడిది—"

ఆసరసమేమియో కొంచెమయిన అనాథనాథుడు చెప్పినవాడుకాడు. కాని దుర్గామణి యర్థముచేసికొన్నది—ఈరోజున హఠాత్తుగావచ్చి జ్ఞానద నిక్కడనుండి పంపించుట మంచిదని ప్రస్తావించుట కతడు వచ్చినాడని. దీనికి హేతువు కొంచెమయిన ధనము కర్చుగాకుండ నొక్కసంబాధ మాకెయన్న కుదుర్చుట. అదివదలిపెట్టుట కీతని కిష్టములేదు. ఆసంగతి వెల్లడించుటకు ముందుగా నిట్లుపోద్ఘాతము ప్రారంభించినాడు. ధనమేమియు వ్యయముచేయకుండ నెంతదయయైన, ఎంత యనుతాపమయిన కనఁబఱచును, కాని ధనవిషయములో నెంతమాత్ర మట్టివాడుకాడు.

అనాథనాథుఁ డీవిషయము తెలియపఱచి వెళ్లిపోయిన తరు

వాత జ్ఞానద గదిలోనికి వచ్చి, తల్లి దీనావస్థ చూచి, భయముతో డిల్లపడిపోయినది. ఇంచుకొనిపోవుచున్న యామె రక్తశూన్యనేత్రములు నేడు జేవురిల్లినవి. దానిని చూచి జ్ఞానద గొల్లుమని యేడ్చినది. దుర్గామణి చూచి కుమార్తెను దగ్గఱకు తీసికొని యామెహృదయములో తలనుంచి పసిపాపవలె వెక్కి వెక్కి యేడ్చి హృదయభరము నణచుకొన్నది. చాలసేపట్టులే శోకించినది. కుమార్తెను నెమ్మదిగా తల్లితో "నన్నొంటిగవాఁ అమ్మా! నీవు లేకుండ నన్నెక్కడికి నొంటరిగా పంపించివేయకుము. ఇది చిన్నానాన్న గృహముకాదు నన్ను వెడలగొట్టుటకు. ఈయిల్లు మా నాయనది. కొంచెము సిగ్గు విడిచినట్లయిన, మన బ్రతుకువెఱువు మార్గము చూచుకొనగలము—ఏదోవిధముగా నేను సంపాదించి నిన్ను పోషించెదనుగదా, అమ్మా!" అన్నది. జ్ఞానద యెంతయో లోకానుభవమున్నవారివలె పల్కినది. తల్లి పసిపాపవలె వెక్కి వెక్కి యేడ్చినది. అట్లు యేడ్చియేడ్చి యామె కొంతవడికి అలసి నిద్రపోయినది.

జ్ఞానద నిదురబోవకుండ నర్థరాత్రమువఱకు ఈవిషయమును యాలోచనచేసినది కాని ఏమియు సిద్ధాంతీకరించలేకపోయినది. నేను "పోషించెదను" అన్నమాటను మాటిమాటికి తలంచుకొన్నది. "ఎట్లు" అని వితర్కించుకొన్నది. తమ భావిజీవితము నెట్లు గడపవలయునని పదేపదే యాలోచించినది. ఏమియును పాలుపోయినదికాదు. దుర్ముహూర్తములలో జన్మించి

నది, పైగా బాలిక; ఎట్లుపోషించగలదు.
జ్ఞానక నింటినుండి వెడల నడిపించుటకు ప్రయత్నములు చేయుచున్నారని యనాథనాథుని భార్య విని, యనాథనాథుని చాటునకు పిలిచి "చాలాసరసముగా నున్నది. పెద్దక్క మంచి సలహాలనే యిచ్చుచున్నది. తల్లి యింతదీనావస్థలో నుండగా కుమార్తెను దగ్గఱనుంచకుండ నెక్కడకో పంపించివేసెద నని యెట్లనగల్గినారు? కఱకుకసాయివాడు నఱికబోయెడి గొఱ్ఱెపిల్లను జూచి లేశమయినను జాలిఁజెందక మానడు. ఆమాత్రమైన దయ మీకున్నట్లు కాన్పింపదేమి?" అన్నది.

ఆమె పలుకులు విని యనాథనాథుఁ డేమని యాలోచించుకొనెనో గాని మాట్లాడక యూరకొన్నాడు. అతఁడు భార్య మాటల నెన్నడు జవదాటి యెఱుఁగడు. కనుక నాతని యుద్దేశమును మార్చుకొన్నాడు కాని లేకపోయిన యతని పట్టుదలను శత్రువులుసహితము మార్చలేరు. దుర్గామణి తన యవసానకాలములో కుమార్తెను వెంటబెట్టుకొని హరిపాలు వెళ్లుట, వెళ్లి అక్కడ నా బాలికకు ప్రసూతితోనున్న ప్రథమ భార్య ప్రాణములుతీసిన పెండ్లికుమారుని కొసఁగి వివాహము చేయుట తలంచుకొని యనాథనాథుని భార్య కంపిల్లిపోయినది.

మఱునాఁడు, దుర్గామణి తనశయ్యాతలముచెంతకు అనాథనాథుని బిలచి యతని రెండుచేతులను బట్టుకొని
"మఱది! నీవు చిన్నవాడవు. ఇవి నీచేతులుకావు. నిన్ను

వేడుకొనుచున్నాను. నీయిష్టమువచ్చినవారి కెవరికయిన నిచ్చి పెండ్లిచేయుము. నే నేమియు నాటంకపఱుపను, కాని యీసమయములో జ్ఞానదను నావద్దనుండి విడదీయకుము" అని పలికి జ్ఞానదచేతిని తీసి అనాథనాథునిచేతిలో పెట్టినది.

అనాథనాథుఁడు చటాలున తనహస్తమును లాగికొని "ఎవరికోస మెవరు తమ మర్యాదను పోగొట్టుకొనెదరు? కాని నే నట్లుచేయుచున్నాను. తేపోమాపో చచ్చిపోయెడి వాడుసహితము పెండ్లిచేసికొనుటకు ఇష్టపడడు. మనమేదైన నాశపెట్టవలయును. తెలిసినదా? నీ బంగారుమురుగులేవి? ఏమిచేసినావు?" అన్నాడు.

"బంగరుమురుగులా? మీయన్నగారి శ్రాద్ధముగోజున వెచ్చించిన ధనమెక్కడిది? వాటిని విక్రయించియేగదా తీసికొని వచ్చితిని" అన్నది.

అనాథనాథుఁడు తనచేతి నటునిటు నాడించుచు "అట్లయిన నే నేమియు చేయఁజాలను. నేనేమిచేయగలను?- ఏమియును ధనమీయలేవు. కూతురు నిటనుండి పంపించివేయుటకు నీకు మనస్కరింపదు. దీనిభావమేమి తిరుమలేశ యనగా, నన్ను నా సంసారమును సర్వనాశన మొనర్చుటయే గదా" అన్నాడు.

అట్లుపలికి యాతఁడు వెడలిపోయినాడు. దుర్గామణి కొంత కాలము స్థిరభావమునువహించి, హఠాత్తుగా కుమార్తెచేతులను త్రోసివైచి "ఇంక నిక్కడనే కూర్చున్నావు? చీకటి

పడినది. దీపారాధనచేయకుండ కూర్చున్నావు?" అన్నది. జ్ఞానస యేదియో యాలోచనాధీనయై పరధ్యానముగానుండి కొంతసేపటికి తల్లి యేదో యన్నదని తలంచి దానికి జవాబు చెప్పులోననే దుర్గామణి కఠినకంఠస్వరముతో "చావెందుకు రాదు?—రాజకుమారికవలె నీ కెక్కడలేనియభిమానము. ఓ జ్ఞాని! నీ వింతమందికి అసహ్యపాత్రమవయినను సిగ్గులేక బ్రదుక సాహసించెదవేమి? మనయింటి పొరుగుఆవిడబిడ్డ నిక్షేపముగ నెనున్నాడు. రెండురోజులు జ్వరముతో బాధపడి యిట్లు మరణించిపోయినాడు. నీ వొక్కవత్సరమునుండి జ్వరముతోనున్నావు. అంతకంతకు కాటినలు పెక్కుపోవుచున్నావు గాని చనిపోవు. ఈ మొగముతోనే యందఱకు కాన్పించెదవు. మృత్యువుకూడ నిన్నసహ్యించుకొన్నదిగాబోలు, నిన్ను తీసికొనివెళ్లలేకుండనున్నది. నీవుగనుక బ్రదికియున్నావు గాని యింకొకరయినచో నీసరికి గంగలోపడి ప్రాణములు త్యజించియుందురు. పో, పో, ఇక్కడియుండి. నిన్ను చూచుచు నొక్కనిముసముకూడ బ్రదుకలేను. నీవు జలగవలె దివారాత్రములు పట్టుకొని వదలకుండనున్నావు" అని మొగము త్రిప్పికొని పండుకొన్నది.

వాస్తవమునకు ప్రేమమూర్తియగు తల్లినోటినుండి హృదయవిదారకములగు దారుణవాక్యముల నాలించి యెవ్వరాత్మహత్యచేసికొనకుండ నుండగలరు? శూలప్రతిమానములగు వాక్యములను సహింపలేక నిదివఱకే చాలమంది ప్రాణత్యాగము

చేసి కొన్నారు—కాని జ్ఞానదకు వసుంధరకువలెనే యెంతయో క్షమనొసంగినాడు భగవానుడు. ఒక్కమాటయేని మాట్లాడకుండ జ్ఞానద నియమితగృహకృత్యములను నెఱవేర్చుటకు లేచినది. అటుల నిలువంబడి ముహూర్తమాత్రమా నిర్దయతను తలంచుకొని యాత్మవిస్మృతి జెంది దల్లితో

"అమ్మా! నే నెఱుంగుదును; ఎట్లు చావవలయునో నే నెఱుంగుదును, అమ్మా! కాని నీవు యీదుఃఖము భరించలేవనియు నే నెఱుంగుదును. అందులకనియే యింతవఱకు జీవించియున్నాను. నీమనస్సును బాధించుటకు నామనస్సు ఒప్పుకొనుటలేదు" అన్నది.

ఇంటి ముంగిట కలయాపి జల్లి దీపము వెలిగించినది. సాంబ్రాణి పొగతో నొక్కపరి యిల్లంతయును వాసింపజేసి, యొక చిన్నిదీపికను గొనిపోయి తులసీవేదిక సరసనిడినది.

బాంగ్లాకన్యలు తులసీమాతను పూజించుట నుగ్గుపాలతో నేర్చి కొందురు.

జ్ఞానద తులసిపై పసుపునీరు జల్లి కొంచెము ముందునకువచ్చి చీరచెఱగును మెడకు మెలివేసికొని సాష్టాంగదండప్రణామమాచరించి లేచి చేతులను జోడించి హీనస్వరముతో ప్రార్థించినది—

"ఓ, దయామయా! నీవు మా నాయనను మమ్మలనుండి విడదీసితివి. ఇపుడు మా యమ్మను నన్నుకూడ మా నాయన

దగ్గఱకు తీసికొనిపొమ్ము. మే మీకష్టనిష్ఠురముల నేమా త్రము భరింపజాలము. ఈ దీనజీవితమును గడపలేము"

## ౧౦

చైత్రమాసాంతమున అనాథనాథునిభార్య తనపుట్టింటికి వెళ్లుటకు ప్రయత్నములు సలుపుచున్నది. చైత్రము గడచినది. అక్కగారిని, మాధురిని తీసికొనివెళ్లుటకు అనాథనాథుని చిన్న బావమఱంది వచ్చినాడు.

అది పర్వదినము. అనాథనాథునిభార్య పుట్టింటికి బయలుదేరు దినముకూడ నాదినమే. ఆ సమయములో అతులుకూడ నాయూరులోనే యున్నాడు. ఆరోజున స్వర్ణమంజరి అతులుని భోజనమునకు పిలిచినది. మధ్యాహ్నమైనది. అనాథనాథుని బావమఱంది, అతులు భోజనమునకుఁ గూరుచున్నారు. హాస్యమునకు వడ్డనకై స్వర్ణమంజరి మాధురిని నియమించినది. ప్రొద్దు పొడువకుండగనే లేచి జ్ఞానద విందునకు కావలసిన సంభారము నంతయు సమకూర్చి వండినది. కాని యదియెవ్వరికి తెలియనీయకుండ దాచిపెట్టినారు. ఎవరయిన యడిగినట్లయిన స్వర్ణమంజరి "ఏమిమాట చెప్పినావు? మేము జ్ఞానిని వంటయింటిలోనికి అడుగు పెట్టనిచ్చెదమా?" అని మారుపలికియుండెడిదికాని యట్టిదేమియు జరగియుండలేదు.

జ్ఞానదను వర్ధింపకుండ నిషేధించినారు. సహజముగానున్న సిగ్గువలన జ్ఞానద యీవలికి రాలేకపోయినది. అదియుఁగాక పైవారికేరికైన కనుపించెద ననుభయముతో లోలోన నొదిగి యొదిగి కూర్చున్నది.

అతులునకు మాధురికి సంబంధము నిశ్చయమయిపోయినది. అందువలన మాధురి వడ్డనకు వచ్చినప్పుడుకూడ సర్వాంగ సుందరముగా నలంకరించుకొని వచ్చినది. ఆమె వడ్డనచేయు వేళల నీ బ్రహ్మాండములోనున్న నునుసిగ్గు సొగసు లన్నియు నీమెను క్రమ్ముకొనుటచేత నెన్నియోతప్పులు చేయుచున్నది. ఆమె చేతులేగాక శరీరమెల్ల కంపిల్లిపోవుచున్నది. స్వర్ణమంజరి వారిప్రక్క కూరుచుండి మందలింపు స్వరముతో "కోతి మొగము" అని, యప్పుడప్పుడు "హతభాగిని" యని నవ్వుచు వేళాకోళ మాడుచున్నది. మధ్య మధ్య మాధురికి "ఇట్లు వడ్డించుము అట్లువడ్డించు"మని వడ్డనవిధానము నేర్పుచు చక్కట్ల దిద్దుచున్నది.

లోకమంతయు నిరసించుచున్న జ్ఞానద వంటగదిలో నొకమూల కూరుచుండి మాధురికి కూరల నొక్కటొక్కటే యేర్పఱచి యందించుచున్నది. స్వర్ణమంజరి భోజనము చేయుచుండిన యువకులకు నామాటయీమాట చెప్పుచు, మాధురి వివాహవిషయము చెప్పుట ప్రారంభించినది. ఎప్పుడు స్వర్ణమంజరి తన వివాహవిషయమును తలపెట్టినదో అప్పుడు చటాలున మాధురి వంటఇంటిలోనికి వచ్చివేసినది. ఇది

జ్ఞానద చూచి జిజ్ఞాసతో "ఏమి కావలయును?" అని యడిగినది. "ఏమియు వద్దు. అక్కా! నేనిక వడ్డించలేను" అని చెప్పినది. తొందరలో నామె చేతిలోనున్న పళ్ళెరము శబ్దముచేయుచు క్రిందఁబడిపోయినది. ఆమె యొక్కప్రక్కన తల్లిదగ్గఱకు వెడలి పోయినది.

ఒక్క క్షణమయిన తరువాత స్వర్ణమంజరి పెద్దగొంతుతో "మాధు, కొంచె ముప్పు ఇట్లు తీసికొనిరా, అమ్మా"! అన్నది, కాని యుప్పును దీసికొనివచ్చుటకు మాధురి వచ్చినది కాదు. స్వర్ణమంజరి "ఎవరిక్కడ? మీ చిన్నమామను భోజనముచేయకుండ కూర్చున్నాడు. త్వరగ తీసికొనిరా" అన్నది. కాని ఈపర్యాయముకూడ నెవ్వరు తీసికొనిరాలేదు. ఆమెకు కోపము వచ్చినది. ఉచ్చకంఠముతో "ఏమిటికథ? ఎవ్వరు వినిపించుకొనుటలేదేమి? ఇక్కడ వీరు భోజనము చేయకుండ లేచిపోవుచున్నారు" అని పలికినది.

ఉప్పు తీసికొనిపోయి యిచ్చువా రెవ్వరు రాకపోవుటచూచి జ్ఞానద యేమియు మాట్లాడకుండ నేమియుచేయకుండ నుండలేకపోయినది.

ఉప్పు అందఱు ముట్టుకొనదగిన వస్తువేకదాయని, తీసికొని వెళ్లిన యేమనియాడిపోయునో యని భావించినదిగాని, స్వర్ణమంజరి పలికిన తుదిమాటపైన ఉప్పును తీసికొని వెళ్లుటకు నిశ్చయించుకొన్నది.

ఆమె నల్లని చింపిపాతరగుడ్డ నొంటినిండుగ గప్పుకొని యుప్పు

చేతితోఁ బట్టుకొని నెమ్మదినెమ్మదిగ ద్వారముచెంతకుఁబోయి నిలువఁబడినది. భోజనముచేయుచున్న వారీమెను గాంచలేదు. స్వర్ణమంజరి తలపైకెత్తి, క్రిందికిఁదించి యొక్కపరి నఖశిఖ పర్యంతము జ్ఞానదనుఁజూచి, కుంఠితకంఠముతో

"నిన్ను తీసికొనిరమ్మని యెవ్వరు చెప్పినారు? మాధురి ఏమయినది?" అని ప్రశ్నించినది.

జ్ఞానద తలుపుచాటున నిలిచి బహు నెమ్మదిగా

"ఎక్కడకువెళ్లినదో తెలియదు" అన్నది.

"అందుకని నీవు వచ్చినావా? నీకెన్నిసార్లు చెప్పలేదు. ఆవలికి ఈవలికి రావలదని. నీమొగముచూచిన, సప్తపుంపాంతరములవఱకు పుణ్యముగతు లుండవు. నీ వెదురుగా రావలదు. అతులు భోజనముచేయుచున్నారు చూచెదమని వచ్చినావేమి? నీ చేతివస్తువులు ముట్టరాదు. వలదు—ఆయుప్పునిన్నె నక్కడనుంచి వెళ్లిపొమ్ము" అన్నది.

ఆపాత్ర నక్కడనుంచి జ్ఞానద కిమ్మనకుండ వెనుదిరిగి వెడలిపోయినది. ఎందులకట్లు దీనముగా వెళ్లిపోయినది?—వసుంధరాదేవి యీ యమాయికబాలికకు తన మహానంతగర్భమున స్థానమీయలేదుగనుకనే లోనికి వెడలిపోయినది.

స్వర్ణమంజరి స్వయముగా బహుకష్టముమీద లేచి యుప్పును దీసికొనివచ్చి వారికి వడ్డించి యథాస్థానమునఁ గూర్చుని యతులు నుద్దేశించి

"నీవు మగబిడ్డవు. నీవు సిగ్గుపడుటకు కారణమేమి? తలయేల

వంచుకొనెదవు ? తిను” అన్నది.

మాధురి చిన్నమామ “ఎవ్వరు, అక్కా!” అన్నాడు.

స్వర్ణమంజరి చిన్ననవ్వు నవ్వి,

“ఎవ్వరులేరు—నీవు భోజనముచేయుము” అన్నది.

ఈవిషయ మంతయు చూచి అతులు అసహ్యించుకొన్నాడు. సరిగ భోజనముచేయలేకపోయినాడు. ఎట్లు తినఁగలఁడు? నేఁడు అతులు మాధురీసౌందర్యములో ముగ్ధుఁడయిపోయినను జ్ఞానదసంగతి చిన్నతనమునుండి బాగుగా నెఱుఁగును. తాను నలుగురియెదుట నవమానించినను జ్ఞానదమాత్రము తనను జిలుగువలపుతో వలచుచున్నదనియు, నామెకింకను జుగుప్సతో చూచుట, అసహ్యించుకొనుట తెలియదనియు నాతనికి సంపూర్తిగాఁ దెలియును. సౌశీల్యమున కామె పెట్టిన పేరని కూడ నాతనికి విదితము. అత యెఱిఁగియున్నంతవఱ కామె యిట్లు మగవారి కెదురుబడుట చూచియుండలేదు. ఇటువంటి సమయమున స్వర్ణమంజరి యిట్లు చెప్పినది. కనుక నామె యేమియు నెఱుఁగని యూబాలికప్పు మోపిన నిర్లజ్జావ్యాపార మును, ఆయపవాదము నాతఁ డెట్లు నమ్మఁగలఁడు ?

అనాధనాధునిభార్య కుమార్తెను తీసికొని పుట్టింటికి వెళ్లి పోయినది. వెళ్లిపోయెడిదినమున నామె దుర్గామణిని చూచు టకు వెడలలేదు. ఒక్కనిముసములో చరచర వంటయింటి లోనికిఁ బోయి జ్ఞానద చేతిలో పదిరూపాయలనోటు నుంచి నెమ్మదిగా దొంగవలె బయటకువచ్చి వేసినది. జ్ఞానద పెట్టిన

నమస్కారముకు కూడ నందుకొనకుండగనే వెళ్లిపోయినది.

ఈ గృహమునందే కాక, ఈ విశాలప్రపంచములో ఈమె యొక్కరితయే—ఈదీనదారిద్ర జీవిని మనస్సులో ప్రేమించునది. ఈమెకూడ తనను విడిచివెళ్లి యెన్ని దినములవఱకు రాదో జ్ఞానదకుఁ దెలియదు.

ఆమె ఇక్కడ నున్నప్పటికి నేమియు జ్ఞానదకు సహాయము చేసెడిదికాదు. జ్ఞానద బాధపడుటచూచియు బాధపడుచున్నదని యెఱిఁగియుకూడ కించిత్తైనను సహాయముచేయలేక పోయెడిది. అట్లెవ్వరు చేసెడివారుకారు. అయినప్పటికి నామె వెడలిపోవగనే జ్ఞానద హృదయములో చీఁకటిరేక లలము కొన్నవి.

వైశాఖమాసమధ్యమున అనాధనాథుఁ డాఫీసుకు వెళ్లుచున్న సమయమున, తన మొగముమీఁదనే యీసంసారభారము, ఈదుశ్చింత యుట్టిపడునట్లుగా స్వర్ణమంజరి యెదురుగా నిలువఁబడినది.

అనాధనాథుఁ డామెను చూచి కొంచెము చలించి "అట్లున్నావేమి? వదినె!" అని యడిగినాడు.

"నీ విన్నాళ్లనుండి యేమిచేయుచున్నావు? దుర్గామణి చచ్చిపోవుటకు సిద్ధముగా నున్నది" అని స్వర్ణమంజరి యన్నది.

అనాధనాథుఁడు తన చేతనున్న హుక్కాగొట్టమును జార విడిచినాడు. ఆతని వదనమున నాకస్మికముగా నొకవిధమయిన మార్పుకలిగినది.

"ఏమంటివి? నాకు కొంచెమైనను తెలియదే" అన్నాడు.
"కాదు. ఇప్పుడే కాదు, నేడో రేపో; అదిమాత్రము ధ్రువము. వదిన, పదిహేనురోజులనుండి రోగము చాల తీవ్రముగానున్నది. ఏమయిన కీడు జరిగినట్లయిన నొకసంవత్సరమో ఆఱుమాసములవఱకో పెండ్లిచేయుటకు వీలులేదు. మన మాధురికి వచ్చుఆసాఢమాసములో ముహూర్తము నిశ్చయించినాను. ఇంక నెన్నటిమాటలు విసర్జించుకొనలేను. అతులువంటి పెండ్లికొడుకు దొరకుట కష్టము. అదియుంగాక ఇచ్చిపుచ్చుకొనుటకేమియును లేవు. బిడ్డను చూచి యంగీకరించినాడు. మావదినెకూడ అటుపుచ్చుకొనను ఇదిపుచ్చుకొనను, అది వల్లకాదు ఇదివల్లకాదు అని యాడిపోసెడి స్వభావముగలది కాదు. 'ఆలస్య మమృతం విషమ్' అన్నట్లు, ఆలస్యము చేసిన ఎటుబోయి యెటువచ్చునో యెవ్వరికిఁదెలియును?" అని స్వర్ణమంజరి చెప్పినది.

అనాధనాథుఁ డెంతయో వినయముగా తలయూపుచు
"నిజమే, వదినె; ఆలస్యము పనికిరాదు. నీవు చాల పెద్దదానవు. సంసారభాధ్యతనంతయు వహించినావు. నీయిష్టమే నాయిష్టము. మాధురినిమీయన్నకొడుకునకిచ్చిపెండ్లిచేయుము. నేనడ్డుపెట్టెదనా? ఎన్నడయిన నీమాట కెదురాడితినా? వదినె! నీ వెప్పుడు ముహూర్తము నిశ్చయించెదవో యనియే నాకు నొప్పిగను" అన్నాడు.

స్వర్ణమంజరి సగర్వముతో

“ఆవిషయము నాకు దెలియును. నీవు చెప్పనక్కఱలేదు. నీవట్టివాడవు కావు. అందుకని నేనిప్పుడు చెప్పునది, నీవు చేయవలసినది విషయ మొక్కటియున్నది. జ్ఞానను మొదట నేరికైన నిచ్చి పెండ్లిచేయుము. అట్లుగాకుండ మన యమ్మాయికే వివాహ మొనర్చిన మనల నేమియుచేయలేకపోయినను, గ్రామవాసు లూరకనాడిపోసికొనెదరు. అనవసరముగా నల్లరి పాలుచేసెదరు. ఎట్టియున నాలోచించి యీపాడుకట్టును వదలించుకొనకపోయిన నీమర్యాదను భరింపలేము” అన్నది.

అనాథనాథుఁడావిషయమును తలపోసికొనుచు తలపోసికొనుచు ఆఫీసుకు వెడలిపోయినాడు.

మఱుదినమున జ్ఞానకు నెట్టిదైన సంబంధము నిశ్చయింప వలయునని చాలచోట్ల విచారించి నాలుగుసంబంధములను కుదిర్చినాడు. దుర్గామణి కొన్నిసంబంధములను గుఱించి చెప్పుటలో స్వర్ణమంజరి గుటకలు మ్రింగుచు వర్ణించినది.

కొన్నిదినములు గడచినతరువాత నొకనాఁడు మధ్యాహ్నవేళ స్వర్ణమంజరి నెమ్మదిగా దుర్గామణి గదిలోనికి వచ్చి

“చెల్లీ! ఈరోజున నెట్లున్నది?” అని ప్రశ్నించినది.

వెనుకకుఁదిరిగి పడుకొనియున్న దుర్గామణి స్వర్ణమంజరివైపు తిరిగి చేతు లటునిటు నాడించుచు “ఇంక నెంతయోసేపు లేదు. అక్కా! ఆశీర్వదించుము. ఈబాధ భరింపలేను. చచ్చిపోయెదను” అన్నది.

స్వర్ణమంజరి యాదరపూర్వకముగా “లేదు లేదు, భయములేదు.

తేపటికి కులాసాగా నుండవచ్చును" అన్నది.

దుర్గామణి యామెతో వాదింపక, మాట్లాడక నూరు కొన్నది. స్వర్ణమంజరి యేమిచెప్పుటకు వచ్చినదో యది చెప్పుట ప్రారంభించినది.

"నీకును దెలియును, పిల్ల యెదిగి పెండ్లికిసిద్ధముగానున్న విష యము. ఎదిగినపిల్లను కొంచెముపెద్దవానికిచ్చి పెండ్లిచేసినట్ల యిన సరసముగానుండును. ఏమనియెదవు? చెల్లీ! పినతండ్రి మాత్రము తండ్రితో సమానముకాడాయేమి? ఈబాధ్యత యంతయు నతనికిమాత్రము లేదా? వారు చూచుటకు వచ్చెద నన్నారు......" అని చెప్పినది.

స్వర్ణమంజరి చెప్పుచున్న పెండ్లికొడుకుయొక్క వయస్సెంత యున, నతని తల్లిదండ్రులు దేవతామూర్తులయినతప్ప ఆతని కింతవయస్సువచ్చువఱకు వారు బ్రదికియుండుట దుర్లభము. స్వర్ణమంజరి మరల చెప్పసాగినది.

"మనప్రయత్నము లన్నియు జరగినవి. ఇంక కాలీమాత్ర వివాహము నిశ్చయముచేయవలయును. వారికి అమ్మాయిని నచ్చునట్లు చేయవలయును. అనాధనాధుడు పడినకష్టము సార్థకము కావలయును. అన్నిమాటలు జరిగినవి; తాంబూ లములుమాత్రము పుచ్చుకొని పరిధానముచేసికొనవలయును. నేను చెప్పబోవునది యేమనగా......"

సరిగ స్వర్ణమంజరి చెప్పునది వినకుండగనే దుర్గామణి యూత్రముతో లేచి కూర్చున్నది. ఆమె నయనములు చెమ్మ

గిల్లినవి.

"ఆశీర్వదించుము అక్కా! ఈసంబంధము భగ్నముకాకుండ నుండవలయును. నేను బ్రతికియుండగనే నాకన్నులయెదుట ఈశుభకార్యము జరుగవలయును" అని చెప్పి రాలుచున్న కన్నీటిచుక్కలను చీరచెఱంగుతో తుడిచికొన్నది.

"ఆశీర్వాద మట్లులే చేసెదను చెల్లీ! అహోరాత్రములు నేను భగవానుని ప్రార్థించుచున్నాను. 'ఓభగవంతుడా! ఎట్లయిన నాకుమారునకు పెండ్లియైపోయెడివిధము చూడు' మని రోజు కోరుచున్నాను—నేను చూచినాను చెల్లీ!— నీవు అల్లుడిమొగము చూచినట్లయిన......"

దుర్గామణి కన్నులు పెద్దవిచేసి, యిట్లూర్చినది. స్వర్ణమంజరి యొకసారి యూవలించి చిటికవేసి, తొందరగ నొక్కనవిష యము చెప్పసాగినది.

"అనాథనాథుడు పిల్లలగన్న తండ్రి. నెలకు నూటయేబది రూపాయిలు జీతము—ఆత డెంతకష్టపడుచున్నాడో నాకు తెలియును. ఎదిగివచ్చిన తన కుమార్తెకు నెట్లు పెండ్లిచేయ వలయునా యని యొక్కటే యాలోచన. పైన మీాయ మ్మాయినిగుఱించి పడుకష్టసుఖములన్నియు నీకు దెలియును. చెల్లీ! నేను చెప్పనక్కఱలేదు. ఆతడు చెప్పునది యేమన— సిగ్గుచేత నాతడు స్వయముగావచ్చి చెప్పలేకపోయినాడు— నన్ను చెప్పుమని చెప్పలేకచెప్పలేక చెప్పినాడు. మీాయింటి భాగి మెవ్వరికయిన కుదువబెట్టి కుమార్తెశుభకార్యము

చేసెదననుచున్నాడు—చూడు, చెల్లీ! దానికొఱకు నీ వేమియు చేయనక్కఱలేదు. అన్నియు తానే చక్కబెట్టు కొనును. నీవుమాత్రము కాగితముమీద సంతకముచేసిన చాలు—అంటివె! ఈ కలికాలమున ఎప్పుడు వచ్చునది, యెప్పుడుబోవునది ఎవ్వరికెఱుక? అయినను ఒకరిని యొకరు నమ్మవలసినదినములుగావు" అన్నది.

దుర్గామణి మాఱుమాటాడకుండ తక్షణము

"నేనెంతయో కాలము భూమిమీద మనబోను. నీవేమిచేయు మని చెప్పిన నేనట్లు చేయుటకు సంసిద్ధను. నేను పోయినపిదప నాకూతురు, నిస్సహాయమ్మై నీయల్లకల్లోలసాగరమున కొట్టు కొనిపోకుండ చూడుము అక్కా!" అని యన్నది.

"ఆ! ఆ! అట్లెన్నటికి కొట్టుకొనిపోదు చెల్లీ! తండ్రికి, పినతండ్రికి భేదమేమి? అట్లుకాకపోయిన అనాధనాధుడు ఆహారనిద్రలు మాని యెందుకు సంబంధము నిశ్చయించును? చూ మాధురి, జ్ఞానద ఒక్కతే! చూడు జ్ఞాని! అమ్మకు కన్నులుతుడువుము. తలచెంత కూర్చుచుండి నెమ్మదిగా తలనిముడు......" అని హితాశులయినవారికి తిరిగి చూశను రగుల్కొలిపి వెడలి పోయినది.

చాలకాలమునకు దుర్గామణి మృత్యుముఖనవదనమున తిరిగి నేడొకయానందమయరేఖ ప్రకాశించినది. జ్ఞానద తల్లి చేతులు తల కొంచెమునేపు నిమిరినది. తల్లినెమ్మదిగా కుమార్తెతో "అమ్మా! ఇటు కొంచెమునేపు పండుకొనుము" అని బల

వంతముచేసి తనహృదయముమీఁద పండుకొనఁబెట్టికొని, "నీవు దురదృష్టవంతుల గర్భములో జనించినావు. నీ శరీర మెన్నియో కష్టములకు, నీహృదయ మెన్నియెన్నియో యాలోచనలకు పాలయిపోయినది. తల్లీ! మా గర్భమున నాడ పిల్లవయి యెందుకు జన్మించినావు? మగబిడ్డవయి జన్మించిన యెంతసంతోషము" అన్నది.

నాఁటికినేఁడు జ్ఞానదమగల తల్లి మానసికదుఃఖమునకు పాత్రురాల యినది. ఆమెకన్నుగొలఁకులనుండి యశ్రుధారలు చిందువారఁ సాగినవి. ఇట్లు పది క్షణకాలము నోడలుమఱచి నిద్రించినాను. హఠాత్తుగా దుర్గామణి, కంపముతోను తనమీఁదనుండి త్రోసివైచి పడకమీఁదకూర్చుండి.

"లే, లే, వేళకానవచ్చినది. నా తగరపుపెట్టెలో నొకసబ్బుబిళ్ల యున్నది. అది తీసికొని చెఱువుకడకుఁబోయి, చేతులు మొగము కడుగుకొనిరమ్ము. ఆలస్యము చేయక త్వరగ రావలెను. ఇటులుండుట మంచిదికాదు—చెప్పినమాటలు విన్నావా? త్వరగారమ్ము" అన్నది.

తల్లినిర్దేశించిన ప్రకారము తగరపుపెట్టెను తెఱచి చాలకాలమునుండి వాడుకలేక పడియున్న సబ్బుబిళ్లను తీసికొని యొక యంగవస్త్రముభుజముమీఁద వేసికొని చెఱువునకు వెడలినది. తల్లి యింటిలోనుండి "శుభ్రముగా మొగమును తోముకొనుము. చాలకాలమునుండి మొగము కడుగుకొనుటయే మానివేసినావు; అయ్యో! మఱచిపోయినాను. త్వరగ రా...వారింక

నెప్పుడు వచ్చెనో తెలియనే తెలియదే" అన్నది.

చెఱువువద్దనుండి జ్ఞానద యింటిలోనికి వచ్చి చకితయయినది. ఇంత కాలమునుండి రోగపీడితయై దుర్గామణి మంచముపట్టి యున్నదేగాని క్రిందికు దిగియెఱుగదు. అట్టివంటి దుర్గామణి నేఁడతిప్రయాసముమీఁద లేచి తన పెట్టెవద్దకు వచ్చి, పెట్టెను దెఱచి యొకరంగులచీరను వెలికితీసి యొక జాకెట్టును కూడతీసి పెట్టెనానుకొని కూర్చుని యున్నది. కుమార్తె మొగము కడుగుకొని లోనికి రాగనే పిన్నగనవ్వుచు

"మంచిదానను, మఱచిపోయినాను. తలచింపిరిగా నున్నది; దువ్వకుండ మొగము కడుగుకొనిరమ్మని పంపించినాను—ఇక్కడకూర్చుండుము, జడ వేసెదను" అన్నది.

జ్ఞానద భయముతో

"వద్దు. అమ్మా! నీకు కష్టము. నీవు వేయలేవు. నీవుపోయి పడుకొనుము; నాయంతట నేను వేసికొనగలను. నా మీఁద ఒట్టు; నీవు వేయవద్దు" అన్నది.

కుమార్తెమాటలు విని తల్లి కొంచెము నవ్వినది. కొంచెముగ మెడనాడించి "ఊరకొనుము. చాలులే, నేను వేయలేను? నీకు బాగుగా తెలియును. పిన్నమ్మ బాగుగా జడవేయునని యూరిలోని పిల్లలందఱు నా వద్దకు వచ్చి జడ వేయించికొని వెళ్ళిపోయెడివారు. నీకు జడనల్లుట నాకు కష్టమా? పిచ్చితల్లీ! ఆలస్యముచేయకు, త్వరగారమ్మ" అన్నది.

కుమార్తెను తొందరగావేసి దగ్గఱకూర్చుండఁబెట్టికొని ప్రయ

త్నముతో స్వహస్తములతో నంగముగా జడనల్లినది. కూతురున కలంకరించుట కిదియే తుదియేమో! పాదములకు లత్తుక పూసి నెన్నుదట సొంపుగ చిన్నిబొట్టుపెట్టినది. నాజూకుగా పెదవులకు రంగుపూసినది. మొగ మటు నిటుత్రిప్పిచూచి ప్రేమార నొక్క ముద్దుబెట్టుకొన్నది. ఆమె హృదయములో నొక్కభావము మెఱపు మెఱసినట్లయినది.

"ఎవరు, నా కూతుగును అనాకారియని యనగలరు? కొంచెము నల్లగా మాత్ర మున్నది. అంతే; చెక్కినట్లు కన్నులు, తీర్చినట్లు ముక్కు నా కూతురికున్న ట్లేరికున్నవి?" అనుకొన్నది. మాతృహృదయముగల మైత్రేయి సుతనకుమార్తెను మనసార ప్రేమింపకుండ నుండలేదను విషయముమాత్రము దుర్గామణి తెలిసికొనలేకపోయినది. బిడ్డ, తనతల్లిని వాత్సల్యదృష్టులతో చూచుటయే గాక ప్రాణములనుకూడ నర్పింప సంసిద్ధముగా నుండునన్న విషయముకూడ గ్రహింపలేకపోయినది.

ఏ బిడ్డహృదయములో, భక్తి, ప్రేమదీప్తి, నిరంతరము తల్లి కొఱకు ప్రజ్వరిల్లుచుండునో యా బిడ్డ బాహ్యాకృతి యెంత యసహ్యముగా నున్నను విచారమేమి? తనకుమార్తెకు అలంకారమొక్కటియైనను చేతులార పెట్టలేకపోయితినే యని యా మాతృహృదయము కొంతసేపు క్షోభించినది, కాని యది యెట్లుతొలగరించినదో యట్లే మాసిపోయినది. నగలతో నా మెతనకూతురునియలంకరించలేకపోయితిననియేగాని, యామెకు నగలు కావలయునని కాంక్షగాని విచారముగానిలేదు.

సంజకెంజాయలు సమసిపోయినవి కాని చీఁకటిరేక లింకను దట్టముగా నలముకొనలేదు.

దుర్గామణి కొంచెమయినను మేనువాల్చకుండ సకలదుఃఖములను మఱచి కుమార్తెసరస కూర్చున్నది.

జ్ఞానదను ఎవరో చూపులకువచ్చెదరని తెలిసి యిరుగుపొరుగువారు, చుట్టములు దుర్గామణియింటికి వచ్చినారు. యథాసమయములో జ్ఞానదను చూచుటకు వచ్చుటచేత నామెను పిలిచికొనిపోయినారు. తక్కిన యాడవారు ప్రక్కప్రక్కల నుండి తొంగి తొంగి చూడసాగినారు.

ఒక్కగాని యొక్కకొడుకునకు దురదృష్టవశముచేత నేకాంతస్థలములో నస్త్రచికిత్సచేయుచుండ, వృద్ధజనకుఁడు ఎంతయాందోళన మొందెభయము జెందునో యంతకన్న నెన్నియోరెట్లాందోళనాభయములను దుర్గామణి నూ మలిసశయ్యపయిని కూర్చుని యనుభవించుచున్నది.

పెండ్లికొడుకు, మధ్యవర్తి, పెట్టిన ఫలహారములను తిని నెమ్మదిగా వెళ్లిపోయినారు. వారు మౌనముగా వెడలిపోవుటకు కారణము తలుపుప్రక్కలనుండి చూచుచున్న యాడవారు అర్థముచేసికొన్నారు. వారెక్కివచ్చినబండి "టక, టక" మని శబ్దముచేయుచు వెడలిపోయినది. వారు వెళ్లిపోయిన తరువాత చూడవచ్చిన యాడవారిలో నొక్కర్తుక లోనికివచ్చి దీర్ఘనిశ్వాసము నిగుడించి "అమ్మాయిని మెచ్చుకొన్నారుగారు" అని యెంతయో విషాదముతో పలికినది.

దుర్గామణి యామాటలువిని కన్నులుమూసికొని, యేమియు ప్రత్యుత్తర మొసఁగినదికాదు.

ఆమె తిరిగి యెంతయో దయార్ద్రస్వరముతో "పోనిమ్ము, అక్కా! వీరు మెచ్చుకొనకపోయిన పోనిమ్ము. ఎవరును మెచ్చుకొనకపోవుదురా యేమి? జ్ఞానకకు ఆలనా పాలనా లేక బక్కచిక్కిపోయినది. మేము చిన్నప్పటినుండి చూచుట లేదా? ఎన్నడయిన ఇంతయనాకారిగా నున్నదా? జ్వరముతో తీసికొనితీసికొని సంవత్సరము బాధపడినది. ఇప్పుడయిన పెండ్లిప్రయత్నములు మాని యొక్కసంవత్సరము కుమార్తెను బాగుగా చూడుము. ఎందుకు చూడవచ్చినవారు మెచ్చుకొనరో" అన్నది.

ఆసంగతి నిజమే. అది యందఱకు తెలిసినవిషయమే కాని, యేట్లు? ధనమేది? పోనిమ్ము. ఒక్కసంవత్సరమువఱకు నాగి పిల్లనుపోషించుటకు సమయమేది? అప్పుడే కుమార్తెకు పదు నాలుగుదాటి పదిహేను సంవత్సరములు వచ్చినవి. జ్ఞానద కింకను పెండ్లిచేయకపోవుటవలన నామె పితృపురుషులు దినము దినమునకు నారకగభీరకూపగర్భములోనికి క్రుంగిపోవు చున్నారు.

సౌందర్యమూర్తియా? కాదు. ఆగర్భశ్రీమంతుల బాలికయా? కాదు. అటువంటివిషయములో గ్రామస్థు లూరకొనెదరా? వెలివేసెదమని భయపెట్టెదరు. పెట్టుచున్నారు. కనుక యుపేక్షవహించియుండుటకు వీలులేదు. ఎటులయిన, నెవరి

కయిన, తేపోమాపో పెండ్లికొడుకు లోకయాత్ర చాలించును, కూఁతురు వితంతువగును అని తెలిసినను సరియే, చింపి పాతరలఁగట్టికొని ఒకపూటదినిన మఱొక్కపూటకులేని కటి దరిద్రుఁడయినను సరియే, వానికిచ్చి వివాహమనుచు నొకటి చేయవలయును. పరలోకములోనున్న పితృదేవతల రక్షించు టకు, వారికి నరకప్రాప్తిలేకుండ చేయుటకు ఇప్పుడు వివాహము చేసితీరవలయును.

ఇంటిలో నింకను దీపములు వెలిగింపలేదు. అంధకారపూరిత మగు గదిలోనికి జ్ఞానద, తన్నసహ్యించుకొన్న చీరను, అలం కారములను తీసివేయుటకు నిశ్శబ్దముగా ప్రవేశించినది. దుర్గామణి బల్లివలె మంచమునంటి పెట్టుకొనియున్నది. కొంచెముసేపు తల్లి నేకదీక్షగా చూచుచు నిలువఁబడిపోయినది. అట్లు చూచుచు చూచుచు తల్లి పాదములచెంత చతికిలఁబడి పోయినది. దుర్గామణి యింతయుచూచి యేమియు పలుక లేదు. చాలసేపట్లే నిశ్శబ్దముగా కూర్చున్నది. భోజనమునకు రమ్మనిగాని, వెళ్లుమనిగాని యెవ్వరు పిలువలేదు, చెప్పలేదు. జ్ఞానద యాకలిబాధతో బడలి తల్లిపాదములచెంత నిదుర పోయినది. దుర్గామణికి సకలవిషయము లనుభవములోనికి వచ్చినను, ఆమోహాంధకారములోనున్న జగతికి వాడుక ప్రకారము దయను గనుబఱుప లేదు.

దుర్గామణికి దినదినగండము నూరేండ్లాయువువలె నున్నది. ఏగడియ కేటుబోయి యేటువచ్చునో యెవ్వరు నిర్ణయింప లేకుండనున్నారు.

ప్రాప్తవయస్కులగు కూతుండ్రకు పెండ్లిచేయకుండ నుంచినట్లయిన పితృపురుషులు దినదినమునకు నధోలోకములకు క్రుంగిపోయెదరని శాస్త్రములందు విశేషప్రవీణత గల ఆగ్రామ్యస్త్రీలు దుర్గామణికి తెలియజేసినప్పటినుండియు దుర్గామణికి జ్ఞానదపైన నొక విపరీతభావము జనించినది. జ్ఞానదవలన నేమిలాభము? తన మరణకాలమునందామె ముట్టిన నీరుగాని, పట్టినయగ్నినిగాని ముట్టరాదు పట్టరాదని దుర్గామణిచాల బాధపడుచున్నది. ఆశాస్త్రనిర్ణయములను విన్నప్పటినుండియు నామెవదనము వెల్లవారిపోయినది.

చాలకాలమునుండి యొకటేవిధముగా కష్టనిష్ఠురములతోను ఆరిపోని తీవ్రదుఃఖతాపములతోను మునిగి తేలుచుండుటచే నామె మాతృహృదయము మోడువారిపోయినది. ఎవరినొకప్పుడు ప్రాణమునకు ప్రాణమనియెంచి ప్రేమించుకొన్నదో యట్టివారిని నేడుదర్శనమాత్రముననే కంటగించుకోవసాగినది. ఎప్పుడు తన స్వర్గావరోహణమునకు తనకూతురే యాటంకమనివిన్నదో యప్పటినుండి యామెహృదయము పాషాణప్రతి

మాన మయిపోయినది.

ఒకదినమున దుర్గామణి అనాధనాథుని తన శయ్యావద్దకుఁ బిలిచి "మనపొరుగూరిలోనున్న గోపాలుడు పునర్వివాహము చేసికొనునని విన్నాను. నేను చనిపోవులోపుగా మఱియొక్క సారి ప్రయత్నము చేయుము. జరిగినట్లయిన కన్నారచూచి చనిపోయెదను" అన్నది.

ఆమె చెప్పినట్టి మాటలయందు నిజ ముండదని అనాధనాథునకు సంపూర్తిగా తెలియుటచేత "లేదు, లేదు. గోపాలుడు తిరిగి పెండ్లిచేసికొనడు. నీతో నెవరో హాస్యమున కనియుందురు" అని యన్నాడు.

దుర్గామణి నిశ్వసించి "నాతో నెవ్వరు హాస్యము చేసెదరు? ఆతడు పురుషుడు—మూర్ఖుడునని యనుకొనుచున్నావా? పురుషులకు వయస్సుతో నిమిత్తములేదు. ఆతనివయస్సులో చాలమంది పెండ్లి చేసికొనుచున్నారు. నేను నిన్ను వేడుకొనుచున్నాను. ఏదియో విధముగా తప్పు అనుకొనక వచ్చుటకుబోయి సంబంధము నిశ్చయించుము. నవమాసములు మోసి కని పెంచినందులకు బ్రతికియుండగా నుపకారము పొందిన పాపమున బోలేదుసరిగదా, గతించిన తరువాత కూడ నగ్నిసంస్కారమందుటకు వీలులేకపోయిననెట్లు!" అన్నది. ఇప్పు డామె మనోవేదన యదియొక్కటియే. నవమాసములుమోసి బాధపడి ప్రసవించి, అష్టకష్టముల కోర్చి లాలనపాలనచేసి యింతదానిని చేయుట నిష్ఫలమేనా?

ఆమె మరణించిపోవ నగ్ని ముట్టించుటకుగూడ వీలుండవలదా: అటువంటి బిడ్డ పుట్టిననేమి పుట్టకుండిననేమి? దుర్గామణి యుద్వేగముతో మంచముమీఁదనుండి లేచి కూర్చుండి "ఎవరికయిన సరే ముడిపెట్టివేయుము; ఎక్కడనయినను సరే ముడిపెట్టివేయుము. నేను బ్రతికియుండగా పీఁటలెక్కింపుము. నా తుదిదీవన నిన్ను రాజాధిరాజుగా నొనర్చును" అన్నది. ఈసంబంధము జరుగదని యాతనికి దృఢనిశ్చయమయినను, ఆమెమాట కొట్టివేయలేక ఒకనాఁడు గోపాలుని గ్రామము నకుఁబోయి యక్కడజరుగుచున్న సంగతి సందర్భములను జూచి స్తంభీభూతుఁడయిపోయినాఁడు.

గోపాలుఁడువివాహముచేసికొనుననుమాట వాస్తవము. అప్పుడే యతనికి మేముపిల్లనిచ్చెదమన మేము పిల్లనిచ్చెదమని పంతములాడుచు నాలుగు సంబంధములు వచ్చినవి. నలుగురిపిల్లల తండ్రులు లోకములేనిసమయములో నింకొకరు వచ్చి గోపాలుని బ్రతిమాలుకొనుట కూడ చూచినాఁడు. ఈవివాహము తీరని దుఃఖమునకు హేతువయినను, గోపాలునకు కన్యాదానము చేసెదరని యూరివారు విని ఛీ ఛీ యన్నను తల్లిదండ్రుల హృదయము లెంతమాత్రము బాధనొందఁజాలవు.

దుర్గామణి చనిపోవుటకు సిద్ధముగా నున్నది. ఆమె యంత్య కాలకర్మలకు కావలసిన పరికరములను సంపాదింపవలెను — ఆమె హిందూయువతి జన్మజన్మాంతరముల కయిన నామెకం తము శాస్త్రమను నడకత్తెరనుండి తొలఁగదు. కష్టములు పొం

తర దొంతరలవలె వచ్చెను. అనాధనాధుఁడు కొంచెము పట్టు పట్టుటచేత గోపాలుఁడు జ్ఞానదనుచూచి, నచ్చిన పెండ్లి చేసి కొనెదనని వార్తపంపినాడు.

ఈదరిద్ర దేశములో నెన్నియో చిత్రవిచిత్రములున్నవి. మానవుఁడు వానినన్నిటిని పొందవలయునని, పొంది స్వంతముగా చేసికొనవలయునని కాంక్షించుచుండును.

ముక్కాలి ముదుసలియైనను, ముక్కుపచ్చలారని పసిపాపను పెండ్లిచేసికొనుట కువ్విళ్లూరును. దీనివలన నాతఁడేమి సుఖించునో? ఆబాలిక నేమి సుఖయింపఁ జేయునో?

ఎండతాఁకుడునకు సోలి, సుడివడిన గఱికపోచ, వానచినుకు పైబడినంతనే యెటుల పులకరించి నవనవ లాడుచుండునో యటులే, ఆశావిహీనమైన హృదయముతో కడగన్నుల ప్రాణములున్న దుర్గామణి వదనము మఱియొకసారి నవజీవ కళతో చెలువొందినది.

ఆమె అనాధనాధుని చేతులను పట్టుకొని ప్రాధేయపూర్వకముగా

"మీయన్నగారిపని నీవుచేయుము. నా దహనక్రియలన్నియు కూఁతురు స్వయముగా చేయునట్లు చేయుము. ఈనెలలో నెట్లయిన వివాహముచేసి జ్ఞానద నొకయింటిదానిని చేసెనన్న పేరు నిలువబెట్టికొనుము. వారితో నీసంగతి తెలియచెప్పి పెండ్లికి ముహూర్తము నిశ్చయింపుము" అని బ్రతిమాలినది.

కుమార్తె కింకను వివాహము కాలేదని దుర్గామణి హృదయ

మల్లాడి పోసాగినది.

వీరిని, సంఘము, శాస్త్రముని షేధించినది—ఆసంగతి నాలించి జ్ఞానద పచ్చిమంచినీరు నోట పోసికొనుటలేదు. ఆమె హిందూకన్యక. ఆమె హృదయాంతరాళములో విరతిలేకుండ బడబానలము జ్వలించికొనిపోవుచున్నది.

మట్టమధ్యాహ్నమున జ్ఞానద వంటయింటిలో నొంటరిగా కూర్చుండి తల్లికి పథ్యము తయారుచేయుచున్నది. పెళ్లిచూపులకెవ్వరో వచ్చినారు. స్వర్ణమంజరి యాత్రమముతో నక్కడకు వచ్చి "ఓ, జ్ఞానీ! అది యక్కడ బెట్టి త్వరగా రమ్ము. నిన్ను చూచుటకువచ్చినారు. త్వరగా వెళ్లి శుభ్రమయిన సాధారణవస్త్రము కట్టుకొని రమ్ము. నేనిది చూచెదనులే" అనిచెప్పి వడివడి వెడలిపోయినది.

జ్ఞానదను చూచుటకు వచ్చినప్పుడు అనాథనాథుడు ఆఫీసునుండి యింటికింకను రాలేదు. వచ్చినవారిని మర్యాదచేయుట స్వర్ణమంజరిపై బడినది. చూచుటకువచ్చిన ముదుసలిపెండ్లికొడుకు దూరసంబంధుడైన యొకయువకుని వెంటబెట్టుకొని వచ్చినాడు. తనదృష్టి సరిగా ఆనకపోవుటచేత పెండ్లికుమార్తె యందు చంగములు గలదియో కాదో పరీక్షించి నిర్ణయించుటకు ఈచిన్నవానిని తీసికొనివచ్చినాడు.

"అమ్మాయిని యలంకరింపకుండ నెట్లున్న నట్లే తీసికొని రండు" అని లోనికి వార్తనంపినారు వారు. అలంకరించుకొన్న అమ్మాయిలోనుండు లోటుపాటులను గుర్తించుట

కష్టమని, చిట్టదీర్చికొన్న ముదుసలిసహితము పదియారేండ్ల బాలికరీతి కన్పించునని వారియుద్దేశము.

ఏదియో యత్యవసరకార్య ముండుటచే తిరిగి వారు సాయంకాల మూడుగంటల బండిమీఁద కలకత్తా వెళ్లవలసియుండుటచే త్వరగా పెండ్లికుమార్తెను చూపించుటకు తీసికొనిరమ్మని తొందరపెట్టుచున్నారు. స్వర్ణమంజరి వారికికనపడియుకనపడని విధమున నిలిచి జ్ఞానదను త్వరగా తీసికొనిరమ్మని పిలుచుచున్నది, కాని యామెవచ్చుజాడ కన్పించుటలేదు. సింగారించుకొనకుండ సాధారణవస్త్రము గట్టుకొని వచ్చుట కింతయాలస్యమగుటకు హేతువేమియో ఆమెకు దోఁపలేదు. దాసీని లోనికి పంపించినది. దాసిపోయి జ్ఞానదను బలాత్కారముగా బయటకు తీసికొని వచ్చినది. జ్ఞానదనుచూచి క్రోధముతో ఛీత్కారముచేసి స్వర్ణమంజరి "నాఁటివన్నిటిని అలంకరించుకొనుమని యెవ్వరు చెప్పినారు? అవన్నియు తీసివేసి త్వరగా రమ్మని" అన్నది.

చూచుటకు వచ్చినవారు హఠాత్సంభవమయిన యీసంగతిని చూచి యాశ్చర్యచకితులయినారు. గోపాలునితో వచ్చిన యువకుఁడీసంగతిసందర్భమును గ్రహించి "తీసివేయుట యెందులకు? ఆలస్యమయి బండి తప్పిపోవును. పోనిండు. అట్లే తీసికొనిరండు" అన్నాడు.

దాసీ జ్ఞానదను వెంటబెట్టుకొనివచ్చి వారియెదుట నిలువఁబెట్టినది. వారిరువు రీమె యలంకరణమునుచూచి బహుప్రయా

సమీపాడ నవ్వు నాపుకొన్నారు. "తేపు మాయభిప్రాయమును తెలియపఱచెదము". అనిచెప్పి యిరువురు కలిసి వెడలిపోయి నారు. ఫలహారములు సిద్ధముచేసిన నేమియు తీసికొనకుండ బండి మించిపోవునని త్వరగా వెళ్ళిపోయినారు.

"తేపు తెలియపఱచెదము" అను మాటలోనున్న యర్థము నక్కడనున్న వారంతయు గ్రహించినారు. స్వర్ణమంజరి గావు కేకలువేయుచు, చప్పట్లు చఱచుచు ఊరినంతను తెప్పపాటు కాలములో కలచివేసినది. దుర్గామణి శరీరావస్థ యేమియు బాగుగలేదు. ఆయవస్థవిని వచ్చినవారు ఈకేకలువినివచ్చిన వారు వరండాలో మూగినారు. ఈసమయమునకు తలవని తలంపుగా అతులుకూడ నక్కడకు వచ్చినాడు. కలకత్తా వెళ్లు టకు స్టేషనునకుఁ బోయి బండి మించిపోవుటచే యింటికిఁ దిరిగి వచ్చుచు మధ్యమార్గములో సీ ఛీత్కారపూత్కారవాక్య ముల నాలకించి యేమియో యుపద్రవము మూడినదని గ్రహించి లోనికివచ్చినాడు. అతులుని గాంచి స్వర్ణమంజరి తన క్రోధమును శతగుణాధికముచేసి, రెట్టించిన చిర్రాకుతో నిలువఁ బడినది. మృతసమానముగనున్న జ్ఞానదను - ఆ దౌర్భాగ్య దామోదరిని ఇంటిలోనుండి యీవలికి లాగికొనివచ్చి మొగ మును పైకెత్తిపట్టుకొని యతులునకు చూపించి "చూడు, ఈ దృష్టిబొమ్మనుచూడు. దెప్ప; ఈ కొండముచ్చు మొగము నొక్కసారి చూడుము" అన్నది. ఆమెనుచూచి యతులు నవ్వు నాపుకొనలేకపోయినాడు.

పెదవులకు వేసికొనవలసినరంగు బుగ్గల కున్నది. బుగ్గమీఁద నుండవలసినచుక్క గడ్డముక్రిందనున్నది. తలకు రాసికొన్న నూనె చెంపలనుబట్టి కారుచున్నది. పాపిడి తీరుగాలేదు. జ్ఞానద స్వయముగా చీఁకటిగదిలో కూర్చుండి యెవరిసహాయములేకుండ నలంకరించుకొనుటవలన నట్లు జరిగినది. ఆమె పెట్టుకొన్న చుక్కబొట్టు కాసంతయున్నది. ప్రక్కనున్న పిల్లలీ వింతవేషమునుఁజూచి నవ్వసాగినారు. అక్కడకు చూచుటకువచ్చిన వారిలో నొక తల్లిచేతియందున్న బిడ్డ "గ్యానిఅత్త! గమ్మత్తుగా వేషమువేసికొన్నదే, అమ్మా! అత్తా! ఒకసారి కాళికాదేవివలె నాలుకను పైకి చాపు, చూద్దాం" అన్నది.

ఆబిడ్డతల్లి, "మొద్దు! ఊరకొనుము" అని బిడ్డబుగ్గలో పొడిచినది. ఇదంతయు చూచి యతులు తలవంచికొన్నాడు. ఆతని హృదంతరములో తప్తశూలమును గ్రుచ్చినట్లు బాధపడుచున్నాడు. చాలకాలమునుండి యతఁడు జ్ఞానద మొగమును వెలుతురులో చూచుట తటస్థింపలేదు. మలేరియాజ్వరము వచ్చి చాల వికారియయిపోయినదని విన్నాడు. అంతే. తలఁచుకొనలేనంత, కలలోనైన చూడలేనంత అనాకారిగా నున్నదని విన్నాడుకాని యింత యసహ్యముగాలేదు.

ఈమొగమే యతని నొకసారి భయంకరరోగమునుండి తొలఁగించి, మృత్యుహస్తములనుండి తప్పించినది. ఈమొగమునే యతఁడొక్కసారి మనసార ప్రేమించినాఁడు. కన్నుల కాకర్ష

ణీయముగా నున్నదనియా? కాదు. ప్రాణోపద్రవమునుండి రక్షించినవారికి కృతజ్ఞత చూపవలయుననియా? కాదు. ఆమెను అకలుషమయిన, అనింద్యమయిన ప్రేమతో ప్రేమించినాడు. గాలిని ప్రేమించు పూవువలెనే ప్రేమించినాడు. నాటికినేడు జ్ఞాన సౌఖ్యపు సమయము సంపూర్తిగా చూచినాడు. ఆమె నవసమయ వెలుగు చీకటి లేక లావణ్యంచు కొనుట గ్రహించినాడు. అట్లాలోచించుచుండగా తన్నుదానే యొక్కముహూర్తమాత్రము మైమఱచిపోయినాడు. పరియో స్వర మాతని నోటినుండి వెలువడినదో కాదో స్వర్ణమంజరి యుచ్చకంఠస్వరములో నణగి లీనమైపోయినది.

"ఆ, నాపసానివలె యెంతయందముగా నలంకరించుకొన్నావు. ఈ యలంకారమంతయు తేపోసూపో సుకుకొనుటకు సిద్ధముగానున్న మాతనిని ఆకర్షించుటకా? పోనిమ్ము. ఆకర్షింపగలిగినావా? నీ కాంతి మొగమును చూచి తన్నిపోయినాడు" అని స్వర్ణమంజరి యన్నది.

అక్కడ నిలువబడి యున్నవారిలో నొకరు "భూతమువలె నెవరలంకరించినారమ్మా, వదినా! ఇట్టియిన ప్రపంచములో నెవ్వరయిన మెచ్చుకొనెదరా?" అన్నది.

అదివిని యామెకేసి తీవ్రముగాచూచి స్వర్ణమంజరి "ఎవరలంకరించినారు? తనంతటతానే యింతసొగసుగా నలంకరించుకొన్నది. తల్లి మరణావస్థలో నున్నది. ఒక్కబట్ట కట్టుకొని రమ్మని చెప్పినాను. అది యీనాపసానికి నచ్చినదికాదు. సొగ

నుగా నలంకరించుకొన్నగాని చూడవచ్చినవారు మెచ్చుకొనరని భావించుకొన్నది. పోనీ, యెట్లయిన బాగుగా సింగారించుకొన్నదనిన నదియు లేదే! ఆ యెఱ్ఱరంగుచీరగట్టుకొని అతులు తెచ్చియిచ్చిన గాజులను ధరించినది. అబ్బా! ఆయున్న యొక్క గాజులజత నెన్నిపర్యాయములు మెఱుగుపెట్టునో చెప్పలేను. ఈనల్లమొగమునకు కాయమయిన గాజులనుధరియించుటకు సిగ్గులేదు. ఛీ. దూరముగా పో!" అన్నది.

అసహ్యమయిన యూనిర్లజ్జావ్యాపారమును మనసులో నాలోచించుకొనుచు, ఛీ ఛీ యనుకొనుచు చూడవచ్చినవారు వెళ్లిపోయినారు.

బహుశః భగవానుడు మాత్రము లోలోన కుమిలి కంట తడి పెట్టియుండును. పుట్టినప్పటినుండి సిగ్గుచేత నొక్కసారి యయిన నోరులు కన్నెత్తి చూచిగాని, పలికిగాని, యెఱుగని యూనల్లపిల్లనా, ఆసంఘము తనకఠిన పరిఘాతములతోడ నొప్పించుట!

తన నల్లనిదేహమును, స్వయముగా, స్వహస్తములతో నలంకరించుకొని కాటికి కాళ్లుజాపుకొనియున్న పెండ్లికుమారుని చరణసన్నిధిని యొదిగి జ్ఞానదకన్యాత్వమును బాపుకొనదలంచినదని యతులు భావించినారు. బలికొఱకు విక్రయించు కురలివలె జ్ఞానదను తమభారము వదిలించుకొనుటకు అమ్మదలంచిరని తలంచినారు——కాని విధినియుక్తివలన నీ యమాయిక బాలిక యమ్ముడుపోలేదు. నేటికిట్లే గ్రామస్థులకుఁగూడ నిందలి

దోష మెవ్వరిదో విశదమయిపోయినది. అందువలననే యందఱు ఛీఛీయని ధిక్కరించిపోయినారు. వారికిని సహనము లేకపోయినది. నిలకడమీఁద నిజము తెలిసినది. ఈనిర్భాగ్యురాలను చిరకాలమునుండి యెవరు బాధించుచున్నారో లోకమిప్పుడు గ్రహించినది. అఘోరకూపములోఁబడి యమయాతన ననుభవించువారలను ఇంకను బాధించి శుష్కింపజేసినవారే యుక్కిరిబిక్కిరి యగుచు నాగభీరనరకకూపములో కొట్టుకొనుచుండ చేయినొసఁగి సానుభూతి చూపి రక్షింపఁగలదు.

జ్ఞానము లేచి నిలువఁబడినది. ఆమె యెప్పుడును లజ్జాభరమ్ము వలన పదిమందియెదుట కంట తడిపెట్టియెఱుఁగదు. కాని నేఁడు అశోకులు సమక్షమున కన్నీరొల్కసాగినది. ఆమె హృదయమునకు శూలమైనాటిన మాటలలో నొక్కదానికిని ప్రత్యుత్తర మొసఁగినది కాదు. ఉన్మాదినివలె నలువైపుల చూచుచు చీరచెఱఁగుతో కన్నులు నొత్తుకొనుచు నిర్జననిశ్శబ్దముతో నక్కడనుండి వెడలిపోయినది.

సాయంకాలము తిరిగి కలకత్తా వెళ్లుటకింకొకబండి లేకపోవుటచే అశోకులు ఇంటికి వెళ్లిపోయినాడు. అనాథనాథుని భార్య పలికిన మాట లాతనిహృదయములో ములుకులవలె మెలఁగుచున్నవి. ఇంటికి వెళ్లుచు నామాటలను జ్ఞప్తికి తెచ్చికొన్నాడు. తండ్రిగారింటికి వెళ్లుచు నామె యతనిని చాటుగాఁ బిలిచి "ఎవరు గాజుపూసను చూచి భ్రమించి మోసపోయెదరో వారు తుట్టతుదకు ఆందోళన పాలగుదురు. కొంచెము

యోచించుకొన్నవారికి మనస్తాపము లుండవు. వారిజీవితము సుఖదాయకమగును" అని చెప్పినది.

ఆరోజున అతుడు ఈమాటలభావము గ్రహింపలేకపోయినాడు. నేడు డాపలుకుల గభీరార్థమును గుర్తించినాడు. అవి తనను గూర్చి పలికినవేయని కూడ నిర్ధారించుకొన్నాడు.

ప్రపంచములో నేమూలనైనను సంభవింపని యానాటి నిర్లజ్జావ్యాపారమును, వివేకశూన్యులగు లోకుల అసహ్యపు మాటలను, ఇంకనెన్నియో పూర్వజీవితస్మృతులను స్మరణకుఁ దెచ్చికొన్నాడు.

## ౧౨

తెలతెలవారుచున్నది. అతుడు కలఁతనిద్రలో నున్నాడు. ఆనిద్రలో అనాథనాథుని కేక వినఁబడినది. అతఁడు చివ్వున లేచి వచ్చినాడు. అనాథనాథుఁడు "చిన్నవదినె————సమాన క్రియలు చేయుటకు వెళ్లుచుము" అన్నాడు. ఆమాటలు విని అతుడు దీర్ఘనిశ్వాసము విడిచి "సమువుకు" అన్నాడు.

అతఁడు పక్కకడకుఁ బోయి చూచునప్పటికి సంవత్సరమునకు పూర్వము తనుసిమూలు తన తండ్రిపాదములచెంత నెట్లు కూర్చునియుండెనో నేఁడుకూడ జ్ఞానదా యామెతల్లిపక్కముల సరస నిశ్శబ్దముగా కూర్చుండియున్నది. ఆమెను ఓదార్చు

వారుకాని, యీమె దీనావస్థను చూచువారుకాని లేరు. ఆమె మనస్సులో నేమని దృఢనిశ్చయము చేసికొన్నదో కాని యొక్క సారియేని కంటతడిపెట్టలేదు. జ్ఞానద అతులును చూచినమాత్రము శిరసు మోకాళ్లపై నానించి కూర్చునియున్నది. ఆమె నీరవ భావము చూచి యెవ్వరు నేమియు తలంపలేదు. అక్కడకు వచ్చినవారు శవమును తీసికొనిపోవుటకుఁ జేయుప్రయత్నములో నుండి యీమెను చూచుటలేదు.

యథాసమయమునకు మృతదేహమును దహనక్రియలకై శ్మశానవాటికకు తీసికొనిపోయినారు. వారివెనుకనే జ్ఞానద కూడ బయలుదేరినది. ఈ దుఃఖములోనున్న జ్ఞానద నాయూరిబాలికలుగాని, పెద్దలుగాని యనుసరింపలేదు. అట్లు చేయుడమని యెవ్వరు భావింపలేదు. కారణము దిక్కులేని పక్షియగుటయే!

గంగానది, గట్లులనొరసికొని ప్రవాహిల్లుచున్నది. దానిసరసనే శ్మశానభూమి. అక్కడ జరుగవలసిన కర్మకాండ నంతయు జ్ఞానద కిమ్మనకుండ జరిపివేసినది. అగ్ని రాజినది. చితి జాజ్వల్యమానముగా ప్రజ్వరిల్లిపోవుచున్నది. జ్ఞానద తొందరలోనున్న జనమును తొలగించుకొని యెరికిని దెలియకుండ నదీతీరమునకుఁ బోయి నీరరేఖను బ్రాపించి కూరుచున్నది. ఆమె వెడలుచుండ నెవ్వరు నడ్డుకొనలేదు. ఆటంకపఱచుటకు హేతువు వారికి లవమాత్రమేని గోచరింపలేదు. చూచిన వారిలో నొకరిద్దరు గభీరశోకమును గూర్చు నీ భీకరదృశ్యమును

చూడలేక దూర దూరముగా వెడలిపోవుచున్నదని యను
కొన్నారు. అక్కడనున్నవారు అదియంతయు చూచి "ఆహా!
చిత్రము. ప్రపంచకమంతయు మాయ"యని యనుకొన్నారు.
ఇంతవఱకు నిట్టూర్చనివారు ఇప్పుడు నిట్టూర్చి కొంత విచా
రించినారు. శ్మశానవైరాగ్యమున కర్థమేమి ?—
ఎల్లప్పుడు శాంతముతో, నోర్పుతోనున్న యాబాలిక దారుణ
కృత్యమునకు తలపెట్టినదని యెవ్వరు తలంపఁగలరు. అశోకుఁడు
కూడ నవంతయేని యూహింపలేకపోయినాఁడు. అశోకుఁడు తల
పైకెత్తి చూచునప్పటికి జ్ఞానసుందరి యొంటరిగా గంగానదీతీర
మున కూర్చుండియున్నది. ఆతనిహృదయములో నిన్నియో
యూహలు మెఱుపులు మెఱసినట్లగునవి. ఆతఁడు లేచి నిలువఁ
బడినాఁడు. ఒకపరి యచ్చటకు వెళ్ళి యామెచేయుపనిని నిషే
ధించెద ననుకొన్నాఁడు. ఇంకొక్కపరి యామె వెనుక నిలువఁ
బడవలయుననుకొన్నాఁడు. కాని యేమిచేయుటకు నాతనికి సిగ్గు
వలన, అదియొకవిధమైన భయమువలన ధైర్యము చాలలేక
పోయినది.

అగ్నిజ్వాలలు భయంకరముగా లేచుచున్నవి. దానివేడిమి
తాకకుండ నందఱు నంతదూరముగకూర్చున్నారు. అశోకుఁడు
కూడనక్కడనే నిలువఁబడినాఁడు. ఆ వెలుఁగుచున్న చితిని చూచుట
తోడనే యాతని యంతరంగములో చిరంతనమునుండి యణఁగి
యున్న కోరిక మరల నూతనముగా కొనలువెట్టినది. ఈదిన
మున నున్నవారు తిరిగి ప్రొద్దుపొడుపు చూడరు. ఈరోజున

నుండుబలము, స్థైర్యము నెమ్మదినెమ్మదిగా కృశియించి యాకస్మికముగా నశియించిపోవును. హృదయములోనున్న ఆశలు, కాంక్షలు, భావములు, భయము, సకలము నెక్కడి కెక్కడికో పోవును! ఒక్కనిమేషమాత్రములో నెట్లు అస్త మించిపోవును? వాటి విలువ యేమయినగలదా? మరణించు టకు నెంతకాలముపట్టును?

అతులునకు నకస్మాత్తుగా తన పూర్వచరిత్రయంతయు స్మృతి పథమునఁ బడినది. మూఁడువత్సరములక్రిత మీతఁడుకూడ ప్రాణములు పోవునంతటి రోగపీడితుఁడయినాఁడు కాని మర ణింపలేదు. అప్రయత్నముగా నతనిదృష్టి క్రమ్ముకొన్న నల్ల నల్లని పొగలతెరలను జీల్చుకొనిపోయి, చితిమీఁద వ్రాలినది. ఆదినమున నతనిని మృత్యువాతఁబడకుండ రక్షించినదెవ్వరో జ్ఞాపకమునకు వచ్చినది. ఆమె యెవ్వరు? కనపడియుఁ గనపడ కుండ గంగానదీతీరమున మూర్తీభవించిన శోకదేవతామూర్తి వలె కూర్చుండియున్నది—ఆమెయే! ఆమె చింపిరికురులు మలినావకుంఠనమునుండి వెలువడి గాలికి తూగాడుచున్నవి.

ఆతని నేత్రములు బాష్పపూరితములైనవి. హృదయము కలఁగిపోయినది. "రూప మెందుకు? సౌందర్య మంతులేనిది. బాహ్యాకారమును చూచి భ్రమించుట పరమాసహ్యము. సౌందర్యమున కాశించినట్లయిన మూఁడువత్సరములపూర్వమే రుజార్తుఁడనై నశించిపోయెడివాఁడను. అప్పుడు పరమాత్మీయు లనుకొన్నవారు కన్నెత్తియైనను చూడక అసహ్యించుకొని

వెళ్ళిపోయినారు" అని మనస్సులో పరిపరివిధముల తల పోసినాడు.

కాల మెట్లుజరగిపోవుచున్నదో యెవ్వరును గుర్తించుటలేదు. చితివెలుఁగు ఆరిపోవుటకూడ చూడలేదు. ఆతనిదృష్టి ఇంచుకేని చలింపక యానిశ్చలప్రతిమమీఁద నిబద్ధమయియున్నది. "ఇంక నిట్లు కూరుచుండుట యెందుకు? మిగిలినకార్యములను చేయుదము రండు" అని యనాథనాథుఁడు పలికినాడు. మధ్యాహ్నవేళ స్వప్నభంగముకాఁగ తుళ్ళిపడి లేచువానివలె యులికిపడి యతులు "సరే నడువుడు" అన్నాడు.

అప్పుడు సూర్యుఁడు క్రాలుచున్నాడు. మ్లానకాంతిలో స్నాతుఁడై యతులు జ్ఞానదచెంతకుఁ బోయి మాటాడకుండ నిలువఁబడినాడు. ఆతనిదృష్టి విరిగిపడియున్న గాజులమీఁద పడినది. ఆగాజులు అతులు బహుమానపురస్సరముగా నిచ్చినవియే!

ఇంతవఱకు ఆగాజులగుఱించి యెంతమంది యెన్ని ప్రశ్నలువేసినను, ఎన్నిదూషణవాక్యములు పలికినను లెక్కసేయక అతిభద్రముగా దాఁచుకొని దినముదినము మెఱుగిడుకొన్న యామె నేఁడు స్వహస్తములతో గాజులను విఱుగఁగొట్టి వారందఱకు సమాధానము చెప్పినది. అతులు ధృతగమనమున నామె ముందునకుఁ బోయి పడియున్న గాజుముక్కలను సయత్నముగా నేరి తీసినాడు. గాజులు బ్రద్దలుగాకుండ నున్నప్పుడు నిరసించి యాదరించినవాఁడుకాఁడు. నేఁడు వాటిమూల్యము,